ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్, హైదరాబాద్ బుధవారం 17-04-2024 సంపుటి: 17 సంచిక: 37 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799
శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).
Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మీరేమీ అంత అమాయకులు కారు

**పతంజలిపై మరోమారు సుప్రీం ఆగ్రహం**




న్యూఢిల్లీ,ఏప్రిల్16: ప్రజలను తప్పుదారి పట్టించే ప్రకటనల కేసులో యోగా గురు రామ్‌దేవ్, పతంజలి డైరెక్టర్ బాలకృష్ణలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రంగా మండిపడింది. కోర్టు వ్యవహారాల మిగతా 2లో..

## సివిల్స్ ఫలితాలు విడుదల

**మూడో ర్యాంక్‌తో సత్తా చాటిన అనన్యారెడ్డి**
**82వ ర్యాంక్ సాధించిన కౌశిక్**



హైదరాబాద్,ఏప్రిల్16: యూపీఎస్సీ విడుదల చేసిన సివిల్స్ తుది ఫలితాల్లో మహబూబ్‌నగర్‌కు చెందిన అనన్య రెడ్డి సత్తా చాటారు. తొలి ప్రయత్నంలోనే తన అసాధారణ ప్రతిభతో మూడో ర్యాంకు సాధించారు. పదో తరగతి వరకు మహబూబ్‌నగర్ గీతం హైస్కూల్‌లో చదివిన మిగతా 2లో..



# 5లక్షల సాయం

## గల్ఫ్ కార్మికులకోసం ప్రత్యేక కార్యాచరణ
## రైతుబీమా తరహాలో 5లక్షల సాయం
## గల్ఫ్ కార్మికులకోసం ప్రత్యేక కార్యాలయం
## గల్ఫ్ కార్మిక సంఘాల నేతలకు సిఎం రేవంత్ హామీ




హైదరాబాద్,ఏప్రిల్16: గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గల్ఫ్ ఏజెంట్లకు చట్టబద్ధత ఉండేలా చర్యలు తీసుకుంటామని.. తెలంగాణ గల్ఫ్, ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు పెట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ లో మంగళవారం గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సిఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలను వారు సీఎం రేవంత్ దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలు గల్ఫ్ ఉపాధిపై ఆధారపడి ఉన్నాయని.. కార్మికుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, గల్ఫ్ ఎన్ఆర్ఐ కార్మిక సంఘాల నేతలు హాజరయ్యారు. 'గల్ఫ్ కార్మికుల సహాయార్థం ప్రజా భవన్ లో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేస్తాం. సీనియర్ ఐఏఎస్ నేతృత్వంలో ప్రత్యేక వ్యవస్థను తీసుకొస్తాం. ఉపాధి కోసం వెళ్లిన వారి వేతనాలు, బాగోగులు కూడా చూసుకోవాలి. ఓవర్సీస్ కార్మికుల కోసం ఫిలిప్పీన్స్, కేరళలో మంచి విధానం అమల్లో ఉంది. కొన్ని దేశాలు, మిగతా 2లో..

## భద్రాద్రిలో నేడు సీతారామ కళ్యాణం

### ముస్తాబైన మిథిలా స్టేడియం

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- భక్తుల రాకమేరకు సౌకర్యాల కల్పన
- నేడు నగరంలో శ్రీరామనవమి శోభాయాత్ర
- ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయన్న కమిషనర్
- భద్రాద్రి రామయ్యకు ఎన్నికల కోడ్
- రామకళ్యాణం ప్రత్యక్ష ప్రసారానికి ఈసీనో



భద్రాచలం,ఏప్రిల్16: శ్రీరామనవమికి భద్రాచలం ముస్తాబైంది. సీతారాముల కల్యాణానికి సర్వం సిద్ధమైంది. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా రామాలయం ఉత్తర ద్వారం వద్ద ఈ ఎదుర్కోలు ఉత్సవం వైభవంగా మొదలయ్యింది. బుధవారం జరుగనున్న సీతారాముల కల్యాణం కోసం మిథిలా స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాములోరి కల్యాణాన్ని తిలకించడానికి రాష్ట్రం నలుమూలల నుంచి ఏటా భక్తులు వేలాదిగా తరలివస్తారు. భక్తులను దృష్టిలో పెట్టుకొని అన్నిరకాల సౌకర్యాలను అధికారులు ఏర్పాటు చేసారు. ఆలయానికి రంగులు, విద్యుత్ వెలుగులతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఆలయ పంచవటిలో ఉన్న సీతారాములు, లక్ష్మణ, మిగతా 12లో..

## తొలిదశ పోలింగ్‌కు ఈసీ కసరత్తు

**19న పలు రాష్ట్రాల్లో 102 స్థానాలకు పోలింగ్**

న్యూఢిల్లీ,ఏప్రిల్16: తొలిదశ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు పూర్తి చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం ఏడు దశల్లో పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 19వ తేదీ తొలి దశ పోలింగ్ జరగనుంది. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తుంది. ఈ దశలో మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించేందుకు సీఈసీ సర్వం సిద్ధం చేస్తుంది. తొలిదశలో మిగతా 12లో..




## లోక్‌సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

**ఎన్నికల నిబంధనలపై సిబ్బందికి అవగాహన**
**విజిబుల్ పోలీసింగ్‌కు అత్యంత ప్రాధాన్యం**
**సమీక్షలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి**

హైదరాబాద్,ఏప్రిల్16: త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకొని క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి మంగళవారం సమీక్షించారు. సైబరాబాద్ జోనల్ డీసీపీలు, అదనపు డీసీపీ లు, ఏసిపిలు, ఇతర అధికారులతో కలిసి సమీక్ష చేపట్టారు. సమావేశంలో సీపీ మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణతో మిగతా 12లో..

# మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ

## లోక్‌సభ ఎన్నికల వేళ రక్తమోడిన అడవి
## ఎన్‌కౌంటర్‌లో 18మంది నక్సల్స్ మృతి
## భారీగా మందుగుండు, తుపాకులు స్వాధీనం

రాయ్‌పూర్,ఏప్రిల్16: లోక్‌సభ ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్ అరణ్యం నెత్తురోడుతోంది.. తాజాగా.. మావోయిస్టు పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది. కాంకేర్ జిల్లా మాడ్ అటవీప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య భీకర ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో 18 మంది మావోయిస్టులు మృతిచెందారు.. ముగ్గురు జవాన్లకు గాయాలైనట్లు పేర్కొంటున్నారు. ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో కనీసం 18 మంది మావోయిస్టులు చనిపోయారు. ఈ విషయాన్ని బీఎస్ఎఫ్ సిబ్బంది తెలిపారు. నెలరోజుల వ్యవధిలో జరిగిన ఇది ఐదవ ఎన్ కౌంటర్ కాగా, దాదాపు 10 రోజుల కిందట జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతిచెందారు. మిగతా 2లో..



## 18న లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్

**అదేరోజు నుంచి నామినేషన్ల స్వీకరణ**
**ఉదయం 11నుంచి మధ్యాహ్నం 3వరకు స్వీకరణ**
**క్రిమినల్ కేసులపై అభ్యర్థులు ప్రకటన చేయాలి**

హైదరాబాద్,ఏప్రిల్16: లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ గురువారం అంటే ఏప్రిల్ 18వ తేదీన విడులకానుందని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ వెల్లడించారు. ఆ రోజే నుంచే ఎంపీ అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. మంగళవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ వేసే మిగతా 12లో..

## తెలంగాణలో అనూహ్య ఫలితాలు

**8సీట్లు కాంగ్రెస్ గెల్చుకునే అవకాశం**
**6సీట్లతో సత్తాచాటనున్న బిజెపి**
**కేవలం 2సీట్లకే పరిమితం కానున్న బీఆర్ఎస్**
**హైదరాబాద్ సీటును మరోమారు గెల్చుకోనున్న ఓవైసీ**
**ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ వెల్లడి**

హైదరాబాద్,ఏప్రిల్16: తెలంగాణలో 17 సీట్లకు గాను కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 8 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని పేర్కొంది. ఇక బీజేపీ 6 స్థానాలను కైవశం చేసుకోనుందని అంచనా వేసింది. ఇక మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ కేవలం 2 సీట్లకే పరిమితం అయ్యే అవకాశాలున్నాయని మిగతా 12లో..



లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండడంతో తెలుగు రాష్టాల్లో ప్రచారపర్వం ఊపందుకుంది. పార్టీలకు అతీతంగా సీట్లు ఖరారైన అభ్యర్థులంతా ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు. పార్టీల తరఫున ప్రధాన నేతలు కూడా విస్తృతంగా పర్యటించి ప్రచారం చేస్తున్నారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కెఇటిరా÷- తదితరులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ముఖ్యంగా తెలంగాణ బరిలో ప్రధాన పోటీదారులుగా ఉన్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు హోరాహోరీగా ప్రచారం కొనసాగిస్తు న్నాయి. రాష్ట్రంలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉ ండగా ఎక్కువ స్థానాలు గెలుచేది తామంటే తామంటూ ఏ పార్టీకి ఆ పార్టీ విశ్వాసం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ ఆసక్తికరమైన ఫలితాలను మంగళవారం వెలువరించింది.

## బాసర ట్రిపుల్ ఐటిలో విషాదం

**ఆత్మహత్య చేసుకున్న మరో విద్యార్థి**

బాసర,ఏప్రిల్16: నిర్మల్ జిల్లాలోని బాసర ట్రిపుల్ ఐటీలో విషాదం చోటుచేసుకున్నది. పీయూసీ సెకండియర్ చదువుతున్న అరవింద్ అనే విద్యార్థి హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. సిద్దిపేట జిల్లా బందర్‌పల్లికి చెందిన అరవింద్ ఇంటికి వెళ్లి ఈ నెల 12న తిరిగి వర్సిటీకి వచ్చాడని అధికారులు తెలిపారు. హాజరుశాతం తక్కువగా ఉందని అధికారులు అతడిని పరీక్షకు అనుమతించలేదు. ఇదే విషయమై అతని తల్లిదండ్రులకు ఫోన్ చేసిన అధికారులు.. అతడిని ఇంటికి తీసుకెళ్లాలని



చెప్పారు. వారు రాకపోవడంతో విద్యార్థి హాస్టల్‌లోనే ఉన్నాడు. అయితే తోటి విద్యార్థులు పరీక్షకు వెళ్లిన తర్వాత అతడు ఉరివేసుకున్నదాని, ఆ తర్వాత అక్కడికి వచ్చిన విద్యార్థులు గమనించి అధికారులకు సమాచారం అందించారని చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిర్మల్ దవాఖానకు తరలించారు. కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రేవంత్ బిజెపిలో చేరడం ఖాయం

### పార్లమెంట్‌లో రెండు సీట్లుకూడా అనుమానమే
### ఈ ప్రభుత్వం ఏడాది ఉంటే మహా ఎక్కువ
### జనం తిరగబడడంతోనే సిఎంలో వణుకుడు మొదలు
### అన్ని జిల్లాల్లో రైతాంగం తిరగబడడం ఖాయం
### పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలి
### జహీరాబాద్, మెదక్ సమావేశంలో కేసీఆర్ వ్యాఖ్యలు

సంగారెడ్డి,ఏప్రిల్16: ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 2 సీట్ల కంటే ఎక్కువ రావని సర్వే రిపోర్టులు వస్తున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బీజేపీలో కలిసే అవకాశం ఉందని కేసీఆర్ అన్నారు. సుల్తాన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు అన్ని ఆలోచించి ఓటు వేయాలి. మన కండ్ల ముందే మనల్ని మోసం చేస్తుంటే.. మళ్లా వారికే సద్ది కడితే, ఓట్లు వేస్తే ఆగమవుతాం. మిగతా 2లో..



# సంపాదకీయం

## దేశ సమస్యలపై స్పష్టమైన హామీ ఏదీ ?

దేశంలో మళ్లీ తమదే అధికారం అని బిజెపి ఘంటాపథంగా చెబుతోంది. ఎన్‌డిఎ 400 సీట్లు సాధిస్తుందన్న ధీమాలో ఉంది. కాంగ్రెస్ తమకు పోటీ కాదని, ఇండియా కూటమికి ప్రజల అండలేదని ప్రచారం చేసు కుంటోంది. ఈ క్రమంలో బిజెపి పదేళ్ల పాలనను గీటురాయిగా తీసుకుంటే..అనేక విషయాలు చర్చించాల్సి ఉంటుంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తు న్నారు. నోట్ల రద్దు కారణంగా సామాన్యులు పడ్డ ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. నిరుద్యోగం చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి చిహ్నమా అన్నది చర్చించాలి. ప్రధాని మోదీ చెబుతున్న వికసిత్ భారత్‌కు ఇదంతా నిదర్శనంగా చూడాలి. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. ఈ క్రమంలో బిజెపి ప్రకటించిన మేనిఫెస్టోలో ఈ అంశాలేవీ చర్చించలేదు. సరికదా స్పృశించలేదు. దేశంలో రైతులు కీలకమైన ఓటు బ్యాంకుగా ఉన్నారు. దీంతో ఈ వర్గాన్ని ఆకట్టుకునేందుకు రెండు పార్టీలు ప్రయత్నించాయి. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో పాటు.. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను బలోపేతం చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. కనీస మద్దతు ధరపెంచుతామని తెలిపింది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తెలిపింది. వ్యవసాయ ఫైనాన్స్‌పై శాశ్వత కమిషన్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చింది. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. కానీ రెండు పార్టీలు ఈ రంగంపై పెద్దగా విశ్లేషణ చేయడం లేదు. మహిళా సాధికారత సాధించే దిశగా గ్రామీణ మహిళలను లక్షాదికారులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. అలాగే మహిళల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామని బీజేపీ మేనిఫెస్టోలో తెలిపింది.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేదింటి మహిళకు షరతులు లేకుండా ఏడాదికి లక్ష రూపాయిలు నేరుగా ఖాతాల్లో జమచేస్తామని తెలిపింది. 2025 నుంచి మహిళలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు. ప్రతి జిల్లాలో కనీసం ఒక సావిత్రీబాయి పూలే హాస్టల్‌తో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల సంఖ్యను రెట్టింపు చేస్తామని తెలిపింది. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ కోసం రూ. 25 లక్షల వరకు నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందిస్తామిన కాంగ్రెస్ తెలిపింది. . ఇలాగే వెళితే దేశంలో సామాన్యులు, పేదలు, మధ్యతరగతి వాళ్లు బతకడం కష్టం కాగలదు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. పేదలు మరింత పేదలుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా మారేలా ప్రభుత్వ విధానాలు ఉ ంటున్నాయి. దేశంలో సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈనెల 19న తొలివిడత పోలింగ్ జరగనుంది. ఏడు విడతల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. గెలుపు కోసం రాజకీయ పార్టీలు వ్యూహాలను సిద్ధం చేశాయి. ముందు ప్రజలను ఆకర్షించేందుకు మేనిఫెస్టోలతో అన్ని పార్టీలు సిద్ధం అయ్యాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీలు తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయి. తమను గెలిపిస్తే ఏం చేస్తామో ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ 'న్యాయ్ పత్ర్ ' పేరుతో బీజేపీ 'సంకల్ప్ పత్ర్' పేరుతో ఎన్నికల ప్రణాళికను విడుదల చేశాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు, కాంగ్రెస్, బీజేపీ తమ తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. మోదీ గ్యారెంటీ క్యాప్షన్‌తో బీజేపీ సంకల్ప్ పత్ర్ విడుదల చేయగా.. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ న్యాయ పత్ర్‌ను రూపొందించింది. ఓ రకంగా చెప్పాలంటే రెండు పార్టీలు యువతను ఆకర్షించే ప్రయత్నం చేశాయి. ఎందుకంటే యువ ఓటర్ల సంఖ్య దేశంలో గణనీయంగా పెరిగింది. బీజేపీ తన మేనిఫెస్టోలో పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేశామని, స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపింది. కానీ పదేళ్ల పాలనా కాలంలో ఉద్యోగాల కల్పన అన్నది లేకుండా పోయింది. ప్రచారాడంబరం తప్ప ఉద్యోగాలు లేక యువత రోడ్డున పడుతోంది. ఉన్నత చదువులు చదివినా కొలువులు కానరావడం లేదు. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచుతామని బిజెపి మరోమారు యువతను మోసం చేసే ప్రయత్నం చేసింది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాల పరిమితిని పెంచుతామని కూడా పేర్కొంది. కానీ ప్రభుత్వ ఉద్యోగాల కల్పనపై స్పష్టమైన హామీని ప్రకటించలేదు. అయితే ఇందుకు భిన్నంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి యువ న్యాయ్ కార్యక్రమం అమలు చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తెలిపింది. డిప్లొమా, గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 25 ఏళ్లలోపు యువకుల కోసం రైట్ టు అప్రెంటీస్‌షిప్ చట్టం తీసుకొస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామిన తెలిపింది. అధికారంలో ఉన్న బిజెపి మాత్రం ప్రభుత్వ ఖాళీల భర్తీకి ముందుకు రాలేదు. ఇకపోతే సీనియర్ సిటిజన్ల కోసం రెండు పార్టీలు తమ మేనిఫెస్టోలో వివిధ హామీలు ఇచ్చాయి. 70 ఏళ్లు పైబడిన వారికి ఆయుష్మాన్ భారత్ పథకం కింద వైద్య సేవలు అందిస్తామని తెలిపింది. తీర్థయాత్రలు చేపట్టే సీనియర్ సిటిజన్లకు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను కఠినంగా అమలు చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేర్కొంది. సీనియర్ సిటిజన్లు, వితంతువులు, దివ్యాంగులకు జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం కింద పెన్షన్‌ను వెయ్యి రూపాయిలకు పెంచుతామని చెప్పింది. సీనియర్ సిటిజన్లకు ప్రజా రవాణాలో ప్రయాణ రాయితీలను పునరుద్దరిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేర్కొంది. రెండు పార్టీలు అన్నివర్గాలను ఆకట్టుకునే విధంగా తమ మేనిఫెస్టోలో పథకాలను పొందుపర్చాయి. కానీ సమస్యలను పరిష్కరించే చిత్తశుద్ధి ఈ రెండు పార్టీలకు లేదని గతంలో వీరి పాలనా కాలం తీరు చూస్తే అర్థం చేసుకోవచ్చు.

# రేవంత్ బిజెపిలో చేరడం ఖాయం

సంగమేశ్వర, బసవేశ్వర పూర్తి కావాలన్నా, కరెంట్ మంచిగా రావాలన్నా ఈ ప్రభుత్వం మెడలు వంచాలి. కాంగ్రెస్ గెలిచిందని మాకు ఓర్వలేని తనం ఏం లేదు. వారు కూడా ఐదేండ్లు ఉండాలి. అప్పుడే నల్లదేందో తెల్లదేందో తెలుస్తది. కానీ ఈ సీఎం మాటలు చూస్తుంటే, సభల్లో ఆయన వణుకుడు చూస్తుంటే తెలంగాణ జనం తిరగబడ్డదని అర్థమవుతోంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 2 సీట్ల కంటే ఎక్కువ రావని సర్వే రిపోర్టులు వస్తున్నాయి. అంతటా అన్ని జిల్లాల్లో కూడా రైతాంగా తిరగబడుతుంది. అందుకే నారాయణపేట సభలో సీఎం భయం చూస్తుంటే ఈ గవర్నమెంట్ ఏడాది కూడా ఉండేటట్టు లేదని మనవి చేస్తున్నానని వ్యాఖ్యానించారు. ఎవడు ఎప్పుడు పోయి బీజేపీలో కలుస్తడో.. ముఖ్యమంత్రే జంప్ కొడుతడో.. ఏమైతదో తెలియని పరిస్థితి. సీఎం ఇక్కడ ఒకటి మాట్లాడుతున్నాడు. అక్కడ ఒకటి మాట్లాడుతున్నాడు. ఢిల్లీకి పోయి బీజేపికి ఓటు వేయమని చెబుతుండు. ఏం జరుగుతంది. ఎవరు ఎవరికి బీ టీమ్. ఎవరెవరూ కలిసిపోయారు. ఒక్కసారి ఆలోచన చేయాలి. ఏమరుపాటుగా ఉంటే ఇబ్బంది జరుగుతంది. ఇంకా మోసపోతే దెబ్బతింటం అని కేసీఆర్ పేర్కొన్నారు. ఇకపోతే కాంగ్రెస్ నేతలు అంబేద్కర్‌ను అవమానించారని, నేను కట్టించానని అంబేద్కర్ విగ్రహం దగ్గరికి కాంగ్రెస్ నేతలు వెళ్లలేదని కేసీఆర్ అన్నారు. అంబేద్కర్ విగ్రహం పెట్టాక తొలి జయంతి ఇది అని, అంబేద్కర్‌ను అవమానించిన పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. రేవంత్‌కు ఇంటెలిజెన్స్ రిపోర్టు కూడా వచ్చిందని, ఏడాది కూడా ఈ సర్కార్ ఉ ండేలా కనిపించట్లేదని వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే కాంగ్రెస్ నేతల్లో కూడా భయం నెలకొందని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఈ సమావేశంలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ

కాంకేర్ జిల్లా మావోయిస్టులకు ప్రాబల్యం ఉన్న ప్రాంతం.. లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలీసులు, భద్రతా బలగాలు కలిసి సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి.. ఈ క్రమంలో మాడ్ అటవీ ప్రాంతంలో మంగళవారం భీకర కాల్పులు జరిగాయి. పోలీసులపైకి మావోయిస్టులు కాల్పులు జరపడంతో .. వారు కూడా ఎదురుకాల్పులు జరిపారు.. ఇంకా ఎదరుకాల్పులు కొనసాగుతున్నాయని.. ఇప్పటివరకు 10 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో పాటు.. మందుగుండు సామాగ్రి, ఏకే 47, పలు తుపాకులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంటున్నారు.ఈ ఎన్కౌంటర్ లో మావోయిస్టు అగ్రనేతలు హతమైనట్లు పేర్కొంటున్నారు.. ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతం గత నెలరోజులుగా కాల్పులతో దద్దరిల్లుతోంది. లోక్‌సభ ఎన్నికలు కావడంతో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దులో, తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులోనూ ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం ఛత్తీస్ గఢ్ రాష్ట్రం కాంఖేర్ జిల్లాలోని బినగుండ అటవీప్రాంతంలో కాల్పుల మోత మోగింది. పోలీసులకు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో కనీసం 18 మంది మావోయిస్టులు మృతిచెందగా.. పలువురు భద్రతా సిబ్బందికి గాయాలైనట్లు సమాచారం. ఇంకా ఎవరైనా ఉన్నారా అని ఎన్ కౌంటర్ జరిగిన చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ పోలీసులు కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. డిస్ట్రిక్ రిజర్వ్ బలగాలు ఛోటేబేటియా పోలీస్ స్టేషన్ పరిధిలోని బినగుండ అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో భద్రతా బలగాలను చూసిన మావోయిస్టులు వారిపై ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. అలర్ట్ అయిన పోలీస్ ఫోర్స్ ఎదురుకాల్పులు జరిపింది. అనంతరం 18 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు బీఎస్‌ఎఫ్ ఓ ప్రకటనలో తెలిపింది. ఏడు ఏకే సిరీస్ రైఫిల్స్, మూడు లైట్ మేషిన్ గన్స్ ను మావోయిస్టుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు. గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కొర్చోలి, లేంద్ర అడవుల్లో మావోయిస్టులు కాల్పులు జరపగా.. భద్రతా బలగాలు జరిపిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టులు హతమయ్యారు. మరో ఎన్ కౌంటర్ లో ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు. వారి వద్ద నుంచి ఏకే-47, ఎల్‌ఎంజీ ఇతరత్రా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

# 5లక్షల సాయం

ఇతర రాష్ట్రాలు అవలంబిస్తున్న విధానాలపై అధ్యయనం చేస్తున్నాం. పూర్తి స్థాయి అధ్యయనం తర్వాత సమగ్ర విధానం రూపొందిస్తాం. రైతు బీమా తరహాలోనే గల్ఫ్ కార్మికులకు బీమా అందిస్తాం. గల్ఫ్ కార్మికుల ప్రమాద బీమా రూ.5 లక్షలు ఇస్తాం. జూన్,



జులైలో పాలసీ డాక్యుమెంట్ విడుదల చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గల్ఫ్ దేశాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాలలోని చేస్తున్న తెలంగాణ ప్రవాసీయుల సంక్షేమానికి ఒక ప్రత్యేక వ్యవస్థను నెలకొల్పడానికి తమ ప్రభుత్వం కసరత్తు చేస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రవాసం అనేది విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధీనంలోని వ్యవహారమని పెర్కొన్నారు. ప్రధాన మంత్రి కార్యాలయంలో విదేశీ మంత్రిత్వ శాఖ వ్యవహారాలను ఎనిమిదేళ్ళ పాటు పరిశీలించిన శేషాద్రి అనే సీనియర్ అధికారి ప్రస్తుతం తన కార్యాలయంలో సేవలందిస్తున్నారని, ప్రవాసీ సంక్షేమ విధానానికి సంబంధించి ఆయన విధివిధానాలను రూపొందిస్తున్నారని కూడా ఆయన పేర్కొన్నారు. ప్రవాసీ సంక్షేమానికి సంబంధించి విధివిధానాలను రూపొందించడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన తామే ప్రవాసీయులను అతిథులుగా పిలుస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ఒక సీనియర్ ఐఏయస్ అధికారి ఆధ్వర్యంలో ప్రజాభవన్‌లో ప్రవాసీయులకు సహాయం చేసే వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. సెప్టెంబర్ 17 లోపు దీన్ని ఏర్పాటు చేస్తామని కూడా ముఖ్యమంత్రి అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంచుతామని ఆయన తెలిపారు. విదేశాలలో మరణించిన వారికి అయిదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించే విధంగా ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించామని, అదే విధంగా న్యాయ సహాయం చేసే దిశగా కూడా ప్రణాళిక రూపొందిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. గమ్య దేశాలకు పత్యేకించి గల్ఫ్ దేశాలకు వెళ్ళక ముందు వారికి వారం రోజుల పాటు పునశ్చరణ తరగతుల ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. స్వదేశంలో స్థిరాస్తులను కొనుగోలు చేసి కొంత మంది ప్రవాసీయులు మోసపోతున్నట్లుగా తాము గమనించామని, దీన్ని అరికట్టేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణ జాతీయ స్రవంతిలో గల్ఫ్ ప్రవాసం కీలకమైన అంశమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. స్థానికంగా ఉపాధి లభించినా, లభించకున్నా మెరుగైన జీవన ప్రమాణాల కోసం గల్ఫ్ దేశాలకు ఉపాధి వలసలకు వెళ్తున్నారని అన్నారు. బొంబాయి, బొగ్గుబాయి, దుబాయి అంటూ తెలంగాణ ఉద్యమంలో నినదించిన ఉ ద్యమ సారథి పదేళ్ళుగా ఒక్కసారి కూడా ప్రవాసీయులపై కన్నెత్తి చూడకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశానికి ఎనలేని ప్రాధాన్యత ఏర్పడింది. ఈ క్రమంలో సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. '2018లో నేను ఓడిపోయాను కాబట్టే 2019లో ఎంపీ అయ్యాను. ఆ తర్వాత 2023లో తెలంగాణ రాష్ట్రానికి సీఎం అయ్యాను. అలాగే, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఎమ్మెల్యేగా ఓడిపోయారు కాబట్టి.. 2024లో కేంద్ర మంత్రి అవుతారని అన్నారు. ఇక, తాను ఎమ్మెల్యేగా ఓడిపోతే కొందరు బాధ పడ్డారని.. తన శత్రువులు సంతోష పడ్డారని పేర్కొన్నారు.

గల్ఫ్ వలసలు ఎక్కువగా ఉన్న నిజామాబాద్ నుండి టి.జీవన్ రెడ్డిని లోక్‌సభకు పంపించవల్సిందిగా ముఖ్యమంత్రి ప్రవాసీయులకు విజ్ఞప్తి చేసారు. నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి టి. జీవన్ రెడ్డి, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, వేములవాడ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ ప్రవాసీ ప్రముఖుడు, మాజీ ఎమ్మెల్యే ఈరబత్తిని అనిల్‌తో పాటు గల్ఫ్ దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు సమస్యలను వివరించారు. సమావేశానికి మంద భీంరెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించగా కృష్ణ ధోనికెని, వంశీ గౌడ్, గుండేళ్ళ నర్సింహా, గుగిళ్ళ రవి గౌడ్, గణెళిశ్, మీర్ ఆయూబ్ అలీ ఖాన్, గడ్డం హారిక, కోటపాటి నర్సింహానాయుడు, చింతలటన ప్రవీణ్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఖతర్ నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన ఖర్జూరపు పళ్ళను ఖతర్‌లోని తెలంగాణ ప్రవాసీ సంఘం నాయకుడు ఖాజా నిజామొద్దీన్ అందజేశారు.

# మీరేమీ అంత అమాయకులు కారు

గురించి తెలియకపోవడానికి మీరేమీ అమాయకుల కాదని మంగళవారం సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. మూడు సార్లు కోర్టు ఆదేశాలను ధిక్కరించారని దుయ్యబట్టింది. మిమ్మల్ని క్షమించాలా వద్దా అని ఇంకా నిర్ణయించుకోలేదని జస్టిస్ హిమా కొహ్లీ, జస్టిస్ ఎ. అమానుల్లాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. 'యోగా'కు మీరు అందించిన సహకారం మరువలేనిదని, అయితే వారి వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయుర్వేద ప్రయోజనాలను గురించి వివరించేందుకు ఇతర వైద్య వ్యవస్థలను



దుర్వినియోగం చేయడం సరికాదని వ్యాఖ్యానించింది. చట్టం అందరికీ ఒకటేనని జస్టిస్ అమానుల్లా పేర్కొన్నారు. వారంరోజుల్లోగా క్షమాపణలు తెలుపుతూ బహిరంగ ప్రకటన విడుదల చేయాలని కోర్టు హెచ్చరించింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఏప్రిల్ 23కి వాయిదావేసింది. బహిరంగ క్షమాపణలు చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని యోగా గురు రామ్‌దేవ్, పతంజలి డైరెక్టర్ బాలకృష్ణలు సుప్రీంకోర్టుకు తెలిపారు. పంతజలి సహ వ్యవస్థాపకుడు రామ్‌దేవ్, ఆ సంస్థ సిఇఒ బాలకృష్ణ క్షమాపణలను తిరస్కరిస్తూ.. గత వారం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. కోర్టు చర్యలకు సిద్ధం కావాలని ఆదేశించింది. క్షమాపణ కాగితంపై మాత్రమే ఉందని, కానీ వారి యథావిధిగా వ్యవహరిస్తున్నారని మండిపడింది. కోర్టు చర్యల నుండి తప్పించుకునేందుకు కేవలం ఆత్మరక్షణ కోసమే క్షమాపణలు చెప్పారని మండిపడింది. 'క్యూర్ ఫర్ కొవిడ్' ప్రకటనలపై చర్యలు తీసుకోని ఉత్తరాఖండ్ ప్రభుత్వానికి చీవాట్లు పెట్టింది.

# సివిల్స్ ఫలితాలు విడుదల

అనన్య.. ఇంటర్ విద్యను హైదరాబాద్‌లో అభ్యసించారు. ఢిల్లీలోని మెరిండా హౌ స్ కాలేజీలో డిగ్రీ చదివిన ఆమె ఎవరి దగ్గరా శిక్షణ తీసుకోకుండానే ఈ ఘనతను సాధించారు. యూపీఎస్సీ సివిల్స్ తుది ఫలితాలు వచ్చేశాయ్.. తెలుగు అమ్మాయికి మూడో ర్యాంకు దక్కడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. 'సివిల్స్' పరీక్ష ఎంతో కఠినంతో కూడినది. ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూలలో ఎదురయ్యే కఠిన సవాళ్లను ఎదుర్కొని నిలవడం ఆషామాషీ వ్యవహారం కాదు. అలాంటిది తొలి ప్రయత్నంలోనే కోచింగ్ కూడా తీసుకోకుండా దాదాపు సొంత ప్రిపరేషన్‌తోనే సివిల్స్‌లో జాతీయస్థాయిలో మూడో ర్యాంకుతో భళా అనిపించారు అనన్య రెడ్డి. ఈ సందర్భంగా అనన్యారెడ్డి మాట్లాడుతూ..అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామం మాది. ఢిల్లీ యూనివర్సిటీ అనుబంధ కాలేజీ మిరాండ హౌ స్‌లో జియోగ్రఫీలో డిగ్రీ పూర్తి చేశాను. ఇక డిగ్రీ చదువుతున్న సమయంలోనే సివిల్స్ మీద దృష్టి సారించాను. దీంతో రోజుకు 12 నుంచి 14 గంటల పాటు కష్టపడి చదివాను. ఆంథ్రోపాలజీ ఆప్షనల్ సబ్జెక్ట్‌గా ఎంచుకున్నాను. ఇందుకు హైదరాబాద్‌లోనే కోచింగ్ తీసుకుని పకడ్బందీగా చదివాను. అయితే ఈ ఫలితాల్లో మూడో ర్యాంకు వస్తదని ఊహించలేదు అని అనన్య రెడ్డి తెలిపారు.



సామాజిక సేవ చేయాలనే తపన తనలో చిన్నపట్నుంచే ఉందన్నారు. ఈ క్రమంలోనే సివిల్స్‌పై దృష్టి సారించి సాధించాను. తమ కుటుంబంలో సివిల్స్ సాధించిన తొలి అమ్మాయిని తానేనని చెప్పారు. నాన్న సెల్ఫ్ ఎంప్లాయ్ కాగా అమ్మ గృహిణి అని పేర్కొన్నారు. ఇంటర్వ్యూ తర్వాత సివిల్స్‌కు ఎంపిక అవుతానని భావించినప్పటికీ.. మూడో ర్యాంకు వస్తుందని మాత్రం అస్సలు అనుకోలేదని ఆమె చెప్పారు. సొంత ప్రణాళికతోనే రోజుకు 12 నుంచి 14 గంటల పాటు చదివినట్లు తెలిపారు. చిన్నప్పటినుంచే సమాజానికి సేవ చేయాలన్న కోరికతోనే సివిల్స్‌ను ఎంచుకున్నట్లు తెలిపారు. సివిల్స్‌కు ఎంపిక కావడమే లక్ష్యంగా క్యాప్ జెమినీలో ఉద్యోగం వదులుకొని మెయిన్స్‌కు ప్రిపేర్ అయిన కౌశిక్.. తొలి ప్రయత్నంలోనే 82వ ర్యాంకుతో సత్తా చాటారు. ఓయూలో సివిల్ ఇంజినీరింగ్‌లో బీటెక్ పూర్తి చేసిన ఆయన.. ఢిల్లీలో ఎంబీఏ చేశారు. అందరూ చదివినట్లే చదివానని.. రోజుకు ఎనిమిది, తొమ్మిది గంటల పాటు ప్రిపేర్ అయినట్లు ఆయన చెప్పారు. ఎంబీఏ ఫైనల్ ఇయర్‌లో ఉన్నప్పుడు సివిల్స్‌కు ప్రిపరేషన్ మొదలు పెట్టా. ఆ తర్వాత ఏడాది పాటు జాబ్ చేశాను. ప్రిలిమ్స్ తర్వాత సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలేసి మెయిన్స్ రాశాను. ఐఏఎస్ అవ్వాలనేది నా లక్ష్యం. నాకు 100లోపు ర్యాంకు వస్తుందని మాత్రం అసలు ఊహించలేదు. సెలెక్ట్ అయితే చాలనుకున్నా.. కానీ.. అదృష్టం, దేవుడి దయవల్లే ఈ ర్యాంకు సాధించా. నాన్న కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్‌లో పనిచేస్తారు. అమ్మ గృహిణి. నాన్నకు తెలిసిన కొందరు ఐపీఎస్‌లు, ఐఏఎస్‌లను కలవడం, ఇతరుల గైడెన్స్‌తో పాటు కొన్ని స్టాండర్డ్ సోర్సులు నాకు బాగా ఉపయోగపడ్డాయి. నాకు చాలా ఆలోచనలు ఉన్నాయి. ముఖ్యంగా దివ్యాంగుల కోసం, ఆరోగ్య రంగంపై పనిచేయాలని ఉందని అన్నారు.

# చంద్రబాబుకు నాపై కోపం ఎక్కువ

భీమవరం,ఏప్రిల్16 ప్రతిపక్ష నాయకులపై సీఎం వైఎస్ జగన్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భీమవరంలో నిర్వహించిన మేమంతా సిద్ధం కార్యక్రమంలో మాట్లాడారు. కొంగ జపం చేస్తున్నావని చంద్రబాబును, పెళ్లిళ్ల వ్యవహారాన్ని పవన్‌కల్యాణ్ ను ప్రశ్నించినందుకు తనపై కోపాన్ని పెంచుకున్నారని ఆరోపించారు. రాళ్లు వేయండి.. అంతం చేయండని పిలుపునిస్తున్నారని ఆరోపించారు. రొయ్యకు మీసం, బాబుకు మోసం పుట్టుకతో వచ్చినేవనని దుయ్యబట్టారు. ఏపీలో అమల వుతున్న సంక్షేమ , రైతు రాజ్యాన్ని చంద్రబాబు కూటమి అంతం చేయాలని చూస్తుందని ఆరోపించారు. పేదలకు మంచి చేయడం వల్ల ఓర్వలేక అన్ని పార్టీలు కలిసి ఒక్క జగన్ మీద దండయాత్రలు చేస్తున్నారని విమర్శించారు. సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 16వ రోజు మంగళవారం ఉమ్మడి పపశ్చిమ గోదావరి జిల్లాలో కొనసాగుతోంది. భీమవరంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌లపై నిప్పులు చెరిగారు. మోసాలు పొత్తులను నమ్ముకొని బాబు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఒక్క జగన్‌కు వ్యతిరేకంగా విపక్షాలన్నీ ఒక్కటయ్యాయన్నారు. వీళ్లందరూ నాపై బాణాలు ఎక్కుపెట్టారు. వారి బాణాలు తగిలేవి.. జగన్‌కా? సంక్షేమ పథకాలకా? అని సభకు హాజరైన అవేశ జనవాహినిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మంచి చేసే ఒక్కడి కోసం నిలుస్తారా..? మోసాల చేసేందుకు మూకుమ్మడిగా వచ్చే వాళ్లను ఆదరిస్తారా? నిర్ణయించు కోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు సీఎం జగన్.. ప్రశ్నిస్తే చంద్రబాబు, పవన్, పురంధేశ్వరిలకు బీపీ వస్తుందని సెటైర్లు వేశారు. చంద్రబాబుతోనే అభివృద్ధి అంటూ భజంత్రీల భజనపైనా విరుచుకుపడ్డారు. ఐదేండ్లలో లంచాలు, వివక్ష లేకుండా 2.72 వేల కోట్లు సంక్షేమానికి ఖర్చుచేశామని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేశామని వివరించారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసినా చంద్రబాబు పేదలకు మంచి చేసే పథకం ఏది అమలు చేయలేదని, సాధ్యం కాని హామీలు ఇస్తున్న వారిపై ఓటు వేసే ముందు జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. సంక్షేమ, రైతు రాజ్యాన్ని చంద్రబాబు కూటమి అంతం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. కూటమి కుట్రలను ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. సాధ్యంకానీ హామీలతో బాబు మళ్లీ వస్తున్నాడని.. ఆయనకు ఓటేస్తే పథకాలన్నీ కూడా మునిగిపోతాయని అన్నారు. మీ బిడ్డ వైఎస్ జగన్‌ది పేదలపక్షమని.. తనకు ఓటేస్తే జరుగుతున్న మంచి కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో తమది పేదలపక్షం అని.. కూటమి కుట్రలను ప్రజలు అడ్డుకోవాలంటూ కోరారు. కూటమి నేతలకు ఓటేస్తే పథకాలన్నీ ముగిసిపోతాయంటూ చెప్పారు. చంద్రబాబు కోపంతో శాపనార్థాలు పెడుతున్నారని.. తన పైన రాళ్లేయమని, అంతం చేయమని చెబుతున్నారంటూ పేర్కొన్నారు. ఓ వ్యక్తి నియోజకవర్గాలను మారుస్తున్నాడని.. అందరూ కలిసి తన ఒక్కడిపైనే దాడి చేస్తున్నారన్నారు.తనకు పేదల సైన్యం అండగా ఉందన్న జగన్.. 58 నెలలుగా నేరుగా లబ్దిదారుల ఇంటికే సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. మంచి చేయడం తమ ప్రోగ్రెస్ రిపోర్ట్ అని.. మోసాలు చేయడమే చంద్రబాబు ట్రాక్ రికార్డ్ అంటూ సీఎం జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు ఓవైపు చెరువులో కొంగలా చేపలను తింటూ.. మరోవైపు జపం చేస్తున్నట్లు నటిస్తున్నారని మండిపడ్డారు..సీఎం వైఎస్ జగన్. ఆ ప్రశ్న అడిగినందుకే తనపై చంద్రబాబుకు కోపం ఎక్కువయిందన్నారు. మోసాలు పొత్తులను నమ్ముకొని చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు దత్తపుత్రుడు..నియోజకవర్గాలను సైతం అలవోకగా మార్చేస్తున్నాడని ఆరోపించారు..జగన్. ఇదేం అన్యాయం అని దత్తపుత్రుడిని అడిగితే..ఆయనకు కూడా ఈ మధ్య బీపీ వస్తోందని సెటైర్లు వేశారు. ఆడవాళ్ల జీవితాలను నాశనం చేయడం, చులకనగా చూడటం తప్పు కాదా? అని ప్రశ్నించారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పై మరోసారి ఘాటుగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితం గురించి జగన్ చేసిన వ్యాఖ్యలు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. నాలుగేళ్లకోసారి కార్లు మార్చినట్లుగా దత్తపుత్రుడు భార్యలను మారుస్తున్నారని జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే ప్రస్తుతం నియోజకవర్గాలను కూడా అలవోకగా మారుస్తున్నారని అన్నారు. పెళ్లికి ముందు దత్తపుత్రుడు పవిత్రమైన హామీలు ఇచ్చి పిల్లల్ని పుట్టించిన తర్వాత భార్యలను వదిలేశారని జగన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇలా ఒకసారి చేస్తే పొరపాటు అని.. మళ్లీ మళ్లీ చేస్తే అది అలవాటు అని అంటారని జగన్ అన్నారు. ' దత్తపుత్రా దత్తపుత్రా.. పెళ్లికి ముందు పవిత్రమైన హామీలిచ్చి పిల్లల్ని పుట్టించి.. పెళ్లి కాగానే నాలుగేళ్లకోసారి కార్లు మార్చేసినట్లుగా భార్యలను వదిలేసి ఇప్పుడు నియోజకవర్గాలను కూడా అలవోకగా వదిలేస్తున్నావు. ఏం మనిషివయ్యా నువ్వు అని అడిగా.. అందుకే దత్తపుత్రుడిలో ఈ మధ్య బీపీ బాగా కనిపిస్తుంది. అయ్యా దత్తపుత్రా.. ఒకసారి చేస్తే పొరపాటు. మళ్లీ మళ్లీ చేస్తే దాన్ని అలవాటు అంటారయ్యా దత్తపుత్రా.. పవిత్రమైన సంప్రదాయాలను నడిరోడ్డు పైకి తీసుకురావడము... ఆడవారి జీవితాలను చులకనగా చూపించడము ఘోరమైన తప్పు కాదా అని అడుగుతావున్నాను. ఇది నేను అడిగితే తప్పు అట. ఇలా అడిగినందుకు చంద్రబాబుకు, దత్తపుత్రుడికి, చంద్రబాబు వదిన పురందేశ్వరికి కూడా కోపం వస్తుందని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు.

టీడీపీ అధినేత చంద్రబాబు గురించి విమర్శలు చేస్తూ.. ఆయన జీవితమంతా వెన్నుపోట్లు, కుట్రలు, పొత్తులతో రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. బాబు వస్తే జాబులు రావడం కాదని.. ఉన్నవి కూడా ఊడిపోతాయని విమర్శించారు. 2014లో కూడా కూటమి నేతలు మేనిఫెస్టో ఇంటింటికీ పంపి హామీలను గాలికొదిలారని అన్నారు. జగన్‌కు అనుభవం లేదని.. చంద్రబాబుకు అనుభవం ఉందని అదే పనిగా చెప్పుకున్న విషయాన్ని జగన్ గుర్తు చేశారు. ఇదిగో మైక్రోసాఫ్ట్, అదిగో సింగపూర్ అంటూ చంద్రబాబు సెల్ఫ్ డబ్బా కొట్టుకున్నారని అన్నారు. ఈ ఎన్నికలు మన తలరాతను మార్చేవి. జరుగుతున్న మంచిని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమే.. దుష్టచతుష్టయ కూటమిని అడ్డుకునేందుకు మీరంతా సిద్ధమా?అని పిలుపునిచ్చారు.

# వివేకా హత్య కేసులో అనవసర ఆరోపణలు

## న్యాయవ్యవస్థపై విశ్వాసం ఉంది : ఎంపి అవినాష్

కడప,ఏప్రిల్16 ): వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తన పాత్ర లేదని కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. తనపై అనవసరంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన చెందారు. కడప జిల్లా ఆలంఖాన్‌పల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని చెప్పారు. ఎవరు ఎన్ని అసత్య ఆరోపణలు చేసినా, నిందారోపణలు మోపినా నిజం నిలకడ మీద తెలుస్తుందన్నారు. తన సోదరీమణులు సునీత, షర్మిలాలు ఏ విధంగా తనపై నిందలు మోపుతారని ప్రశ్నించారు. చంద్రబాబు కుట్రల్లో పడి వారు ఇలా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. వివేకా హత్య కేసులో పూర్తిగా తప్పుడు విచారణ జరుగుతోందని ఆరోపించారు. హత్య జరిగిన రోజు లోకల్ సిఐకు తానే ఫోన్ చేసి చెప్పానన్నారు. నలుగురు నిందితులూ వివేకాకు సన్నిహితులే అని చెప్పారు. గూగుల్ టెక్ ఓవర్‌పై గూగులే నిర్ధారణ చేయలేకపోతోందని తెలిపారు. దస్తగిరి ఎవరో చెప్పిన నిందలను నమ్మి తమపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

టెండర్ నం. 03-PA-24-25-Sr.DEE-M-HYB

భారత రాష్ట్రపతి తరపున Sr.DEE/M/HYB టెండర్ల ముగింపు తేదీ 10-05-2024న 15:00 గం॥లకు సంబంధించి ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు. బిడ్డర్లు తమ అసలు / సవరించిన బిడ్‌లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు సంబంధించి మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు మరియు స్వీకరించబడిన ఏదైనా మాన్యువల్ ఆఫర్ విస్మరించబడుతుంది.

క్ర.సం..: 01 పని వివరణ : టెండర్ నెం. 03-PA-24-25-Sr.DEE-M-HYB : హైదరాబాద్ డివిజన్: 1)జాన్కంపేట్ (జేకేఎం) వద్ద (నిజామాబాద్ నుండి జాన్కంపేటకు ప్రస్తుతం ఉన్న గూడ్స్ షెడ్ తరలించడం) కొత్త గూడ్స్ షెడ్ అభివృద్ధి - విద్యుత్ ఏర్పాట్లు. 2) కామారెడ్డి గూడ్స్ షెడ్ (సుమారు 140*8 మీటర్లు) & గద్వాల్ గూడ్స్ షెడ్ (సుమారు 300*12 మీటర్లు) వద్ద కాంక్రీట్ పేవ్‌మెంట్ వేయడం ద్వారా అప్రోచ్ రోడ్డుకు మెరుగుదలలు - ఎలక్ట్రికల్ ఏర్పాట్లు. సుమారు ఖర్చు (రూ.): 99,42,208/- EMD (రూ.): 1,98,900/- పూర్తిచేయు వ్యవధి: 12 నెలలు ముగింపు తేదీ : 10.05.2024

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in నోటీసు బోర్డు టెండర్ యొక్క పూర్తి వివరాలను చూడగలిగే ప్రదేశం: Sr.DEE/M/HYB కార్యాలయం, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500071.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, హైదరాబాద్

A0447

PUB/0347

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి

## ఓదెలు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

మందమర్రి , ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి) :
మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ పై మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పట్టణ బిజెపి నాయకులు అన్నారు. మంగళవారం మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. బిజెపి అలాగే వెరబెల్లి రఘునాథ్



దళిత వ్యతిరేకి అని నల్లాల ఓదెలు మాట్లాడడం సరికాదన్నారు. పెద్దపెల్లి లోక్ సభ నియోజకవర్గంలో కాకా కుటుంబం రాజ్యమేలుతోందన్నారు. పెరుక శ్యామ్, గుడ్ల వరప్రసాద్, నల్లాల ఓదెలు వంటి అర్హులైన దళితులకు అవకాశం ఇవ్వాలని రఘునాథ్ మాట్లాడితే.. ఆయనను ఓదెలు ప్రశ్నించడం సిగ్గుచేటు అని అన్నారు. వినోద్, వివేక్ లకు టికెట్ కేటాయించినప్పుడు రఘునాథ్ ప్రశ్నించలేదని కేవలం గడ్డం వంశీకృష్ణ విషయంలో దళితుల గొంతుకగా మాట్లాడారని, నియోజకవర్గంలో అడ్డు అదుపు లేకుండా డబ్బు సంచులతో నోట్ల కట్టలతో అలాంటి లీడర్లను కొంటున్నారని, విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసి ధన రాజకీయం చేస్తున్న వారిని ప్రశ్నించడం జరిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.. స్థానిక సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. బడుగు, బలహీన వర్గాల గురించి ఆలోచించే ఏకైక పార్టీ బిజెపి నే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పల్లె రాకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి, రూరల్ అధ్యక్షులు సుంకరి రాజేందర్, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, రొడ్డ మోహన్, మహిళా అధ్యక్షురాలు మల్యాల పార్వతి, పట్టణ ఇన్చార్జి సప్పిడి నరేష్, పట్టణ ఉపాధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్, నాయకులు రాం కిష్టయ్య, శనిగారపు సలేష్, మారం సురేష్, చీటి స్వప్న, రాజేశ్వరి పాల్గొన్నారు.

## ఊరు మందమర్రిలో వైద్య శిబిరం

మందమర్రి , ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి) :
మందమర్రి మండలం ఊరు మందమర్రిలో డా. రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు మధుమేహం, బిపి, ఓరల్ మౌత్ చేకప్ లు చేసి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. రమేష్ మాట్లాడుతూ.. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ఉదయం పనులు ముగించుకోవాలని,



తరచుగా నీరు త్రాగాలని, అత్యవసరంగా బయటకు వెళ్లేటప్పుడు టోపీ ధరించాలని, కాటన్ దుస్తులు ధరించాలని గ్రామస్తులకు సూచించారు. వడదెబ్బకు గురైనప్పుడు ఓఆర్ఎస్ ద్రావణం త్రాగాలని, ఒక వేల కోలుకోనపుడు దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి లేదా 108 కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. భవని, సిహెచ్ఓ కే గంగాధర్, ఏఎన్ఎం లు పద్మావతి,రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఆశా లు భాగ్య జ్యోతి, సునీత, పద్మ, దేవిక పాల్గొన్నారు.

## గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

మందమర్రి , ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి) :
పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మందమర్రి పట్టణ కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం మందమర్రి



పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాట్లాడుతూ.. మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ కాకా వెంకటస్వామి మనవడు గడ్డం వంశీకృష్ణ పెద్దపెల్లి ఎంపీగా పోటీ చేయడం చాలా సంతోషంగా ఉందని కాక వెంకటస్వామి కుటుంబం పేద ప్రజలు, కార్మికుల కోసం నిరంతరం పోరాటం చేసే కుటుంబమని అన్నారు. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గెలిచినప్పటి నుండి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అలాగే వారి తనయుడు గడ్డం వంశీకృష్ణ ను ఎంపీగా గెలిపిస్తే.. పెద్దపెల్లి లోక్ సభ నియోజకవర్గంలోని ఏడు నియోజకవర్గాలు అభివృద్ధి పథంలో ముందు ఉంటాయన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో వంశీకృష్ణ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ముమ్మరంగ కొనసాగుతున్న ఉపాధి హామీ అభివృద్ధి పనులు

నేరడిగొండ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి ):
మండలంలోని రోల్ మామడ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న రైతు లాలూ రామ్ వ్యవసాయ భూమిలో రాళ్లకట్టలు కందకాల తవ్వకాన్ని మండల అభివృద్ధి అధికారి రాజు వీర్ పరిశీలించాడని ఏపీవో వసంత్ రావు



పేర్కొన్నారు,అనంతరం ఎంపీడీవో కూలీలతో మాట్లాడుతూ అంది వచ్చిన అవకాశాలను ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకొని ముమ్మరంగా పనులు చేయాలని పలు సూచనలు చేశారని, రానున్న రోజులలో మిగిలి ఉన్న కావలసిన పని దినాలను పూర్తిచేసుకుని చేతినిండా ఉపాధి ఉండేటట్టు పనులు కల్పిస్తామని అన్నారు,అనంతరం ఎంపీడీవో స్థానిక క్షేత్రస్థాయి సహాయకులు, పంచాయతీ సెక్రటరీకు పలు సూచనలు చేశారని పేర్కొన్నారు, ఆయనతోపాటు పంచాయితీ సెక్రటరీ హారిక, టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్ లు పాల్గొన్నారు.

## బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థి మృతదేహాన్ని అడ్డుకున్న బిబి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నామత్కర్ నవీన్

నిర్మల్ ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి )



అరవింద్ ఆత్మహత్య కాదు ప్రభుత్వ హత్యనే ఒకవైపు విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే బాసర త్రిబుల్ ఐటీ అధికారులు మౌనంగా ఉంటున్నారు దేనికి సంకేతం? జిల్లా అధ్యక్షులు నామత్కర్ నవీన్ మాట్లాడుతూ బాసర త్రిబుల్ ఐటీ లో పియుసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి అరవింద్ కుమార్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడానికి నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా అధ్యక్షులు నవీన్ ఉపాధ్యక్షులు సంతోష్ ,సత్యం ,సాయి కుమార్ లు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో పోస్టుమార్టం కోసం తీసుకొచ్చిన అరవింద్ కుమార్ మృతదేహాన్ని అడ్డుకొని నిరసన తెలిపారు. పదేపదే బాసర త్రిబుల్ ఐటీ లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడంలో ఉన్న వాస్తవ విషయాలను ప్రభుత్వాలు వెలికితీయడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని వారు ఆరోపించారు. ఇప్పటికీ 10 నుంచి 12 మంది విద్యార్థులు త్రిబుల్ ఐటీ సముదాయంలోనే ఆత్మహత్య చేసుకోవడంలో ఉన్న అసలు విషయాన్ని గుర్తించకపోవడం దారుణమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలపై సిబిసిఐడి ఎంక్వయిరీ చేసి ఆత్మహత్యలకు గల కారకుల పై కఠినమైన రీతిలో చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు . అరవిందు కుటుంబానికి 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని మరియు ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్, సాయి. సత్యం. తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ద్రోహి రేవంత్ రెడ్డి ఖబడ్దార్

### ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ శనిగారపు రవి మాదిగ

నిర్మల్ ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి )
మంగళవారం రోజు జిల్లా కేంద్రంలో టీఎన్జీవో భవనంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ శనిగారపు రవి మాదిగ మాట్లాడుతూ నిన్న నారాయణపేట సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ ఉద్యమం పట్ల మంద కృష్ణ మాదిగ గురించి అహంకారంతో కుట్రబుద్ధితో మాట్లాడుతూ.మాదిగలను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. రాష్టంలో మూడు ఎస్సి పార్లమెంటు స్థానాలతో పాటు ఒక్క కంటోన్మెంట్లో ఉప ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా రాష్ట్రంలో 80 లక్షల మంది మాదిగలకు ఒక్క సీటు అవకాశం ఇవ్వకుండా.. పైగా మాదిగలకు ఏదో ఒరగపెట్టినట్లు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. ఇదే రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నా సొంత కులం కంటే ఎక్కువగా మాదిగల మద్దతుతో వారి పుణ్యంతో ఈ స్థాయికి ఎదిగిన అని మా మాదిగల నిర్వహించిన వేదికల మీద మాట్లాడిన మాటలు ఇప్పటికి రికార్డు గా ఉన్నాయి. మాదిగల ఆవేదన పట్టించుకోకుండా సామాజిక న్యాయాన్ని విస్మరించి రిజర్వేషన్ అవకాశాలను తుంగలో తొక్కి అధిక జనాభా ధమాషా కలిగిన మాదిగలను అణిచి వేస్తు ఒకే సామాజిక వర్గానికి రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకునేందుకు ఎస్సీ లో ఒకే సామాజిక వర్గానికి వత్తాసు పలుకుతున్న మాదిగల ద్రోహి రేవంత్ రెడ్డి కావున కాంగ్రెస్ పార్టీ విధానాన్ని మా జాతి గమనిస్తుంది.. ఈ ఎన్నికల్లో మాదిగల శక్తితో ఓటు చైతన్యంతో మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు చిత్తుచిత్తుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించి తీరుతాం.ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో నీలాంటి ఎందరో ముఖ్యమంత్రులను ఎదుర్కొన్న చరిత్ర ఎమ్మార్పీఎస్ కు మందకృష్ణ మాదిగ నాయకత్వం కు ఉన్నది. రెండు పార్లమెంటు స్థానాలతో పాటు అసెంబ్లీ టికెట్ కూడా మాదిగలకు



కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ శనిగారపు రవి మాదిగ , ఎంఎస్పి నియోజవర్గ ఇన్చార్జి కొలగని రాజు మాదిగ , ఎమ్మార్పీఎస్ సోన్ మండల అధ్యక్షుడు తొండకూరి సాయన్న , మాదిగ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు నామత్కర్ లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో తెలంగాణ రాష్ట్ర రాజ కీయాల్లో పెను మార్పులు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పా ర్లమెంటు ఎన్నికల తర్వాత బిజెపిలో చేరడం ఖాయం
### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రా హుల్ గాంధీ వైపా మోడీవైపా స్పష్టం చేయాలి
### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఆదిలాబాద్ బ్యూరో 16, (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో త్వరలోనే పెను మార్పులు రా నున్నాయని, పార్లమెంటు ఎన్నికల తరువాత స్వయంగా ముఖ్యమంత్రే బీజేపీ పార్టీలో చేరడం ఖాయం అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. అమాయక ప్రజలకు అరచేతి లో వైకుంటంచూపి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షే మాన్ని మాత్రం పూర్తిగా విస్మరి స్తోందని ఆక్షేపించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ తరపున పని చేస్తున్నా రో, ప్రధాని మోడీ తరపున పని చేస్తున్నారో స్పష్టం చేయవలసి న అవసరముందని అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని గా యత్రి గార్డెన్స్ లో మంగళవారం నిర్వహించిన పార్లమెంట్ ని యోజకవర్గ బూత్ స్థాయి కార్య కర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. వేలాదిగా తరలివచ్చిన కా ర్యకర్తల జయజయ ధ్వానాల నడుమ సమావేశానికి హాజరైన కెటిఆర్ కు మాజీ మంత్రి, బీ ఆ ర్ ఎస్ జిల్లా అధ్యక్షులు



జోగు రామన్న, ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు తదితరులు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సమా వేశంలో భాగంగా పలువురు నేతలు కెటిఆర్ ను శాలువా లతో ఘనంగా సత్కరించి అభి మానాన్ని చాటుకున్నారు. వే లాదిగా సభకు తరలివచ్చిన కార్యకర్తల జై తెలంగాణ, జై కెసిఆర్, జై కెటిఆర్ నినాదాల తో సభ ప్రాంగణం మారుమో గింది. బూత్ స్థాయి కార్యకర్తల కు దిశా నిర్దేశం చేసిన నేతలు పార్లమెంట్ ఎన్నికల్లో గులాబి జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త నడుం బిగించాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజ ల ముందుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో చేసిన అభి వృద్ధిని వివరించాలని సూచిం చారు. ఈ సందర్భంగా శ్రేణుల ను ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మా ట్లాడుతూ బీఆర్ఎస్ అధి కా రంలో ఉన్న సమయంలో పద వులు అనుభవించిన వారు పా ర్టీని వీడినా ఎటువంటి ప్రమా దం కానీ, లోటు కానీ లేదని, పార్టీకి కార్యకర్తలే బలమని అన్నారు. ఉద్యమ సమయం లోనూ కార్యకర్తలే పార్టీ వెన్నం టి నడిచిన విషయాన్నీ గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల వేళ అనేక హామీలు ఇచ్చి వంద రో జుల్లోనే వాటిని నెరవేరుస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తు తం వాటి అమలులో నిర్లక్ష్య వై ఖరి వహిస్తోందని మండిపడ్డా రు. రెండు లక్షల రుణ మాఫీ పై తాజాగా ముఖ్యమంత్రి కొత్తకథ చెప్తున్నారని అన్నారు. విద్యు త్తు, సాగునీరు, రైతుబందు స హాయం, పంటల కొనుగోలు వంటి అంశాల్లో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ఆక్షే పించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రైతన్నల ను కడుపు లో పెట్టుకుని చూసుకున్నామ ని, ప్రస్తుతం వారంతా తీవ్ర ఇ బ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్ల కాలంలో రైతు బందు ఆర్థిక స హాయం కింద 70 వేల కోట్ల రూ పాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే చెల్లిందని స్పష్టం చేశారు. కాంగ్రె స్ ప్రభుత్వం వస్తూనే కరవు తీ సుకు వచ్చిందని, కరెంటు, మం చినీటి వసతి లేక తిరిగి పాత పరిస్థితులు ఎదుర్కోవాల్సి వ స్తోందన్నారు. పదేళ్ళలో చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక పోవడ మే ఓటమికి ప్రధాన కారణమని విశ్లేషించారు. దేశంలోనే అత్య ధిక ప్రభుత్వ ఉద్యోగాలు ఇ చ్చింది కేసీఆర్ ప్రభుత్వమే న ని, ఉద్యోగులకు అత్యధిక వేత నాలు ఇచ్చామని గుర్తు చేశా రు. కరోనా తర్వాత ఎదురైన ఆర్థిక ఇబ్బందులను నిలదొక్కు కుని ప్రభుత్వ సంక్షేమ పథకాల ను సమర్థంగా అమలు చేయ డంతో ఉద్యోగులకు వేతనాల విడుదలలో కొంత ఆలస్యం జరి గిందని వివరించారు. తండా లు, గూడల్లో జరిగిన విష ప్రచా రాన్ని తిప్పికొట్టలేక పోయామ ని, ప్రస్తుతం ఆ పరిస్థితి పునరా వృతం కావొద్దని హితభోద చేశా రు. ప్రజలంతా కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాల పనితీరుపై తీవ్ర అ సంతృప్తితో ఉన్నారని, గ్రామా ల్లో ఈ విషయాలపై చర్చించిన బాధ్యత పార్టీ శ్రేనులపై ఉందని సూచించారు. గెలిచిన తొలి ఏ డాదే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం మాటపై నిలబడాలని అన్నా రు. గతంలో టెట్ పరీక్షకు నా లుగు వందల ఫీజు ఉంటె గగ్గో లు పెట్టిన కాంగ్రెస్ నేతలు ప్రస్తు తం రెండు వేల ఫీజు ఎందుకు వసూలు చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఆదివాసిల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా బృహత్త ర పథకాలు, కార్యక్రమాలను అమలు చేశామని వివరించా రు. అటు కేంద్రంలోని బీజేపీ ప్ర భుత్వం కూడా ప్రజలకు చేసిం దేమీ లేదని, ఆదిలాబాద్ లో ఎయిర్





పోర్ట్, సిసిఐ పునరుద్ధర ణ వంటి అభివృద్ధి కార్యక్రమా లను నిలిపివేసిన పార్టీకి ఎందు కు ఓటు వేయాలని ప్రశ్నించా రు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే నని దుష్ప్రచారం చేసిన వారికి సరైన రీతిలో సమాధానం చె ప్పాలని, బీజేపీలో బడా నేతల ను ఓడించింది బీఆర్ఎస్ అభ్య ర్తులేనని అన్నారు. ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి తన స్థాయికి త గ్గ వ్యాఖ్యలు చేయడం లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రధానిపై విమ ర్శలు చేస్తుంటే రేవంత్ రెడ్డి మా త్రం ప్రధానిని బడే భాయ్ అం టూ పొగడ్తలతో ముంచేత్తుతు న్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఎవరి కోసం పని చేస్తున్నారో స్పష్టం చేయవలసిన అవసర ముందన్నారు. అధికారం ఎన్న టికీ శాశ్వతం కాదన్న ఆయన కార్యకర్తల్లో పోరాట పటిమ త గ్గలేదని, గ్రామాల్లో ఇప్పటికీ కార్యకర్తలు పటిష్టంగా ఉ న్నా రని తెలిపారు. ఎంపీ ఎన్నికల తో పాటు రానున్న స్థానిక సం స్థల ఎన్నికల్లోనూ గ్రామ గ్రామా న గులాబి జెండా ఎగురుతుంద ని ధీమా వ్యక్తం చేశారు. దేశాని కి బీజేపీ తోనే అసలు ప్రమాదం పొంచి ఉందని, తిరిగి అధికా రంలోకి వస్తే రాజ్యాంగం మారు స్తామంటూ ఆపార్టీ నేతలు బ హిరంగ వ్యాఖ్యలు చేస్తున్నార ని అన్నారు. తెలంగాణ గొంతు క పార్లమెంట్ లో వినబడాలం టే బిఆర్ఎస్ తోనే సాధ్యమని, ప్రజల కోసం బిఆర్ఎస్ నిరంత ర పోరాటం సాగిస్తుందని పున రుద్ఘాటించారు.ఈ సమావేశం లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఎమ్మెల్సీ దండె విఠ్ఠల్, నిర్మల్ జెడ్పీ చైర్మన్ విజయ లక్ష్మి, ఉ మ్మడి జిల్లా పార్టీ సీనియర్ నా యకులు బాల్కసుమన్, రమా దేవి, విలాస్, కిరణ్, శ్యామ్ సుందర్, సుభాష్, కొమ రంభీం మనవడు సోనేరావు తది తరు లు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా వీడ్కోలు వేడుక

మందమర్రి , ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి) :
మందమర్రి పట్టణంలోని సాయిమిత్ర గార్డెన్ లో మంగళవారం మంచిర్యాల పట్టణానికి చెందిన వివేకవర్ధిని డిగ్రీ, పీజీ కళాశాల తృతీయ సంవత్సరం





విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని, ఆటపాటలతో వీక్షకులను అలరించారు. ఈ కార్యక్రమానికి జబర్దస్త్ ఫేం వెంకి మంకి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకీ మాట్లాడుతూ.. విద్యార్థులు వారికి నచ్చిన రంగంలో రాణించే విధంగా కృషి, పట్టుదలతో ప్రయత్నించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయనను కళాశాల బృందం శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డా. చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక, క్రీడా రంగాలలో సైతం రాణించే విధంగా వారికి కళాశాల యాజమాన్యం తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు సతీష్, రాజేష్, శారీన, శ్రీలేఖ, సమీర్, చైతన్య, విశ్వజ, రాజేష్, వంశీ, చిరంజీవి, పవిత్ర, తిరుమల, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకే మాదిగల సంపూర్ణ మద్దతు

### మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు దమ్మ మహేష్

నిర్మల్ ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి )



తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మరియు మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీకే మద్దతిస్తున్నట్లు జిల్లా మాదిగ జేఏసీ అధ్యక్షులు దమ్మ మహేష్ తెలిపారు. త్వరలోనే మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి అయిన సుగుణక్క కు మద్దతుగా నిర్మల్ జిల్లాలో ప్రచారం చేయడం జరుగుతుందని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు దమ్మ మహేష్ తెలిపారు.

## బాసర త్రిబుల్ ఐటీ లో విద్యార్థుల ఆత్మహత్యలపై సి బి సి ఐ డి చే ఇంక్వైరీ జరపాలి.

### టీజీవిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొట్టూరి ప్రవీణ్ కుమార్.

నిర్మల్ ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి )
బాసర త్రిబుల్ ఐటీలో జరుగుతున్న ఆత్మహత్యలకు కారణమైన యాజమాన్యాన్ని వెంటనే విధుల నుంచి తొలగించాలని టీజీవీపి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ



కొట్టూరి ప్రవీణ్ కుమార్ మరియు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆత్మహత్యలు అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల తీరక ముందే బాసర త్రిబుల్ ఐటీ లో ఆత్మహత్యలు జరుగుతా ఉన్నాయి గతంలో సీఎం బాసర త్రిబుల్ ఐటీ సందర్శించడానికి వెళ్ళినప్పుడు విద్యార్థుల సమస్యలు సీఎం కి తెలియదా అని వారన్నారు ఇకనైనా సీఎం బాసర త్రిబుల్ ఐటీ పై దృష్టి పెట్టి అరవింద్ కుటుంబానికి అన్ని విధాలుగా న్యాయం చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ పట్టణ కన్వీనర్ సాయి జనరల్ సెక్రెటరీ చరణ్ తదితర టీజీవీబీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు ఘన స్వాగతం

నేరడిగొండ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి ): టీఆర్ఎస్ పార్లమెంటరీ స్థాయి తొలి సన్నాహాక సమావేశాలకు టిఆర్ఎస్ పార్టీ బూతు స్థాయి కమిటీల సమావేశానికి మొదటిసారి హైదరాబాద్ నుంచి అదిలాబాద్ కి రహదారి మార్గాన మొత్తం



గులాబీమయంగా మారింది, మండలంలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద బోత్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులు గజమాలతో ఘన స్వాగతం పలికి వేలాది మంది కార్యకర్తలతో డీజే చప్పులతో లోక్సభ ఎన్నికలకు సమాయత్తమైన అదిలాబాద్ వేదికకు వెళ్లడం జరిగింది, అదిలాబాద్ పార్లమెంట్ టిఆర్ఎస్ విజయం సాధించేందుకు టీఆర్ఎస్ కేటీఆర్ కు అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. దారి పొడవునా పార్టీశ్రేణులు నీరాజనాలు పలికారు. బాణసంచా కాల్చుతూ, డప్పులు కొడుతూ తమ అభిమానం చాటుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో రవికుమార్.

కేసముద్రం ,ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి): మండలంలోని తాళ్ళ పూసపల్లి గ్రామంలోని జడ్పి హెచ్ పాఠశాలను ఎంపిడివో బానోత్ రవి కుమార్ సందర్శించారు. ఈ మేరకు మన ఊరు-మన బడి పథకం ద్వారా నిర్మించిన



డైనింగ్ హాలుకు సంబంధించిన గ్రీల్స్ ఏర్పాటు చేయలేదని స్కూల్ హెచ్ ఎం స్పెషల్ ఆఫీసర్ కోట కనకయ్యనీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో రవికుమార్ ఎంపీ ఎలక్షన్ సంబంధించిన పోలింగ్ బూతులను తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే మధ్యాహ్నం భోజనం వన్డే హెల్పర్లు ఉండేటప్పుడు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థిని విద్యార్థులకు రుచికర భోజనం అందించాలని పలు సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోలా దుర్గయ్య, పిఈ టి నజీరుద్దీన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలింపు

**-అడుగంటుతున్న భూగర్భ జలాలు**
**-పట్టించుకోని సంబంధిత అధికారులు**

మరిపెడ,ఏప్రిల్16(ప్రజా జ్యోతి): మరిపెడ మండలం భూక్యతండ గ్రామపంచాయతీ పరిధిలోని తేజవత్ తండా సమీపంలోని ఆకేరు వాగు డంపింగ్ నుంచి కొందరు వ్యక్తులు నిత్యం పదుల సంఖ్యలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. చుట్టూర గ్రామాలైన వీరారం విస్సంపల్లి, ఉల్లేపల్లి, మరిపెడ బంగ్లా, ఎల్లంపేట తదితర గ్రామాలతో పాటు గిరిజన తండాలకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఒక్కో



ట్రిప్పుకు రూ. 5000 వేల చొప్పున తీసుకుంటూ రెండు ట్రాక్టర్ల ద్వారా నిత్యం ఇసుకను తరలిస్తున్నారు. ఇందుకు కొందరు అధికారుల అండతోనే ఈ దందా కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. గత రెండు నెలలుగా ఈ అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు ఆరుకాయలు కొనసాగిస్తూ లక్షల రూపాయలు దండుకున్నట్లు తెలుస్తుంది. ఇసుక తరలించే ట్రాక్టర్లకు రిజిస్ట్రేషన్ నెంబర్ కూడా లేకపోవడంతో వీరి దందాకు అడ్డు అదుపు లేకుండా కొనసాగుతుంది. ఇద్దరు వ్యక్తులు రెండు నెలల నుంచి ఈ దందాకు తెరలేపినట్లుగా పలువురు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వీరి ట్రాక్టర్లు సీజ్ చేయడంతో పాటు వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆకేరు వాగు పరివాహక రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## వంశి చందు రెడ్డిని ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాం

**మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**వనపర్తి జిల్లా ఆత్మకూరు ప్రజా జ్యోతి ఏప్రిల్ 16**

ఆత్మకూరు మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసిన వంశీధర్ రెడ్డి నీ గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే మక్తల్ నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు గత 10 సంవత్సరాల పాలనలో మరి ఏందిరా మోడీ నిరంకుశ పాలన లో ప్రజలు విసికెత్తిపోయారని పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తారని వారు



ధీమా వ్యక్తం చేశారు ఈ 10 సంవత్సరాల్లో మక్తల్ నియోజకవర్గం 30 ఎనక పడిపోయిందని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పార్లమెంటు అభ్యర్థి వంశి చందర్ రెడ్డి రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు నాగరాజ్ గౌడ్ జలంధర్ రెడ్డి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తులసి రాజ్ మాజీ సర్పంచ్ గంగాధర్ గౌడు ఆత్మకూరు మండల నాయకులు పరమే జూరాల నరసింహ మధు తోపాటుతదితరులు పాల్గొన్నారూ

## ఎండ తీవ్రతతో వ్యక్తి మృతి

కేసముద్రం ,ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి): కేసముద్రం మండలంలోని కల్వల గ్రామానికి చెందిన కుదురుపాక అబ్బయ్య( 70) రోజు వారి పనిలో భాగంగా మంగళవారం తన వ్యవసాయ క్షేత్రంలో వరి గడ్డి కొస్తున్నాడు.ఎండ తీవ్రత కారణంగా స్పృహ



కోల్పోయాడు.అతను ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా ఎండ తీవ్రంగా ఉండడం వలన తన శరీరంపై పొక్కులు పొక్కి పగిలాయి. అనంతరం కుటుంబ సభ్యులు 108 కి సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకున్నారు .108 సిబ్బంది అతన్ని పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు.

## పేద విలేఖరికి పెద్ద కష్టం దాతల సహాయం కోసం ఎదురు చూపు

కేసముద్రం, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి): మండలం లోని కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన గాజుల రవి ఓ పత్రికలో విలేఖరిగా కొనసాగుతున్నారు.ఈ క్రమంలో ఆయన భార్యకు పుడ్ పాయిజన్ సంబంధించిన సమస్య వచ్చింది. దీంతో ఆమెకు శస్త్రచికిత్స చేయించారు.మహబూబాబాద్ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స చేసిన తదనంతరం పరిస్థితి విషమించిందని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం లేదా వరంగల్ తీసుకెళ్లాలని సూచించారు.వెంటనే వైద్యుల సూచనల మేరకు అదేరోజు రాత్రి ఖమ్మం సౌభాగ్య హాస్పిటల్ లో అడ్మిట్ చేయించారు.అయిన కూడా అక్కడి వైద్యానికి ఆమె రెస్పాండ్ కాలే పరిస్థితి చేజారి పోతుంది వెంటనే హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి



తరలించండీ అని అక్కడి వైద్యులు తెలిపారు.వెంటనే హుటాహుటిన రవి హైదరాబాద్ నిమ్స్ కు చేరారు.రవి కుటుంబం చాలా నిరుపేద కుటుంబం గతంలో అతను గుండె సంబంధిత వ్యాధితో బాధపడి చావు దగ్గరకు వెళ్ళి వచ్చాడు.ఆ సందర్భంలో సుమారు గా మూడు నుంచి నాలుగు లక్షల మేర వైద్యానికి ఖర్చు అయింది.ప్రస్తుతం తన భార్య పరిస్థితి కూడా ఇలానే ఉంది.కావున దాతలు ముందుకు వచ్చి ఆ పేద కుంటుంబానికి ఎంతోకొంత ఆర్థిక సహాయం అందించి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గాజుల రవి.....9052411124 ఈ నెంబర్ గాజుల రవిది ఈ నెంబర్,ఫోన్ పే ద్వారా తమ సహకారాన్ని అందించాలని కోరుతున్నారు.

## కాంగ్రెస్ ఎన్నికల సమన్వయ కమిటీలు

**నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సభ్యుడు గా గార్ల మండలం నుండి గార్ల పిఏసిఎస్ ఛైర్మెన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్**

గార్ల,ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) మహబూబాబాద్ పార్లమెంటరీ జిల్లా,అసెంబ్లీ నియోజకవర్గాలకు పార్టీ సమన్వయ కమిటీలను నియమించినట్లు ఇల్లందు నియోజక వర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. ఈ కమిటీలు మే 13న లోకసభ ఎన్నికలు ముగిసేంత వరకు పనిచేస్తాయన్నారు. గార్ల మండలం నుండి మహబూబాబాద్ పార్లమెంటరీ ఇల్లందు అసెంబ్లీ కి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు గా నియమించింది.పార్లమెంట్ ఎన్నికలు రానున్న తరుణంలో కమిటీల నియామకం చేపట్టింది.కాంగ్రెస్ పార్టీ లో ఉన్నట్టు వంటి ప్రముఖ నాయకులను నియమించింది.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తక్షణమే అమల్లోకి వచ్చేలా ఇల్లందు



అసెంబ్లీ నియోజకవర్గ మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయ కమిటీలు గా మీరు నియమించింది. ప్రెస్ నోటు ను విడుదల చేసింది. నియోజకవర్గ స్థాయి సమన్వయ సభ్యుడు గా గార్ల మండలం నుండి గార్ల పిఏసిఎస్ ఛైర్మెన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ ను నియమించటం జరిగింది. గార్ల మండల సమన్వయ కమిటీ సభ్యులు గా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి నీ నియమించారు. గోపాలపురం గ్రామపంచాయతీ నుండి గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు ను మండల సమన్వయ కమిటీ సభ్యులు గా, మర్రిగూడెం నుండి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయినీ సమన్వయ కమిటీ సభ్యులు, బాలాజీ తండా గ్రామపంచాయతీ నుండి బట్టు నాగరాజు సమన్వయ కమిటీ సభ్యులు , పెద్ద కిష్ట పురం గ్రామపంచాయితీ నుండి సమన్వయ కమిటీ సభ్యుడు గా బాపనపల్లి సుందర్ నీ సమన్వయ కమిటీలను నియమించినట్లు పేర్కొన్నారు.

## అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఏప్రిల్ 18 నోటిఫికేషన్ తేది నుండి దరఖాస్తు చేసుకోవచ్చు

**-జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్**

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి): నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఏప్రిల్ 18 నోటిఫికేషన్ తేది నుండి దరఖాస్తు చేసుకోవచ్చని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ సూచించారు.మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి అభ్యర్థుల నోటిఫికేషన్ ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఏప్రిల్ 18 న నాగర్ కర్నూలు రిటర్నింగ్ అధికారి ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందనీ,వనపర్తి జిల్లా నాగర్ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గంలో ఉన్నందున నామినేషన్ లు నాగర్ కర్నూలు జిల్లాలో రిటర్నింగ్ అధికారికి సమర్పించాల్సి ఉంటుందన్నారు.ఏప్రిల్ 25 వరకు నామినేషన్ ప్రక్రియ ఉంటుందని నామినేషన్ వేయదలచిన అభ్యర్థులు నేరుగా రిటర్నింగ్ అధికారికి గాని లేదా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఆన్లైన్ లో దరజిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవారా□స్తు చేసుకునేవారు హార్డ్ కాపీలను రిటర్నింగ్ అధికారికి సమర్పించాల్సి ఉంటుందన్నారు.అఫిడవిట్ నింపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎన్నికల ప్రచారం నిర్వహించుకునేందుకు అభర్తులందరికి సమాన అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.ప్రచార అనుమతులు సహాయ రిటర్నింగ్ అధికారి నుండి పొందవచ్చని తెలిపారు.ఎన్నికల నిర్వహణకు ఇప్పటికే పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని,ఈ .వి.యం ల మొదటి విడత ర్యాండ మైజేశన్ సైతం పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు.జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమవంతు సహకారం అందించాలని ప్రజాప్రతినిధులను కోరారు.వనపర్తి జిల్లా సహాయ రిటర్నింగ్ అధికారి యం. నగేష్, ఆర్డీవో పద్మావతి,రాజకీయ పార్టీల ప్రతినిధులు ఐ.ఎన్.సి నుండి వెనాచారి,త్రినాథ్, బి.జే.పి



నుండి వేంకటేశ్వర రెడ్డి, కుమార స్వామి, బి.ఆర్.ఎస్ నుండి సయ్యద్ జమిల్ , సిపిఎం పరమేశ్వరా చారి,యం.ఐ.యం నుండి రహీం, ఎన్నికల సెక్షన్ నుండి కిషన్ నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ కు మద్దతుగా పెద్దగూడెంలో పురుషోత్తం రెడ్డి ఇంటింటి ప్రచారం

వనపర్తి టౌన్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి): కేంద్రంలో మోడీ సర్కారు మరోసారి రావాలని దానికి గ్రామస్తులు గ్రామ పెద్దలు పెద్ద మొత్తంలో బిజెపి పార్టీ కి కమలం గుర్తుకు ఓటేయాలని, పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి సీనియర్ నాయకులు, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి ప్రచారంలో అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా లోనీ పెద్దగూడెం గ్రామంలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు మద్దతుగా మండల కోశాధికారి రాజేష్ అధ్యక్షతన సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం రెడ్డి ప్రజలతో మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పని జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించి ఉపాధి



హామీ కూలీలకు రావలసిన వేతనాలు త్వరగా చేరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పని స్థలంలో ఎండాకాలం దృష్ట్యా కూలీలకు వడదెబ్బకు గురి కాకుండా టెంట్ల ఏర్పాట్లు, మంచినీటి వసతి సౌకర్యాలు పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యనే కూలీల రోజువారి వేతనం రూ 320/- రూకు పెంచినందుకు గ్రామీణ నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతుందని గత కాంగ్రెస్ ప్రభుత్వాల కన్నా ఉపాధి హామీ పథకానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హయాంలోనే పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా పేరుపొందిన నరేంద్ర మోడీని మూడవ పర్యాయం ప్రధానమంత్రిగా గెలిపించుకునే బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు సంద వెంకటేష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో డబ్బులు అందేవిధంగా చర్యలు తీసుకోవాలి

**-మిల్లుల నుంచి రావాల్సిన సి.యం.ఆర్ బియ్యం సకాలంలో అందించే విధంగా చూడాలి**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి): వరి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపు ఆన్లైన్ లో వివరాలు అప్లోడ్ చేసి రైతులకు సకాలంలో డబ్బులు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశించిన 242 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నింటినీ పూర్తి స్థాయిలో ప్రారంభించాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని,ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత 24 గంటల్లోపు ట్యాబ్ ఎంట్రీ పూర్తి




చేయాలని ఆదేశించారు.రైతులు పంట అమ్మిన 48 గంటల్లో రైతులకు నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు ఎప్పటికప్పుడు వివరాలు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు.జిల్లాలోని మిల్లుల నుంచి రావాల్సిన సి.యం.ఆర్ బియ్యం సకాలంలో అందించే విధంగా ఉప తహసిల్దార్ లు పర్యవేక్షణ చేయాలని సూచించారు.గత మూడు సీజన్లకు సంబంధించి మిల్లర్లు కార్పొరేషన్ కు అందించాల్సిన 18వేల మెట్రిక్ టన్నుల పెండింగ్ ధాన్యాన్ని ఏప్రిల్ 30వ తేదీ లోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గతంలో నాణ్యత లేని బియ్యం ఇచ్చిన మిల్లర్లకు నోటీసులు పంపి ధాన్యాన్ని వెనక్కి పంపామని,బదులుగా వారి నుంచి నాణ్యమైన ధాన్యం తిరిగి సేకరించాలని ఆదేశించారు.సమావేశంలో డీ.ఎస్.వో శ్రీనివాసులు,డీఎం ప్రవీణ్,మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, డీఆర్డీవో పీడీ, డీటీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో మూగజీవులకు నీటి తోట్లు ఏర్పాటు

**మునిపాలిటీ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి**

మహబూబాబాద్ జిల్లాప్రతినిధి ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి ): మహబూబాబాద్ పట్టణంలోని మూగ జీవాల దాహార్తి



తీర్చడం కొరకు మున్సిపాలిటీ చైర్మన్ ఆధ్వర్యంలో పట్టణంలో 14 చోట్ల నీటి తొట్టెలు ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ డా. పాల్వాయి రాంమోహన్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగా ఈరోజు నీటి తొట్టెలను చైర్మన్ పరిశీలించారు.

## దుర్గమ్మ గుడికి భారీ విరాళం

కేసముద్రం, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి): కేసముద్రం మండలం బేరువాడ గ్రామంలో బంజారా కులస్థుల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న దుర్గమ్మ గుడికి 2 లక్షల



116/-రూపాయల భారీ విరాళంను కేసముద్రం మాజీ జడ్పీటీసీ బండారు పద్మ-వెంకన్న మంగళ వారం దుర్గమ్మ గుడి వద్ద నిర్వహించిన పాస్పు, కుంకుమ పూజలకు హాజరై దుర్గమ్మ తల్లి కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు ,కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

**-మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**
**హామీలను విస్మరించిన కాంగ్రెస్ ను ఓడించాలి**

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి): కేసీఆర్ హాయంలో ప్రారంభమైన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, బీడు భూములకు సాగునీరు అందిస్తామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురంలోని పద్మశాలి భవన్ లో జరిగిన పార్టీ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై



మాట్లాడారు.వనపర్తి జిల్లాను సస్యశ్యామలం చేసే గణప సముద్రం,బుద్దారం రిజర్వాయర్లను ప్రారంభించిన ఘనత కేసిఆర్ దేనన్నారు.ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదన్నారు.ప్రాజెక్టు పనులు తక్షణమే పూర్తి చేసి, వచ్చే సీజన్ లో సాగునీరు అందించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు.ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించిందని అన్నారు. హామీలను విస్మరించిన కాంగ్రెస్ ను ఓడించాలి:ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని నాగర్ కర్నూలు పార్లమెంట్ భారాస అభ్యర్థి.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ విమర్శించారు.రాష్ట్రంలో కరువు వచ్చి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వ స్పందించడం లేదన్నారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ,రైతుబంధు,కళ్యాణ లక్ష్మి కింద ఆడ బిడ్డలకు తులం బంగారం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.స్థానికేతరు డైన కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి.మల్లు రవి గతంలోఎంపీ,ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించి ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని డిమాండ్ చేశారు.భారాస ఎంపీగా



గెలిచి,కుమారుడు ఎంపీ టికెట్ కోసం పార్టీ మారిన పోతుగంటి రాములు వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారన్నారు.ఎంపి రాములు ఐదేళ్లలో పార్లమెంటులో అడిగిన ప్రశ్నలు కేవలం ఆరు మాత్రమేనన్నారు.ఆయన కుమారుడిని ఈ ప్రాంతం ఎంపీగా గెలిపిస్తే ఏం అభివృద్ధి చేయగలరని ప్రశ్నించారు.అధికార పార్టీ నేతలు భారాస నాయకులను ఎన్ని ప్రలోభాలు పెట్టినా,బెదిరింపులకు పాల్పడినా రానున్న లోక్ సభ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇంఛార్జి అభిలాష్ రావు,సీనియర్ నాయకులు ప్రత్యూష, స్థానిక ఎంపీపీ కృష్ణ నాయక్, జెడ్పిటిసి సామ్య నాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్.లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ గుడికి భారీ విరాళం



**కేసముద్రం, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి):** కేసముద్రం మండలం బేరువాడ గ్రామంలో బంజారా కులస్థుల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న దుర్గమ్మ గుడికి 2 లక్షల 116/-రూపాయల భారీ విరాళంను కేసముద్రం మాజీ జడ్పీటీసీ బండారు పద్మ-వెంకన్న మంగళ వారం దుర్గమ్మ గుడి వద్ద నిర్వహించిన పాస్పు, కుంకుమ పూజలకు హాజరై దుర్గమ్మ తల్లి కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు ,కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎన్నికల సమన్వయ కమిటీలు

* నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సభ్యుడు గా గార్ల మండలం నుండి గార్ల పిఏసిఎస్ చైర్మెన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్

**గార్ల,ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** మహబూబాబాద్ పార్లమెంటరీ జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాలకు పార్టీ సమన్వయ కమిటీలను నియమించినట్లు ఇల్లందు నియోజక వర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. ఈ కమిటీలు మే 13న లోకసభ ఎన్నికలు ముగిసేంత వరకు పనిచేస్తాయన్నారు.గార్ల మండలం నుండి మహబూబాబాద్ పార్లమెంటరీ ఇల్లందు అసెంబ్లీ కి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు గా నియమించింది.పార్లమెంట్ ఎన్నికలు రానున్న తరుణంలో కమిటీల నియామకం చేపట్టింది.కాంగ్రెస్ పార్టీ లో ఉన్నట్టు వంటి ప్రముఖ నాయకులను నియమించింది.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తక్షణమే అమల్లోకి వచ్చేలా ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయ కమిటీలు గా మీరు నియమించింది. ప్రెస్ నోటు ను విడుదల చేసింది.నియోజకవర్గ స్థాయి సమన్వయ సభ్యుడు గా గార్ల మండలం నుండి గార్ల పిఏసిఎస్ చైర్మెన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ ను నియమించటం జరిగింది.గార్ల మండల సమన్వయ కమిటీ సభ్యులు గా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి నీ నియమించా రు.గోపాలపురం గ్రామపంచాయతీ నుండి గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు ను మండల సమన్వయ కమిటీ సభ్యులు గా, మర్రిగూడెం నుండి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయినీ సమన్వయ కమిటీ సభ్యులు, బాలాజీ తండా గ్రామపంచాయతీ నుండి బట్టు నాగ రాజు సమన్వయ కమిటీ సభ్యులు , పెద్ద కిష్ట పురం గ్రామపంచాయితీ నుండి సమన్వయ కమిటీ సభ్యుడు గా బాపనపల్లి సుందర్ నీ సమన్వయ కమిటీలను నియమించినట్లు పేర్కొన్నారు.

## వేసవి కాలంలో మూగజీవులకు నీటి తోట్లు ఏర్పాటు

* మునిపాలిటీ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



**మహబూబాబాద్ జిల్లాప్రతినిధి ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ పట్టణంలోని మూగ జీవాల దాహార్తి తీర్చడం కొరకు మున్సిపాలిటీ చైర్మన్ ఆధ్వర్యంలో పట్టణంలో 14 చోట్ల నీటి తొట్టెలు ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ డా. పాల్వాయి రాంమోహన్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగా ఈరోజు నీటి తొట్టెలను చైర్మన్ పరిశీలించారు.

## పేద విలేఖరికి పెద్ద కష్టం...దాతల సహాయం కోసం ఎదురు చూపు...



**కేసముద్రం, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి):** మండలం లోని కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన గాజుల రవి ఓ పత్రికలో విలేఖరిగా కొన సాగుతున్నారు.ఈ క్రమంలో ఆయన భార్యకు ఫుడ్ పాయిజన్ సం బంధించిన సమస్య వచ్చింది. దీంతో ఆమెకు శస్త్రచికిత్స చేయించారు.మహబూబాబాద్ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స చేసిన తదనంతరం పరిస్థితి విషమించిందని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం లేదా వరంగల్ తీసుకెళ్లాలని సూచించారు.వెంటనే వైద్యుల సూచనల మేరకు అదేరోజు రాత్రి ఖమ్మం సౌభాగ్య హాస్పిటల్ లో అడ్మిట్ చేయించారు.అయిన కూడా అక్కడి వైద్యానికి ఆమె రెస్పాండ్ కాలే పరిస్థితి చేజారి పోతుంది వెంటనే హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరళించండి అని అక్కడి వైద్యులు తెలిపారు.వెంటనే హుటాహుటిన రవి హైదరాబాద్ నిమ్స్ కు చేరారు.రవి కుటుంబం చాలా నిరుపేద కుటుంబం గతంలో అతను గుండె సంబంధిత వ్యాధితో బాధపడి చావు దగ్గరకు వెళ్ళి వచ్చాడు.ఆ సందర్భంలో సుమారు గా మూడు నుంచి నాలుగు లక్షల మేర వైద్యానికి ఖర్చు అయింది.ప్రస్తుతం తన భార్య పరిస్థితి కూడా ఇలానే ఉంది.కావున దాతలు ముందుకు వచ్చి ఆ పేద కుంటుంబానికి ఎంతోకొంత ఆర్థిక సహాయం అందించి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గాజుల రవి.....905 2411124 ఈ నెంబర్ గాజుల రవిది ఈ నెంబర్,ఫోన్ పే ద్వారా తమ సహకారాన్ని అందించాలని కోరుతున్నారు.

## కొమ్మలలో ఘనంగా అంగన్వాడి స్కూల్ డే

**రఘునాథపల్లి, ఏప్రిల్ 16( ప్రజాజ్యోతి):** మంగళవారం కొమ్మాల గ్రామంలో ఘనంగా అంగన్వాడి స్కూల్ డే కార్యక్రమాన్ని అంగన్వాడి సెంటర్ పరిధిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్టర్ సూపర్వైజర్ సరస్వతి హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యను అభ్యసించడం జరుగుతుంది అని తెలిపారు. చిన్నారులతో అంగన్వాడి కార్యక్రమాల ప్రదర్శన చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లులు, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ మరియు ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

* అన్ని ఏర్పాట్లు పూర్తిగా చేపట్టాలి
* సెల్ ఫోన్ లను అనుమతించ వద్దు
* నిబంధనలు కచ్చితంగా పాటించాలి
* అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ఈ నెల 25 నుండి మే 2వ తేది వరకు జరుగనున్న ఓపెన్ స్కూల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని అదనపు కలెక్టర్(రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జీ నిర్వహించారు.ఈ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లను ఎట్టి పరిస్థితిల్లోనూ అనుమతించ వద్దని పేర్కొన్నారు.పరీక్ష రాసే వారితో పాటు ఇన్విజిలేటర్లు సెల్ ఫోన్లు తీసుకెళ్లకుండా చూడాలని అన్నారు.నిబంధనలను అందరూ పాటించాలని పేర్కొన్నారు. పోలీసులు పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ఓపెన్ స్కూల్ (ఎస్సెస్సీ)కు సంబంధించిన పరీక్ష కేంద్రాలు ములుగు జిల్లాలో మూడు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ మూడు కేంద్రాల్లో 526మంది పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు.అదేవిధంగా ఇంటర్ కు సంబంధించిన పరీక్ష కేంద్రాలు ములుగు జిల్లా మూడు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇందులో 602 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని చెప్పారు.పరీక్షలు సజావుగా జరిగేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.విద్యార్థులకు బస్సుల సౌకర్యం కల్పించాలని,దీంతో పాటు విద్యుత్ కు అంతరాయం కలుగకుండా ప్రత్యేకచర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.అదేవిధంగా ఎండాకాలం నేపథ్యంలో వైద్య సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లు,మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు.సిసి కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా సాగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాలు తీసుకెళ్లే సమయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి,జిల్లా కో ఆర్డినేటర్ డిఇఓ పాణిని , ట్రాన్స్ కో డివిజనల్ ఇంజనీర్ పి.నాగేశ్వరరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పి.వెంకటేశ్వర్లు,టి ఓఎస్ఎస్ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ శంకర్ రావు, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణ అధికారి అప్పని జయదేవ్,ఆర్ఎస్ఐ కనకయ్య,డిపో మేనేజర్ శంకర్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోమాస సచిన్ జన్మదిన వేడుకలు నిర్వహించిన నాయకులు



**మహాముత్తారం,ఏప్రిల్ 16. ప్రజాజ్యోతి:** నేతకానీ జాతీయా యువజన అధ్యక్షులు గోమాస సచిన్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో మంగళవారం పిలుమారి రమణాకర్ ట్రాక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గిరిజన సంఘ జిల్లా అధ్యక్షులు ఆలోత్ రూబీన్ నాయక్ మరియు నేతకానీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి తాటిపల్లి రాజబాబుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూబహుజన వాదిగా అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తూ ఐటి మంత్రి శ్రీధర్ బాబు అడుగు జాడల్లో నడుస్తూ పేద ప్రజలకు ఏకష్టం వచ్చిన ముందుండి పరిస్కారిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘ నాయకులు పాల్గొని సచిన్ గోమాస మంచి నాయకునిగా ఎదిగి ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని సచిన్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాక్షించారు.ఈకార్యక్రమంలో వివిధ కుల సంఘ సీనియర్ నాయకులు యువనాయకులు పాల్గొని సచినుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గోరు కొత్తపల్లి మండల బిజెపి నూతన అధ్యక్షుడిగా సూరి

గిరి రాజేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు



**రేగొండ ప్రజా జ్యోతి ఏప్రిల్ 16 :** గోరు కొత్తపల్లి మండల బిజెపి నూతన అధ్యక్షుడిగా సూరిగిరి రాజేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎదునూతల నిశీధర్ రెడ్డి మరియు రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌళి గౌడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నెపల్లి పాపన్న గారు రేగొండ ఉమ్మడి మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి మరియు జిల్లా కార్యదర్శి సుంకరి మనోహర్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు సయ్యద్ గాలి ఫ్, బీజేవైఎం మండల అధ్యక్షులు దయ్యాల కిరణ్, మాచ పాక సతీష్ తిరుపతిరెడ్డి మోహనరావు, బాబురావు, అనిల్ ,నరేష్, కమలాకర్, రమేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎదునూతుల నిషిదర్ రెడ్డి మరియు రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌలి గౌడ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నెపెల్లి పాపాన్న గారు మరియు రేగొండ ఉమ్మడి మండల అధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి గారు మరియు జిల్లా కార్యదర్శి సుంకరి మనోహర్, సూదటి వె ను రావు బీజేవైఎమ్ రాష్ట్ర నాయకులు సయ్యద్ గాలిఫ్, BJYM మండల అధ్యక్షులు దయ్యాల కిరణ్ , మాచపాక సతీష్,తిరుపతి రెడ్డి, మోహనరావు, బాబూరావు, అనిల్, నరేష్, కమలాకర్,రమేష్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## దామెర గ్రామంలో సఖి అవగాహనా కార్యక్రమము




**ఎల్కతుర్తి, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో సఖి అవగాహన కార్యక్రమం సిసి శ్రీనివాస్, వివో విమల ఆధ్వర్యంలో నిర్వహించారు. సఖి కార్యక్రమం యొక్క ఉద్దేశాలు ప్రజలకు తెలిపారు. కేసు వర్కర్ హరిత, సోషల్ కౌన్సిలర్ విజయలక్ష్మిలు పాల్గొని సఖి సెంటర్ అందిస్తున్న సేవలను వివరించారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ సహాయం, వైద్య సహాయం, పోలీస్ సహాయం, తాత్కాలిక వసతి, న్యాయ సహాయం ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన ఉండాలని తెలిపారు. హింస, లైంగిక వేధింపులు, పనిచేసేచోట వేధింపులు, అత్యాచారాలు లాంటి విషయాలలో రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని వివరించారు. సఖి సెంటర్ సిబ్బంది 24 గంటలు పని చేస్తారని సమస్య ఉన్నప్పుడు 181 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అదేవిధంగ 0870245 2112 అనే నెంబర్ కి కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అందించ బడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ శ్రీనివాస్, ఎస్ ఎస్ జి గ్రూప్ మెంబర్స్, వివో లు తదితరులు పాల్గొన్నారు.

## సుధీర్ కుమార్‌ను అధిక మెజారిటీతో గెలిపించండి

* మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**దేవరుప్పుల, ఏప్రిల్ 16, (ప్రజాజ్యోతి):** మండల కేంద్రం లోని తిరుమల గార్డెన్ లో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ నాయకులు మంగళవారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వరంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వరంగల్ జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. ఉద్యమ నాయకుడు డాక్టర్ సుధీర్ కుమార్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రాజకీయ జీవితంలో కడియం లాంటి మోసకారిని నేను ఎక్కడ చూడలేదని, నాలుగు సార్లు ఓడిపోయిన కడియం ఒక్కసారి ఓడిపోయిన నన్ను విమర్శించడం సిగ్గు చేటని, కెసిఆర్ కు ద్రోహం చేశాడని, కేసీఆర్ నీకు అన్ని విధాలా పదవులు ఇచ్చి, నీ బిడ్డకు ఎంపి టికెట్ ఇస్తే కేసీఆర్ కు, బిఆర్ఎస్ పార్టికి మోసం చేశావని ఎంపి ఎన్నికల్లో కడియం పై పగ ఉందని, కాంగ్రెస్ పై మోసం ఉందని అందువల్లే ప్రజలు కడియంకు బుద్ది చెప్పి బిఆర్ఎస్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తారని కేసీఆర్ వచ్చాకే భూముల రెట్లు పెరిగాయని ఇప్పుడు కాంగ్రెస్ వచ్చాకే రోజు రోజుకు తగ్గిపోయాయని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాన్ని ప్రజలు గమనిస్తున్నారని, ఎందుకు గెలిపించామో అని తలలు పట్టుకుంటున్నారని,కాంగ్రెస్ పార్టీ చెప్పే మాటలు నమ్మి కొందరు పార్టీలు మారుతున్నారని, పోయిన వాళ్ళను మళ్ళీ చేర్చుకునే ప్రసక్తే లేదని ఉన్న కార్యకర్తలను కాపడుకుంటానని అన్నారు. అనంతరం డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. సాధ్యంకాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ గెలిచిందని, కానీ ఇప్పటి వరకు నెరవేర్చక పోవడంతో ఇప్పుడు కేసీఆర్ ను ప్రజలు గుర్తుచేసుకుంటున్నారని, గెలిచిన వెంటనే రైతులకు రుణమాఫీ అని ఇంతవరకు చేయకపోగా ఆగస్టులో ఇస్తానని రేవంత్ చెబుతున్నారని, ఒకప్పుడు వానెప్పుడొస్తుందా అని రైతులు మబ్బుల వైపు చూసేదని, కానీ ఇప్పుడు నీళ్ళు వస్తలేవంటే ప్రజలంతా కేసీఆర్ వైపు చూస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, ఎంపిపి బస్వ సావిత్రి మల్లేశం, చింత రవి, ధరావత్ రాంసింగ్, కోతి ప్రవీణ్, అనంతోజు కృష్ణమూర్తి, ఏల సోమ సుందర్, జోగు సోమనరసయ్య, ఈదునూరి నర్సింహా రెడ్డి, తోటకూరి కిష్టయ్య, సుడిగెల హనుమంతు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్ వచ్చింది, అయిన పెన్షన్ రావటం లేదు




**దేవరుప్పుల ఏప్రిల్ 16, (ప్రజాజ్యోతి):** మండలంలోని ధరావత్ తండా గ్రామానికి చెందిన ధరావత్ రవి అనే వ్యక్తికి జనవరి 24న సదరం సర్టిఫికెట్ జారీ అయ్యింది. అయినా ఇప్పటి వరకు పెన్షన్ మంజూరు కావడం లేదు అని బాదుతుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో, కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగిన ఫలితం లేదు అని, ఆ సైట్ ప్రభుత్వం లాగిన్ ఇవ్వలేదు అని, సైట్ రావటం లేదు అని చెప్పూ.. అధికారులు కాలయాపన చేస్తున్నారు అని బాధితుడు ఆరోపించారు.గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా చేస్తుంది అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని వికలాంగులకు న్యాయం చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జనగామ జిల్లా అధ్యక్షులు ధరావత్ స్వామి నాయక్ డిమాండ్ చేశారు.

## ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా బెజగం అశోక్



**దేవరుప్పుల, మంగళవారం ఏప్రిల్ 16, (ప్రజాజ్యోతి):-**జనగామ జిల్లా ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామానికి చెందిన బెజగం అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా ఫార్మసిస్ట్ చట్టాల అమలుకు, రిజిస్టర్ ఫార్మసిస్టుల హక్కుల సంరక్షణకు, వారి ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షు లు బత్తిని సత్యానారాయణ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నీటి పొదుపు పై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం ర్యాలీ




**కొడకండ్ల / జనగామ, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) :** నీటి పొదుపు పై మంగళవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, అవసరానికి మించి నీటిని వాడుకోరాదని, నేటి వృధాను అరికట్టాలని, నీటిని కాలుష్యం కాకుండా కాపాడుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామంలో వాడ వాడ నా తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగ శేషాద్రి సూరి, ఆర్ డబ్ల్యూ ఎస్ డీఈ సంధ్యా రాణి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ.ఈ భవాని, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, వివో ఏలు, వాటర్ మెన్‌లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో రవికుమార్



**కేసముద్రం ,ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** మండలంలోని తాళ్ళ పూసపల్లి గ్రామంలోని జడ్పి హెచ్ పాఠశాలను ఎంపిడివో బానోత్ రవి కుమార్ సందర్శించారు. ఈ మేరకు మన ఊరు-మన బడి పథకం ద్వారా నిర్మించిన డైనింగ్ హాలుకు సంబంధించిన గ్రీల్స్ ఏర్పాటు చేయలేదని స్కూల్ హెచ్ ఎం స్పెషల్ ఆఫీసర్ కోట కనకయ్యనీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో రవికుమార్ ఎంపీ ఎలక్షన్ సంబంధించిన పోలింగ్ బూతులను తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే మధ్యాహ్నం భోజనం వన్డే హెల్పర్లు ఉండేటప్పుడు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థిని విద్యార్థులకు రుచికర భోజనం అందించాలని పలు సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోలా దుర్గయ్య, పిఈ టి నజీరుద్దీన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మహాముత్తారం,ఏప్రిల్ 16. ప్రజాజ్యోతి:** మండలంలోని యత్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి బండి రాజు అనారోగ్యంతో మృతి చెందాడు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అతని పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ లింగమల్ల శారద దుర్గయ్య, ఎంపీపీ రత్నం సుభద్రా సడవలి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు యత్నారం మాజీ సర్పంచ్ చీడెం సుగుణ, రామోజీ, సీనియర్ నాయకులు కమ్మరి రాజన్న, యూత్ నాయకులు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామనవమి శుభాకాంక్షల

### దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

కొండమల్లేపల్లి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి: శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కొండ మల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ నవమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. శ్రీరాముడు కష్టాల్లో మనో నిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి విజయం సాధించారు అని.. శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు నడవాలన్నారు. నూతన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని వేడుకగా జరుపుకోవాలని ప్రజలందరు ఆనందోత్సాహాల మధ్య సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లా ఉపాధ్యక్షులుగా పులుసు వెంకన్న.

నాగారం ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి. తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన పులుసు వెంకన్న గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ సదానందం తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన వెంకన్న మాట్లాడుతూ గౌడ సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించే ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

నాంపల్లి, ఏప్రిల్,16(ప్రజా జ్యోతి): యాసంగిలో వరి ధాన్యం రైతులు కొనుగోలు కేంద్రాల్లో పంట అమ్ముకొని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళవారము నాంపల్లి మండలం కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఆయన



మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని ఆరబెట్టుకొని తేమ శాతం చూసుకొని ఎటువంటి తాలు, మట్టి పెళ్ళలు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని రైతులకు తెలిపారు. మధ్య దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సాయి కుమార్, అనూష ,సెంటర్ ఇన్ ఛార్జ్ మరియు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## లావుడి తండా రేషన్ షాపులో సివిల్ సప్లై అధికారుల తనిఖీలు

మిర్యాలగూడ, ఏప్రిల్ 16, ( ప్రజా జ్యోతి ): రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించినా , వ్యాపారం చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దార్ జావీద్ హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడ మండలంలోని లావూడి తండాలో రేషన్ షాప్ (2342027 )ను ఆకస్మికంగా సందర్శించి బియ్యం నిల్వలను పరిశీలించారు. ఉండవలసిన బియ్యంకు అదనంగా 12.01 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. దీంతో డీలర్ చిలువేరు వినోదపై 6ఏ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం షాప్ లో ఉన్న నిల్వలను పక్కనే ఉన్న చిల్లాపురం రేషన్ డీలర్ కు అప్పజెప్పినట్లు తెలిపారు. కాగా మండలంలోని లావుడి తండా లో లావూరి శంకర్ అక్రమంగా బియ్యం నిల్వ చేసినట్లు అందిన సమాచారం మేరకు సివిల్ సప్లై ఆర్ఐ సురేందర్ సింగ్ సోమవారం దాడి చేసి 30 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనపరచుకున్న విషయం విధితమే అందలో భాగంగా అక్రమంగా బియ్యం నిల్వ ఉంచిన సంఘటన లో రేషన్ డీలర్ పాత్ర ఉందనే అనుమానంతో రేషన్ షాప్ లో బియ్యం నిల్వలను తనిఖీ చేసినట్లు తెలిపారు. రేషన్ డీలర్లు రేషన్ బియ్యం అక్రమంగా వినియోగదారుల నుండి బియ్యాన్ని కొనుగోలు చేసి నిల్వ ఉంచిన, కార్డు వినియోగదారులు రేషన్ బియ్యాన్ని డీలర్ కు అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని, రేషన్ కార్డును రద్దు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ ఐ సురేందర్ సింగ్ ఉ న్నారు.



# ఖజానా ఖాళీ...!!!

## -గ్రామ పంచాయతీల్లో నిధులు నిల్

## -అభివృద్ధి పనులు చేయలేమంటున్న కార్యదర్శులు

## -సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం




నిడమానూరు,ఏప్రిల్16(ప్రజాజ్యోతి): దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు.. అలాంటి పల్లెసీమలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతోంది.. అని గొప్పగా చెప్పే పాలకులు, అధికారులు గ్రామాలకు నిధుల కేటాయింపులో మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఫలితంగా పల్లెలు త్రాగునీరు, రహదారులు ఇతరత్రా మౌలిక వసతులకు నోచుకోక అభివృద్ధికి ఆమడదూరంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రస్తుతం వేసవి నేపథ్యంలో త్రాగునీటి పైపులైన్ల లీకేజీలకు తోడు గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి పంచాయతీ ఖాతాల్లో నిధులు లేక కార్యదర్శులు దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. పాలకవర్గాల పదవీకాలం ముగిశాక ప్రత్యేకాధికారులను నియమించినా వారిలో చాలామంది గ్రామాల వైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వస్తున్నాయి. నిధుల లేమితో మల్టీపర్పస్ వర్కర్లకు నెలల తరబడి వేతనాలు అందకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. దీంతో పంచాయతీల్లో పాలన అస్తవ్యస్తంగా మారింది. పర్యవేక్షణకే పరిమితం.. గ్రామాల్లో ఏ పని చేయాలన్నా ముఖ్య పాత్ర కార్యదర్శులదే. అయితే పంచాయతీల్లో సమస్యల పరిష్కారానికి అప్పు తెచ్చి ఖర్చు చేయడం తమ వల్ల కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి కావడంతో పైపులైన్ల లీకేజీలు, చేతిపంపుల మరమ్మతులు, ఇతర పనులు చేపట్టడం కష్టంగా ఉందని పేర్కొంటున్నారు. నిధులు లేక పనులు చేయలేని పరిస్థితి ఉండటంతో ప్రజలు నిలదీస్తున్నారని కార్యదర్శులు వాపోతున్నారు. ప్రత్యేకాధికారులు కేవలం పర్యవేక్షణకే పరిమితం అవుతుండగా.. నిధుల లేమిని పట్టించుకోకపోవడంపై కార్యదర్శులు పెదవి విరుస్తున్నారు.

-ఫిబ్రవరి 2 నుంచి..

నల్లగొండ జిల్లాలో 844 గ్రామ పంచాయతీలుండగా ఇందులో నల్లగొండ జిల్లా నిడమానూరు మండలంలో 29 గ్రామపంచాయితీలు ఉన్నాయి. కొన్ని మినహా మిగతా అన్నిచోట్ల నిధుల సమస్య వేధిస్తోంది. సర్పంచ్ల పదవీకాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించకపోగా, ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేకాధికారులను నియమించారు. పరిపాలన, పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించడమే కాక కార్యదర్శితో కలిసి చెక్ పవర్ ఇచ్చారు. కానీ, గ్రామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయిస్తుండగా.. దాదాపు ఏడాది కాలంగా నిధులు రాలేదు. ఎన్నికలకు ముందు కొంత మొత్తం మాత్రమే జమ అయ్యాయి. 15వ ఆర్థిక సంఘం నిధులు సైతం సరిపడా రావడం లేదు. దాదాపు 16 నెలలుగా నిధులు రాక.. జనరల్ ఫండ్ తోపాటు మిగతా చాలీచాలని నిధులతో పల్లెల్లోపాలన నెట్టుకు రావడం కార్యదర్శులకు తలనొప్పిగా మారింది. ఇప్పటికే పలు గ్రామాల్లో ట్రాక్టర్ల వాయిదా చెల్లించకపోవడంతో నోటీసులు జారీ అయినట్లు సమాచారం. కాగా ప్రత్యేకాధికారులకు మూడు, నాలుగు గ్రామాల బాధ్యతలు అప్పగించడంతో వారి మాతృశాఖ బాధ్యతలు నిర్వర్తిస్తూ గ్రామాలకు రావడానికి సమయం చిక్కడం లేదు. దీంతో ఆశించిన మేర ఫలితాలు రావడం లేదని చెబుతున్నారు.

-వేతనాలు రావడం లేదు-పేరూరు సూరయ్య, రాజన్నగూడెం పంచాయతీ యూనియన్ సభ్యులు

నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే కుటుంబ పోషణ ఎలాగో అధికారులే చెప్పాలి. పస్తులతో పనిచేయాల్సి వస్తోంది. ఇకనైనా ప్రభుత్వం మాపై దయచూపి ఆకలితో అలమటిస్తున్న వర్కర్లకు వేతనాలు నెలనెలా చెల్లించాలి. వర్కర్లకు శానిటేషన్ పరికరాలను, సబ్బులు, డ్రెస్సులు, గ్లాసులు ఉచితంగా అందించాలి.

-ఆందోళన చేపడతాం-ఊట్కూరు,బాసిపాక సైదులు పంచాయతీ కార్మికుడు

గ్రామ పంచాయతీ వర్కర్స్ తో వెట్టి చాకిరి చేయిస్తు న్నారు. 8 గంటల పని వేళలు అమలు చేయాలి. రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. చిన్న గ్రామాల్లో 7 నెలలు, పెద్ద గ్రామాల్లో 5 నెలల నుంచి వర్కర్లకు జీతాలు ఇవ్వడం లేదు. కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించకుంటే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతాం.

-కుటుంబ పోషణ ఎట్లా

-పంచాయతీ కార్మికుడు,లింగయ్య, పార్వతీపురం

గ్రామాలకు నిధులు విడుదల ప్రభుత్వం చేయడంలో ఎందుకు జాప్యం చేస్తుందో అర్థకావడంలేదు. నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోతే కార్మికులు విధులు ఎలా నిర్వర్తిస్తారో చెప్పాలి. 7 నెలల నుంచి జీతాలు రాక కుటుంబ పోషణ భారంగా మారి అప్పులు చేయాల్సి వస్తోంది. దయచేసి వెంటనే పెండింగ్ లో ఉన్న జీతాలు చెల్లించాలి.

-పెండింగ్ లో ఉన్నది వాస్తవమే-ఎంపీఓ రామలింగయ్య ,నిడమనూరు

చిన్న పంచాయతీల్లో నిధుల బ్యాలెన్స్ లేనిచోట కార్మికుల వేతనాలు కొంత పెండింగ్ ఉన్న మాట వాస్తవమే. పెండింగ్ లో ఉన్న జీపీలకు ప్రభుత్వం ఇటీవల పంచాయతీల్లో జమ చేసింది. క్రమం తప్పకుండా కార్మికులకు వేతనాలు ఇస్తున్నాం. పంచాయతీలో ఉన్న నిధుల ఆధారంగా వేతనాలు ఇస్తున్నాం.

## పిడిఎస్ బియ్యం అక్రమ దందాపై ఎస్ బి పోలీసుల పంజా

### రెండు చోట్ల 85క్వింటాళ్ళ బియ్యం పట్టివేత



మిర్యాలగూడ, ఏప్రిల్ 15, ( ప్రజా జ్యోతి ): ఇంతకాలం యదేచ్చగా కొనసాగుతున్న ప్రజా పంపిణీ ( పిడిఎస్ )బియ్యం అక్రమ దందాపై... స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పంజా విసురుతున్నారు.... పక్కా సమాచారంతో సరుకుతో సహా నిందితులను దొరకపుచ్చుకొని కట కటాల్లోకి నెడుతూ ఆటకట్టిస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రి పాలెం వద్ద అశోక్ లీలాండ్ కు చెందిన మినీ గూడ్స్ వెహికల్ దోస్తు వాహనంలో తరలిస్తున్న 70 బస్తాలు సుమారు 35 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, వాహనాన్ని పట్టుకొని రూరల్ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు బియ్యం తరలిస్తున్న నిందితుడు ధనావత్ నరేందర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై కే నరేష్ తెలిపారు. బంగారుగడ్డ లో :- మిర్యాలగూడ పట్టణంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారు గడ్డ లో షేక్ కాజా అనే వ్యక్తి అక్రమంగా ఇంట్లో నిలువచేసిన 100 బస్తాలు ( సుమారు 50 క్వింటాళ్ల ) పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని టూ టౌన్ పోలీసులకు అప్పగించారు. సివిల్ సప్లై అధికారుల పంచనామా అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ సీఐ పి.నాగార్జున తెలిపారు. గత రెండు రోజులుగా మిర్యాలగూడ పట్టణం, మండల పరిధిలో ఎస్బి పోలీసులు పిడిఎస్ దందాపై పంజా విసురుతూ అక్రమార్కులకు కునుకు లేకుండా చేస్తున్నారు. మిర్యాలగూడ తో పాటు దామరచర్ల మండలంలోని అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతంపై కూడా ఎస్ బి పోలీసులు దృష్టి సారించాలని,అక్రమ దందాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పార్లమెంట్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి..

### పార్లమెంట్ నకరేకల్ నియోజకవర్గ ఇన్చార్జిహో దూలం వెంకటరమణ, రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగి మల్లారెడ్డిహో

హౌరామన్నపేట ఆగస్టు 16 ప్రజా జ్యోతి. హౌకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 17నహౌభువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని పార్లమెంట్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి దూలం వెంకటరమణ, రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగి మల్లారెడ్డిలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జిపి గార్డెన్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. శాసనసభ ఎన్నికల మాదిరిగానే మండల వ్యాప్తంగా 509 బూత్ కమిటీల ద్వారా 800 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ గెలుపుకై సిద్ధంగా ఉన్నారని అన్నారు. పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిహౌటల్లతో గెలుపు తథ్యమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శాసనసభ ఎన్నికల్లో నకిరేకల్ భారీ మెజార్టీ సాధించారని నేడు కూడా గెలుపొందడం ఖాయమని అన్నారు. గతంలో ఎంపీగా గెలిచిన బూర నర్సయ్య గౌడ్ ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. కేవలం సోషల్ మీడియా ద్వారానే ప్రచారం చేసుకుంటూ హంగు ఆర్భాటాలకే తప్ప అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులగా పనిచేసి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. పట్టణహౌ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, నాయకులు గంగుల వెంకట రాజి రెడ్డి, కూనురి సాయికుమార్ గౌడ్,జినుకల ప్రభాకర్, పున్న జగన్మోహన్, మేడి రవిచంద్ర, వనం చంద్రశేఖర్,గోదాసు పృథ్వీరాజ్, జెల్లా వెంకటేశం,బత్తుల కృష్ణ గౌడ్,హౌపున్న రమేష్, ఎండి అక్రమ్, సాల్వేర్ లింగం,హౌబండ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గెలుపు కోసం ఇంటింటి ప్రచారం.

### ఓటర్లకు బిజెపి ఎన్నికల మేనిఫెస్టో అందజేస్తున్న నాయకులు.



ఆలేరు, ఏప్రిల్ 16, (ప్రజాజ్యోతి): మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ అధికారంలోకి రానున్నారని బిజెపి బూత్ అధ్యక్షుడు కార్యవర్గ సభ్యులు మంగళవారం ఆలేరు పట్టణంలోని వాళ్ల వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని మూడో వార్డు సుభాష్ నగర్, ఆదర్శనగర్ లో ఇంటింటికి తిరుగుతూ బిజెపి మేనిఫెస్టో, కరపత్రాలను అందజేశారు. నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ, మూడోసారి నరేంద్ర మోడీకి ఓటు వేసి గెలిపించాలని, బిజెపి పార్టీ తరఫున భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గుర్తు కమలం పువ్వుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారిని అభ్యర్థించినట్లు 182వ బూతు అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల శ్రీనివాస్ తెలిపారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, పంపరి లక్ష్మీనారాయణ, చిలువేరు నరసింహారెడ్డి, ఐలి సందీప్, మద్దెల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కు వినతి

కోదాడ టౌన్ ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి) జర్నలిస్టుల కు ఇంటి స్థలాలు ఇవ్వాలని టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగింజల అప్పి రెడ్డి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న తమ సమస్య ను పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు జయవరపు నరేందర్, బాదేరాము,సలిగంటిమురళీ, లంకెలదశరథరామిరెడ్డి , మేకపోతులవెంకన్న, పగడాలవాసు, జూలూరు వీరభద్రం, చలిగంటిదామోదర్, దాచేపల్లి సతీష్, లావుడియా రమేష్, సలిగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి మేనిఫెస్టోలో బీసీల డిమాండ్లు లేకపోవడం విచారకరం: బీసీ నేత జూకంటి.

రాజపేట ఎప్రిల్ 16(ప్రజా జ్యోతి) బిజెపి ప్రకటించిన మేనిఫెస్టోలో దేశ జనాభాలోని 60 శాతం జనాభా గల బీసీల ఊసే లేకపోవడం బాధాకరంగా ఉందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 76 సంవత్సరాలు గడుస్తున్నా నాటి నుండి నేటి వరకూ బడుగు బలహీన వర్గాలకు సకల రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల చిరకాల కోరిక ఐన బీసీ రిజర్వేషన్లు పెరుగుదల, బిసి కులగణన, మహిళా బిల్లులో బీసీ మహిళలకు వాటా కల్పించుట, బీసీల సమగ్ర అభివృద్ధికి సంబంధించి ఏ అంశాలు కూడా మేనిఫెస్టోలో చేర్చకపోవడం చూస్తుంటే బీసీలను అణిచివేయాలనె కుట్రలకు ఆజ్యం పోస్తుంది అన్నారు. బీసీల సంక్షేమాన్ని విస్మరించే పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు.



## చేతకాని కాంగ్రెస్ పార్టీ వల్ల ఈ ప్రభుత్వానికి ఒరిగేదేమీ లేదు

నార్కట్ పల్లి ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి) భారతీయ జనతా పార్టీ నార్కట్పల్లి మండల పార్టీ అధ్యక్షులు కొరివి శంకర్ ఆధ్వర్యంలో ఈరోజు ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డా, బుర్ర నర్సయ్య గౌడ్, నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మంగళవారం నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టును సందర్శించి అసంపూర్తిగా ఉన్న పంప్ హౌస్ ను మరియు, ప్రాజెక్టును పరిశీలించి ఒక 200 కోట్లు ఖర్చు చేస్తే పూర్తి అయ్యేటువంటి ప్రాజెక్టులు నిరుపయోగంగా ఉంచి రైతుల కోసం కారణమవుతున్న, గత బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుసరిస్తున్న తీరును, నల్గొండ జిల్లా ప్రజలే, పార్లమెంట్లో జరిగే ఎన్నికల్లో వారికి కచ్చితంగా బుద్ధి చెబుతారని మాట్లాడారు. ఈ సందర్భంగా బుర్ర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపిస్తే ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తి చేయడానికి తన వంతుగా సహాయం చేస్తామని, మీడియా సమావేశం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మహిళ నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లబోయిన రమేష్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు పిట్టల శీను, ఓబిసి ఉపాధ్యక్షులు మును కుంట్లగణేష్. సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మా భూమి మాకు ఇప్పియ్యండి..

– చిమ్రజ్‌పల్లి గ్రామానికి చెందిన పూర్ణచందర్ రావు ప్రెస్‌మీట్ ద్వార వినతి

– మాజీ సర్పంచ్ ప్రోద్భలంతో కబ్జా చేసిండని ఆరోపణ



**ప్రజాజ్యోతి, నందిపేట్.** నందిపేట్ మండలం చింరాజ్‌పల్లి గ్రామ శివారులోని తమ భూమిని అదే గ్రామ మాజీ సర్పంచ్ అండతో నందిపేట కు చెందిన సోడల రాజు కబ్జా చేశాడని చిమ్రజ్ పల్లి గ్రామానికి చెందిన పూర్ణచందర్ రావు ఆరోపించారు. నందిపేట్ మండల కేంద్రంలో పూర్ణచందర్ రావు కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. చింరాజ్ పల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ గల 56/1/102, 56/1/34, 56/1/74, 56/1/82/2, నాలుగు ఏకరాలు 56/1/21/1,56/1/23/2, 56/1/25/1,56/1/35/1, 56/1/37 సర్వే నంబర్ లో 3 ఎకరాల 39 గంటల భూమిని ప్రజా ప్రతినిధులతో కలిసి రాజు కబ్జా చేయడానికి దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. తమ భూమిలో చదును చెయ్యడానికి ట్రాక్టర్ తో వెళ్తే పనులు చేయకుండా వేరే కులాల వారిని పంపించి అడ్డుకోవడంతో పాటు తమపై దాడి చేస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ లో వారి పై పిర్యాదు చెయ్యడంతో పాటు, కోర్టు వెళ్తే తమకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ గత నాలుగేళ్ల నుంచి తమ పై దౌర్జాన్యాలు ఆగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గత వారం భూమిలో పనులు చేస్తున్న తమ ను కానిస్టేబుల్ ను పంపించి పనులు అడ్డుకున్నారని అన్నారు. గుత్ప ఎత్తిపోతలకు సంబంధించిన ప్రభుత్వ నష్ట పరిహారం తమకు లభించిందని అన్నారు. మాజీ సర్పంచ్ తోట గణేశ్, సోడల రాజు ల నుంచి తమకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరినట్లు వారు చెప్పారు. ఈ సమావేశంలో పూర్ణచంద్రావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దమ్మ అశోకరాజ్య స్థాపనకు పునరంకితమవుదాం



**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) ఏప్రిల్16:** భారతదేశ కీర్తి ప్రతిష్టను ప్రపంచానికి చాటిన ఏకైక ధర్మ చక్రవర్తి మహా సామ్రాట్ అశోక చక్రవర్తి 2368వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత, వామపక్ష,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజనల్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య, జమాతే ఇస్లామీ హింద్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ రఫీ, అబ్దుల్ జబ్బర్,మహమ్మద్ సాజిద్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ మూగ ప్రభాకర్, ఉపాధ్యక్షులు షెట్పెల్లి నారాయణ, ఆల్ మాలా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంగరి ప్రదీప్,ఆర్మూర్ మున్సిపల్ కార్మిక సంఘ అధ్యక్షులు పింజ అశోక్ లు పాల్గొని సామ్రాట్ అశోకుని చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ 32 లక్షల 56వేల కిలోమీటర్ల సువిశాల అఖండ భారతాన్ని 42సంవత్సరాల పాటు ఏకచక్రాధిపత్యంగా పరిపాలించిన గొప్ప చక్రవర్తి అశోకుడని కొనియాడారు. అశోక చక్రవర్తి తన సంక్షేమ ప్రజా పాలనలో ప్రజలంతా తన బిడ్డలని ధర్మమే సమస్త జీవకోటిని రక్షిస్తుందని బలంగా నమ్మి గౌతమ బుద్ధుని ధమ్మ సందేశాన్ని విశ్వవ్యాప్తం చేసి తన రాజ్యంలో మానవ విలువలు పెంపొందించిన గొప్ప రాజు అని వారు అభివర్ణించారు. అశోకుడి ప్రజా సంక్షేమ స్వర్ణ యుగ పాలనలోని అశోక ధర్మ చక్రం మన జాతీయ పతాకంలో అలాగే సారనాథులోని అశోకుడు ప్రతిష్టించిన ఏకశిలా స్తంభం మీద నాలుగు సింహాల తలాటం మన దేశ అధికార ముద్రకు నిదర్శనం అని పేర్కొన్నారు.బుద్ధుడు ప్రబోధించిన దమ్మ మార్గాన్ని అశోక చక్రవర్తి ప్రజాసంక్షేమ పాలనను బాబాసాహెబ్ అంబేద్కర్ కోరుకున్న ప్రభుద్ధ భారత్ నిర్మాణం దిశగా అశోకరాజ్య స్థాపన కై ప్రతి బహుజనుడు నడిచి బుద్ధుడు, అశోకుడు, అంబెద్కర్ కళలు గన్న శోకం లేని,స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం లతో కూడిన పరిపాలన కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రచర్ల సాయిరాం,ప్రకాష్,రాజేష్, మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ ఎంపీపీ, మండల అధ్యక్షుడు

# బీఆర్ఎస్ పార్టీ పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా

– పలువురు బిఆర్ఎస్ ఎంపీటీసీలు,
మాజీ సర్పంచులు సీనియర్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) ఏప్రిల్ నెలలో 16:** ఆర్మూర్ ఎంపీపీ పస్క నర్సయ్య,పార్టీ అధ్యక్షులు ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు ఎంపీటీసీ లు, మాజీ సర్పంచులు, మండల నాయకులు బిఆర్ఎస్ పార్టీ పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి సమక్షంలో భారీ సంఖ్యలో టిఆర్ఎస్ ను విడిచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలపరచి ప్రజాస్వామ్యానికి మద్దతు ఇచ్చుట కొరకు, బి.ఆర్.ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని ఆర్మూర్ ఎంపీపీ పస్కా నర్సయ్య, ఆర్మూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి లు తెలిపారు, మాతో పాటు మండల ఎంపీటీసీ లు, పలువురు సీనియర్ నాయకులు కూడా కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు.ఇన్ని రోజుల ప్రయాణంలో మాకు రాజకీయంగా సహకరించిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను

# వైద్య సిబ్బంది గ్రామాల్లో అవగాహన కల్పించాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 16.** వేసవి కాలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను వైద్య సిబ్బంది గ్రామాల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సదాశివ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో నిల్వ ఉన్న ఆర్ఎస్ ప్యాకెట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో ఆరోగ్య, ఆశా కార్యకర్తలు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఉండే విధంగా చూడాలని కోరారు. ప్రతి ఆశ కార్యకర్త వద్ద ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అదనంగా ఉంచాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్ సింగ్, వైద్యురాలు శిరీష, సూపర్వైజర్ లీలావతి, ఆరోగ్య విస్తీర్ణ అధికారి నాగరాజు, ఫార్మసిస్ట్ ప్రణయ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు



**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 16 :** రెంజల్ మండలంలోని కునేపల్లి గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందని అధికారులకు సమాచారం రావడంతో అడ్డుకున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి తెలిపారు. మంగళవారం కునేపల్లి గ్రామానికి చెందిన 14 సంవత్సరాల యువతికి, మహారాష్ట్రకు చెందిన యువకునితో వివాహం జరుపుతున్నారని 1098 మరియు డయల్ 100 కు సమాచారం రావడంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బాల్య వివాహాన్ని అడ్డుకున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం అమ్మాయికి సంబంధించిన కుటుంబీకులతో మాట్లాడి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఐ సి పి ఎస్ కౌన్సిలర్ జమురు, చైల్డ్ లైన్ టీం మెంబర్ ముజాహిద్ లు పేర్కొన్నారు. వీరి వెంట హెడ్ కానిస్టేబుల్ సునీత, పంచాయతీ కార్యదర్శి శివకృష్ణ, గ్రామ పెద్దలు, తదితరులు ఉన్నారు.

## గౌడ సంఘం కులస్తుల

# ఆధ్వర్యంలో ఘనంగా ఎల్లమ్మ పండగ ఉత్సవాలు



**సిరికొండ, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంతో పాటు చిన్నవాల్గోట్ గ్రామాలలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో రేణుక మాత ఎల్లమ్మ పండుగ ఉత్సవాల గత 5 రోజులుగా నిర్వహిస్తున్నారు. మంగళవారం ముగింపు సందర్భంగా మండల కేంద్రంలో బోనాలు, మంగళ హారతులతో ఇంటింటి నుండి తీసుకొని ఎల్లమ్మ తల్లి ఆలయంని చేరుకుని అమ్మవారికి బోనాలను సమర్పించారు. చిన్నవాల్గోట్ గ్రామంలో గౌడశెట్టి వారితో మేక గావు,బోనాలు ఎల్లమ్మ తల్లికి సమర్పించారు.గౌడ సంఘం కుటుంబ సభ్యులతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమంలో సిరికొండ, గౌడ సంఘం అధ్యక్షులు హన్మగౌడ్, కోశాధికారి రాజేందర్ గౌడ్, సభ్యులు రాజ గణేష్ గౌడ్, రామస్వామి గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, రాజేందర్ గౌడ్, రాజగౌడ్, రామగౌడ్, ఎంటగౌడ్, రాజ్ బహదూర్ గౌడ్, నాగభూషణం గౌడ్, గంగాధర్ గౌడ్, సురేష్ గౌడ్,మోహన్ గౌడ్,రమణ గౌడ్,వీను గౌడ్,శేఖర్ గౌడ్,రాజా గౌడ్,కుటుంభ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## శానిటేషన్, వాటర్ సప్లై

# విభాగాలను తనిఖీ చేసిన మున్సిపల్ ఛైర్పర్సన్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 16.** కామారెడ్డి మున్సిపాలిటీలో ఉదయం శానిటేషన్, వాటర్ సప్లై విభాగాలను నూతన మున్సిపల్ ఛైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. శానిటేషన్ కార్మికులతో వారి సమస్యలు అడిగి తెల్సుకున్నారు. తాగునిటీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. వార్డుల్లో తాగునిటీ ఎద్దడి సమస్యలు, శానిటేషన్ సమస్యలు ఉన్నట్లయితే స్థానిక కౌన్సిలర్ ద్వారా సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా విధులు నిర్వర్తించాలని కోరారు. వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని తాగునిటీ ఎద్దడి లేకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది స్థానిక కౌన్సిలర్లకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారం కు కృషి చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా సిబ్బంది అటెండెన్స్ షీట్ ను పరిశీలించి, వివరాలు అడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపల్ ఛైర్‌పర్సన్

# గడ్డం ఇందుప్రియకు సన్మానం

– జెడ్పీటీసీ తీగల తీర్మల్ గౌడ్

**కామారెడ్డి జిల్లా దోమకొండ, 16 ఏప్రిల్ (ప్రజా జ్యోతి)** నూతనంగా ఎన్నికైన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి కు సోమవారం దోమకొండ జడ్పిటిసి తీగల తిర్మ ల్ గౌడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబారిపేట్ ఎంపీటీసీ సభ్యుడు ఫిరంగి రాజేశ్వర్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు , పిన్నం నాగేంద్ర వర్మలు పాల్గొన్నారు.



# గర్గుల్ ఎంపీపీఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

– కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 16.** పాఠశాలలో మౌలిక వసతులైన విద్యుత్, త్రాగు నీరు తో పాటు, చిన్న చిన్న మరమ్మతు వంటి పనులు త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద ఎంపిక చేసిన కామారెడ్డి మండలం గర్గుల్ ఎంపిపిఎస్ పాఠశాలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేపట్టి వివిధ పనులను పరిశీలిస్తూ పనులను వేగిరం చేయాలన్నారు. 20 లీటర్ల సామర్థ్యం గల రెండు ఆర్.ఓ. లను ఏర్పాటు చేయాలని, టాయిలెట్ శుభ్రంగా ఉంచాలని, గచ్చు ఊడిపోయిన చిన్న చిన్న మరమ్మత్తులు, పాఠశాల పునరుద్ధరణ పనులు గడువులోగా పూర్తిచేయాలన్నారు. ఆఫీసు రూమ్ లో, కారిడార్ లో ఏర్పాటు చేసిన సి.సి. కెమెరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంఈ ఓ ఎల్లయ్య, గ్రామ మహిళా సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల ఆలయాలకు

# పట్టు వస్త్రాలు అందజేసిన హన్మాన్ స్వాములు




**కామారెడ్డి జిల్లా దోమకొండ, 16 ఏప్రిల్ (ప్రజా జ్యోతి)** కామారెడ్డి నియోజకవర్గంలో ఈనెల 17వ తేదీ బుధవారం జరిగే సీతారాముల కళ్యాణం సందర్భంగా మంగళవారం దోమకొండ మండలంలోని ముత్యంపేట్ స్థానిక వీర ప్రతాప ఆంజనేయ స్వామి హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో తొమ్మిది సీతారాముల ఆలయాలకు పట్టు వస్త్రాలు కానుకగా అందజేసినట్లు స్వాములు తెలిపారు. ఈ సందర్భంగా హనుమాన్ స్వాములు మాట్లాడుతూ: ఇందులో భాగంగా కామారెడ్డి, రామారెడ్డి, చుక్కాపూర్, మల్లారెడ్డి, దోమకొండ, బీబీపేట్, బిక్నూర్, జంగంపల్లి, అంచనూర్ ఆలయాలకు పట్టు వస్త్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో కాంగ్రెస్ పార్టీ

# సీనియర్ నాయకుడు అకస్మాత్తుగా మృతి

**రాజంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 16:-** రాజంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రంగ గంగాధర్ గౌడ్ మంగళవారం ఉదయం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం చాతినొప్పి రావడంతో వెంటనే ఆసుపత్రికి తీసుకు వెళుండగా మార్గమధ్యలోనే మృతి చెందారని తెలిపారు.ఆయన మృతితో రాజంపేట మండల కేంద్రంలో విషాదఛాయలు అల్ముకున్నాయి.



# ధాన్యం కొనుగోళ్లు వేగంగా చేయాలి

– ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర సివిల్ సప్లై

– ప్రిన్సిపల్ సెక్రెటరీ దేవేంద్ర సింగ్ చౌహాన్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 16.** వరి ధాన్యం కొనుగోళ్లు వేగంగా చేయాలని రాష్ట్ర సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రెటరీ దేవేంద్ర సింగ్ చౌహన్ నిర్వాహకులను ఆదేశించారు. కామారెడ్డి మండలం ఉగ్రవాయిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కల్పించిన వసతులు, రిజిస్టర్లు, తూకాలు, నూతనంగా ప్రవేశ పెట్టిన ఐరిస్ విధానం, ట్యాబ్ ఎంట్రీలు పరిశీలించి, అధికారులు, నిర్వాహకులతో మాట్లాడారు. నిబంధనల ప్రకారం రైతులు తమ ధాన్యాన్ని తాలు, మట్టి లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2203, గ్రేడ్-బి రకానికి రూ.2183 నిర్ణయించిదని చెప్పారు. దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు. హార్వెస్టర్ యజమానులు గంటకు పంటపొలం కోయడానికి ఎంత ధర వసూలు చేస్తున్నారని రైతులను అడగగా .1800 తీసుకుంటున్నారని రైతులు తెలిపారు. అనంతరం రాఘవేంద్ర రైస్ మిల్లును సందర్శించారు. రోజువారి లక్ష్యాల మేరకు మిల్లింగ్ పూర్తి చేయాలని రైస్ మిల్ యజమానులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున బాబు, ఇంచార్జ్ జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ నిత్యానంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గత రాత్రి పొద్దు పోయిన తరువాత కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అధికారులతో ధాన్యం కొనుగోళ్ల పై అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ధాన్యం సేకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ధాన్యం తేమశాతాన్ని పరిశీలించి కొనుగోలుకు అనుమతి పత్రాన్ని ఇవ్వాలని దేవేంద్ర సింగ్ చౌహన్ సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియ ఎలాంటి ఒడుదొడుగులు లేకుండా సజావుగా, వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గొనె సంచుల కొరత లేదని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన తేమను కొలిచే యంత్రాలు, గన్ని సంచులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలక నుగుణంగా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే



విధంగా వ్యవసాయ, సహకార అధికారులు అవగాహన కల్పించాలని,వారికి భరోసా ఇవ్వాలని అన్నారు. . రెవెన్యూ, పౌరసరఫరాల, మార్కెటింగ్, వ్యవసాయ, ఐకెపి వంటి అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం చేయాలన్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తూ ట్యాబ్ ఎంట్రీ చేసి వారికి సకాలంలో డబ్బులు అందే విధంగా చూడాలన్నారు. మిల్లర్లు గడువు పొడగింపుకు అవకాశమివ్వకుండా లక్ష్యానికనుగుణంగా మరాడించాలని కోరారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు, రైస్ మిల్లు యజమానులకు అవగాహన కల్పించారు. వ్యాగన్లు, గోడౌన్ లో స్థలాల కోసం తన వంతు సహకారం అందిస్తానని మిల్లర్లు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రైస్ మిల్ యజమానుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పారు. గత యాసంగితో పోలిస్తే ఈ ఏడాది ముందస్తుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించామని తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో 350 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 22794 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసి 13 కోట్ల రూపాయలు రైతులకు అందజేశామని తెలిపారు. జిల్లాలో గన్ని బ్యాగుల కొరత లేదని చెప్పారు. ప్రతి కేంద్రంలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, జిల్లా పౌరసరపర అధికారి మల్లికార్జున బాబు, జిల్లా పౌరసరపర ఇంచార్జ్ మేనేజర్ నిత్యానంద్, జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగపురి కిరణ్ కుమార్

**చేర్యాల ప్రజాజ్యోతి :** ఇటీవలే బీ ఆర్ ఎస్ పార్టీకి రాజీనామ చేసిన జనగామ నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భముగా రాబోయే భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని, నియోజకవర్గంలోని నాయకులు అందరినీ కలుపుకొని చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. జాయినింగ్ కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే,ఎమ్మెల్సీ రాజలింగం గౌడ్, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రావత్ అనిల్, మాజీ ఎమ్మెల్సీ రాజేశం,కెకె మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సేవా ద్వారానే గుర్తింపు

ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి హెచ్ ప్రసాద్



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) లో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని కళాశాలలో రక్తదాన శిబిరాలు జరుగుతున్నాయని రక్త దానం వాలంటీర్లు చేయడం అభినందనియమని, విద్యార్థులు సేవా తత్పరతను అలవార్చు కున్నపుడే ఉత్తమ పౌరలుగా గుర్తించ బడ తారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి హెచ్ ప్రసాద్ పేర్కొన్నారు. 20 యూనిట్ల రక్తాన్ని సేకరించారు ఉస్మానియా యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నవీన్ సౌడా ఆదేశాల మేరకు కళాశాలలోఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా వాసం శ్రీనివాస్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు డా ఎం. శ్రద్దానందం, డా పల్లవి, డా. ఎస్. మహేందర్ మరియు బి.కృష్ణయ్య మెడికల్ కళాశాల, ఆసుపత్రి సిబ్బంది , ఆఫీసర్ డా స్వాతి, జూనియర్ డాక్టర్లు డా. ఉషశ్రీ డా వినీత, ఇమాన్ .తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ఉత్సవాలకు రండి



**జగదేవపూర్, ఏప్రిల్16(ప్రజాజ్యోతి):** జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో ఈనెల 18 నుంచి జరిగే బొడ్రాయి గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవాలకు రావాలని కోరుతూ మంగళవారం ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కృష్ణ లు మాజీ కలెక్టర్ బి ఆర్ ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డిలకు ఆహ్వాన పత్రికలు అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట బొడ్రాయి ఉత్సవాలకు తప్పకుండా హాజరవుతామని చెప్పినట్లు వారు తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిజెపికి జై కొడుతున్నారు

బిజెపి సిద్దిపేట జిల్లా కార్యదర్శి పత్రి శ్రీనివాస్ యాదవ్



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిజెపి వైపే ఉన్నారని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వానికి జై కొడుతున్నారని బిజెపి సిద్దిపేట జిల్లా కార్యదర్శి పత్రి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సిద్దిపేట పట్టణంలోని 13వ వార్డు బీడీ కాలనీలో బిజెపి శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.రఘునందన్ రావును గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ముచ్చటగా మూడవసారి నరేంద్ర మోడీ భారత ప్రధాని కావడం ఖాయం అన్నారు.పదేళ్ల మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో రాణిస్తుందని అన్నారు.కరోనా కష్టకాలం నుంచి ఇప్పటివరకు ఉచిత రేషన్ బియ్యం ఇచ్చి పేదలను ఆదుకున్న ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.ప్రజలు ఆలోచించి ఓటు వేసి బిజెపిని గెలిపించాలని శ్రీనివాస్ యాదవ్ కోరారు.ప్రచారంలో లంబ మల్లేశం యాదవ్,వల్ల పరుశరాములు,శివరాత్రి నగేష్,మనీష్ యాదవ్,నరసింహారెడ్డి,మహేష్ పాల్గొన్నారు.

## శ్రీరామ నవమికి కి ఏర్పాట్లు పూర్తి

**చిన్నకోడూర్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** మండల పరిధి ఇబ్రహీంనగర్ గ్రామంలో శ్రీరామనవమి ముస్తాబవుతున్న ఆలయాలు ఈ సందర్భంగా వారు భక్తులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరుపుకునే శ్రీరామనవమి పండుగ భారీ పెద్ద ఎత్తున చుట్టుపక్క గ్రామాల నుండి ప్రజలందరూ వివిధ గ్రామాల నుండి భక్తులందరూ తరలిరావాలని సూచించారు.

# ఆర్థిక విధానాలను నాశనం చేయడమే బీజేపీ అజెండా

✻ సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి




**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :** మోడీ చేస్తున్న భావోద్వేగ మత రాజకీయాలను ఓడిద్దామని, దేశ సమర్థత,ఆర్థిక విధానాలను నాశనం చేయడమే బీజేపీ అజెండా అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు.మంగళవారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్ లో జరిగిన సీపీఐ సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా చాడ మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ, దేశ హోంమంత్రి అమిత్ షాలతో అంబానీ, అదానీ లు మేమిద్దరం, మాకు ఇద్దరు అంటూ దేశ వనరులను యథేచ్ఛగా దోచుకుంటున్నారని, ఈ దుర్మార్గపు చర్యలను దేశ ప్రజలు తిప్పికొట్టాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇవే ప్రచార అస్త్రాలుగా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, మతోన్మాద బీజేపీ ని ఓడించాలని వారు పిలుపునిచ్చారు. దేశ పరిపాలనను మోడీ అంబానీ, అదానీల విధానాలనే అనుసరిస్తున్నాడని వారు ధ్వజమెత్తారు.56 ఇంచుల ఛాతీ తో దేశాన్ని రక్షిస్తున్నానని,అభివృద్ధి చేస్తున్నానని మోడీ ప్రగల్బాలు పలుకుతున్నారని ఇప్పటికే దేశంలో అర్థాకలితో ప్రజలు ఆలమతీస్తున్నారని అన్నారు.. హిందూత్వానికి యజమానులు బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ కాదని. దేశ ప్రజలే యజమానులని ఉద్ఘాటించారు. మోడీ చర్యలన్నీ పురుషాధిక్యతకు అద్దం పడుతాయని, అందుకే అయోధ్యలో కేవలం సీతా దేవి లేని రాముడు విగ్రహాన్ని మాత్రమే ఏర్పాటు చేశారని విమర్శించారు. భౌతిక వాదులైన కమ్యూనిస్టు లు నిరంతరం ప్రజలకు అవసరమైన విధానాలపై పోరాటాలు చేస్తారని, అటువంటి భౌతిక వాదులపై దేశ వ్యాప్తంగా ఆర్ ఎస్ ఎస్ దాడులు చేయడాన్ని దేశ ప్రజాస్వామిక వాదులంతా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. అయోధ్య లో రామ మందిర అంశం ద్వారా మరో మారు గెలవాలనే మోదీ పన్నాగాలు, ఓట్లు వస్తాయనే ఆశలు కనుమరుగయ్యాయని అందుకే ఇప్పుడు దేశంలో ఉన్న ప్రజాస్వామిక వాదులపై ఈడీ, సీబీఐ ద్వారా అరెస్ట్ లు చేసి గెలవాలనే నీచ రాజకీయాలకు తెరలేపుతున్నారని వారు ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన10సం వత్సరాల కాలంలోనే హిందువులు ప్రమాదంలో పడ్డారని వారు అన్నారు. మోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా భౌతిక వాదులు, జర్నలిస్టులు, ప్రశ్నించే గొంతుకులపై అధికారాన్ని, అణచివేతను ప్రయోగిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యం పై దాడులుగా అభివర్ణించాలన్నారు.దేశంలో అవినీతిని అంతం చేస్తానని చెబుతున్న మోడీ, ప్రస్తుతం మోడీ పాల్గొంటున్న అన్ని ప్రచార సభల్లో వేదికలపై పాల్గొంటున్న మెజారిటీ నేతలంతా అవినీతిపరులు కాదా,వారంతా బీజేపీ నేతలేగా అని వారు ప్రశ్నించారు.మోడీ చేస్తున్న ఉదారవాద రాజకీయాల కారణంగా మనుషుల మధ్య దూరం ఏర్పడిందని, ప్రశ్నించే తత్వాన్ని పౌరులు విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దుష్టులు చెప్పే అంశాలే నిజమనే భావనలో ఉంటున్నారని, పోరాటాల దిశగా ఆలోచనలు చేయడం లేదని వారు అన్నారు. అదే విధంగా మోడీ గతాన్ని కీర్తించడం, భవిష్యత్ ను గొప్పగా అభివర్ణిస్తున్నారని, మరి వర్తమానం గురించి ఎందుకు చెప్పడం లేదో దేశ ప్రజలు గమనించాలని, కేవలం అబద్ధాలను ప్రచారం చేయడమే మోడీ భజన పరుల నినాదమని వారు విమర్శించారు. దేశ వ్యాప్తంగా 45శాతం గ్రాడ్యుయేట్ లు నిరుద్యోగులుగా ఉన్నారని అన్నారు. ఎలెక్టోరల్ బాండ్లు అవినీతి బాండ్లని, దాదా వసూళ్ల బాండ్లని వారు అన్నారు.మోడీ 10 సంవత్సరాల కాలంలో తన బ్రాండ్ ఇమేజ్ కోసం కొన్ని కోట్లకు పైగా ఖర్చు చేశారని ,ఇవి దేశ ప్రజల డబ్బు అని వారు అన్నారు. అందుకే దేశంలో ప్రస్తుతం భావోద్వేగ పూరిత మత రాజకీయాలు నడుస్తున్నాయని, దీనిని పౌరులంతా తిప్పి కొట్టాలని మతతత్వ రాజకీయాలకు దేశంలో చోటు లేదని ,సర్వ మత సమ్మేళనమే భారతదేశమని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్,కిష్టపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు బోనగిరి రూపేష్, వేల్పుల శ్రీనివాస్,పిల్లి రజిని, జేరిపోతుల జనార్ధన్,ఎగ్గోజు సుదర్శన చారి,బొజ్జపురి రాజు,అయిలేని సంజీవ రెడ్డి,సంగెం మధు,కర్ణాల చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## చలో సుల్తాన్ పూర్‌కు భారీగా తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు



✻ 50 డీసీఎంలు ,కార్లు 5వేలకు పైగా తరలి వెళ్లిన కార్యకర్తలు.

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 16 :** సంగారెడ్డి జిల్లా చలో సుల్తాన్ పూర్ ప్రజా ఆశీర్వాద సభకు మంగళవారం మండల కేంద్రమైన కౌడిపల్లి తో పాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షులు సారా రామ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఆయా గ్రామాల అధ్యక్షులు మాజీ సర్పంచులు ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో 50 కి పైగా డీసీఎంలు 100కు పైగా కార్లు ఇతర వాహనాలలో సుమారు 10 వేలకు పైగా కార్యకర్తలు నాయకులు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు సభకు తరలి వెళ్ళినట్టు రామా గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజునాయక్, వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ,మండల సినియర్ నాయకులు చిలుముల దుర్గారెడ్డి, రాజీవ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి,రుద్రప్ప, గౌ రెడ్డి, యువ సేన యూత్ నాయకులు పోల నవీన్ సందీప్, రమేష్, రాజశేఖర్, నాయక్,పురుషోత్తం, మాధవ రెడ్డి, సంగప్ప ఎంపీటీసీ శివకుమార్ యాదవ్ ,మాజీ సర్పంచులు, లావణ్య మోహన్ పురుషోత్తం ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు భారీగా కార్యకర్తలు తరలి వెళ్లారు.

## కాంగ్రెస్‌కు రైతులే తగిన బుద్ధి చెప్తారు

**జగదేవపూర్, ఏప్రిల్16(ప్రజాజ్యోతి):**లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు రైతులే తగిన బుద్ధి చెప్తారని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జగదేవపూర్ లో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రైతుల పేరిట ఎన్నో హా మీలు ఇచ్చిందని తీరా అధికారంలోకి రాగానే రైతులకు ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని ఆరోపించారు. రెండు లక్షల రుణమాఫీ వడ్లకు బోనస్ ఐదు వందలు రూపాయలు ఇస్తామని చెప్పి నేడు అమలు చేయడం లేదని విమర్శించారు. అలాగే పింఛన్ నాలుగు వేలు ఇస్తామని చెప్పి అది కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం గ్రామాల్లో విద్యుత్ కోతల వల్ల రైతులు సాగుచేసిన వరి పంటలు ఎండిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని



ఆవేదన వ్యక్తం చేశారు.


బిఆర్ఎస్ హయాంలో తెలంగాణ ప్రాంతం పచ్చని పంటలతో కళకళలాడిందని నేడు కాంగ్రె స్ ప్రభుత్వంలో ఏ గ్రామంలో చూసినా ఎండిన పంటలు బీటలు వారిన చెరువులు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిపోయిన పంటలకు వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి లోకసభ ఎన్నికల్లో రైతులే తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన లోకసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రజల పక్షాన రైతుల పక్షాన ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు.

## శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట ఏప్రిల్16, (ప్రజాజ్యోతి) :** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శ్రీరామ నవమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నద్ధి రామతత్వం! కష్టంలో కలిసి నడవాలన్నది సీతాతత్వం.. శ్రీరాముడు కష్టాల్లో మనో నిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి విజయం సాధించారు అని.. శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు నడవాలన్నారు.మానవ అవతారమూర్తులైన సీతారాములు ధర్మసంస్థాపనకు నిలువుటద్దంగా నిలిచారని స్పష్టం చేశారు. శ్రీరాముని అనుగ్రహముతో అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాదించాలని. ఈ యేడు వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ఆనందం తో పాడి పంటలతో వర్ధిల్లాలని భగవంతున్నీ ప్రార్థిస్తున్నానని అన్నారు.శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని వేడుకగా జరుపుకోవాలని. ప్రజలందరు ఆనందోత్సాహాల మధ్య సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన పట్టణ బిఆర్ఎస్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్



**జహీరాబాద్, ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి న్యూస్ )** 2023 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీలో చేరికల పరంపర కొనసాగు తూనే ఉంది. మంగళవారం నాడు జహీరాబాద్ నియోజకవర్గనికి చెందిన మాజీ తెలంగాణ రాష్ట్ర ఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్విర్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన అనుచరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినరు. జహీరాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పవార్ శ్రీనివాస్ నాయక్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ముఖ్యమంత్రి రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకుడు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ తనను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చంద్రశేఖర్ గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అందరితో కలిసి పనిచేస్తానని, ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ రెండవసారి జహీరాబాద్ ఎంపీగా ఘన విజయం ఖాయం అని అన్నారు.

## ఎన్నికల సందర్భంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;**పెద్ద శంకరంపేట్ మండలం మరియు పలు గ్రామాలలో పార్లమెంట్ ఎలక్షన్ దృశ్య మెదక్ ఎస్పీ బాల స్వామి ఆదేశానుసారం సీఐ రేణుక రెడ్డి ..పేట ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ప్రజలు ఎవరు భయపడకుండా ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సిఐ రేణుక రెడ్డి తెలిపారు .ఇలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా ప్రశాంతంగా ఎలక్షన్ ను జరపడానికి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఫ్లాగ్ మార్చ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## బిజెపి కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా కార్యవర్గం నియామకం

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా కమిటీని మంగళవారం నియమించినట్లు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్తు తిరుమల్ రెడ్డి తెలిపారు.ఉపాధ్యక్షులుగా పురుమాండ్ల నరసింహారెడ్డి,పరకాల తిరుపతిరెడ్డి,గౌరారం కృష్ణ,దేవుని నరసింహారెడ్డి,భైయన్న గారి విజయభాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శులుగా కోదండం శ్రీనివాస్,ముత్తినేని రాజు, కార్యదర్శులుగా మర్కంటి ఏగొండ,మేకల రజనీకాంత్,ఇరుపాక లింగారెడ్డి,ఆవుల అజిత్ యాదవ్,మొగుల్ల స్వామి,కంకణాల నర్సింహులు అధికార ప్రతినిధులుగా పాలకొల్లు వెంకటరామిరెడ్డి,కృష్ణంగారి రమేష్ రెడ్డి,శిమ్ముల సాంబశివారెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ గా లంబ నాగరాజు లు నియామకం అయినట్లు తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.



## వైభవంగా రేణుక మాతా అభిషేకం

**కొల్చారం ప్రజాజ్యోతి :** రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలతో అందరు చల్లగా ఉండాలని రాచర్ల సంధ్య ప్రవీణ్,పాల్వంచ అరుణ కృష్ణ గౌడ్ ( ఎంపిటిసి ) గౌడ్, హన్ మాన్ సింగ్ దంపతులు కోరుకున్నారు. అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలని స్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 16 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో రాచర్ల సంధ్య ప్రవీణ్ పఠాన్ చెరువు,పాల్వంచ అరుణ కృష్ణ గౌడ్( ఎంపీటీసీ ), హన్ మాన్ సింగ్ కూకట్ పల్లి ,దంపతులు చే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో, ఎంపీడీఓ లక్ష్మి నర్సిములు, సూపరింటెంట్ విట్టల్ నాయక్, ఏపీఓ మైపాల్ రెడ్డి,రామకృష్ణ గౌడ్, దుర్గా గౌడ్, సంగమేశ్వర్, ప్రభాకర్,దేవన్న గారి శేఖర్, కృష్ణమూర్తి, భాస్కర్ ,మాజీ ఉప సర్పంచ్ చెన్నయ్య, మహేశ్వర్ రెడ్డి,రామాగౌడ్,పాపగౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,అరుణ్ గౌడ్, చక్రదర్ గౌడ్ ,కిష్టయ్య ,సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## స్టాక్ రిజిస్టర్లు అప్డేట్ చేసుకోవాలి

ఏవో స్వప్న జాదవ్




**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 16:** ఎరువులు, పురుగుల మందు( డి సి ఎం ఎస్ ) దుకాణదారులు తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్ అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్ సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ఫర్టిలైజర్ (డీసీ ఎమ్ ఏస్) దుకాణాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని అన్నారు అలాగే బిల్ బుక్స్ స్టాక్ రిజిస్టర్ తప్పనిసరిగా సర్టిఫికేషన్ చేసుకోవాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి సహకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బిజెపి నాయకుల ప్రచారం

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి న్యూస్:** జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటీలు గెలిపించాలని కోరుతూ మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లో మంగళవారం మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వివరిస్తున్నారు.. మూడోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి కార్యకర్తలు నాయకులు ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ ఎర్ర శ్రీహరి.. గుడాల కృష్ణ అనిల్ సుభాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ శ్రీ విద్యాభారతి స్కూల్‌లో ఘనంగా
# యుకెజీ విద్యార్థులకు గ్రాడ్యువేషన్ పత్రాల బహుకరణ



ప్రజాజ్యోతి,కరీంనగర్: ప్రాథమిక విద్య విద్యార్థులకు చాలా కీలకమైనదని వారికి అవగహాన కల్పించడానికై అన్ని రకాలుగా సమాచారం అందించాలని తద్వారా వారికి విషయాల సులభంగా అర్థమవుతాయని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక కిసాన్ నగర్ లోని అల్ఫోర్స్ శ్రీ విద్యాభారతి స్కూల్లో యుకెజీ విద్యార్థులకు గ్రాడ్యువేషన్ డే పేరుతో నిర్వహింపబడిన ప్రశంస పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాలుగా సమాచారం అందించాలని వారికి పరిశోధనాత్మంగా సమాచారం అందించి ఆసక్తి పెంపొదించాలని కోరారు. ప్రాథమిక విద్యలో చాలా విషయాలు ఉంటాయని వాటిని విద్యార్థులకు వివిధ రకాలుగా ఆసక్తి పెంపొదించే విధంగా పోటీతత్వం పెరిగేలా విద్యనందించాలని చెప్పారు. వివిధ సందర్భాలను విశ్లేషించి ముందుంజలో ఉండే విధంగా ప్రేరేపించాలని సూచించారు. తల్లితండ్రులు కూడా పిల్లలకు వివిధ విషయాలను చాలా సృజనాత్మకంగా వినూత్నంగా తెలియపర్చి అగ్రగామిగా నిలిపి ఆదర్శంగా ఉండాలని కోరారు. నేడు వివిధ అభివృద్ధి చెందిన దేశాలు సైతం చాలా ఉత్తమమైన భోధన పద్ధతులను అవలంభిస్తూ అభివృద్ధిని రెట్టింపు చేస్తున్నదని తెలిపారు. తరగతి గదుల్లో విద్యార్థులకు చాలా విషయాలు తెలియపరిచేవి ఉంటాయని అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా మారి విద్యార్థులకు వివిధ విషయాల పట్ల అవగహాన కార్యక్రమాలు నిర్వహించి ముందుకు కొనసాగాలని పేర్కొన్నారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో యుకెజీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రతిభావంతులకు ప్రతాలను సమర్పించే విధంగానే చిన్నారులకు ప్రతాలను అందచేయడం జరిగిందని తెలిపారు. విశ్వవిద్యాయాల్లో విద్యార్థులకు ఏ విధంగా గ్రాడ్యువేషన్ కార్యక్రమాన్ని అదే రీతిలో చాలా చక్కగా నిర్వహించడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యర్థులకు ప్రాథమికంగా పరీక్షను నిర్వహించి ప్రతిభ ఆధారంగా పత్రాలను ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ఆలపించిన రైమ్స్, స్టోరీస్, పజల్స్ మరియు వివిధ ఫన్నీ గేమ్స్ కార్యక్రమానికి వన్నె తెచ్చా యి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కలిసి కట్టుగా పని చేద్దాం..
# ఎంపీగా జీవన్ రెడ్డిని గెలిపించుకుందాం
– మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి



జగిత్యాల రూరల్, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అందరు కలిసికట్టుగా పని చేసి నిజామాబాద్ ఎంపీగా తాటిపర్తి జీవన్ రెడ్డిని గెలిపించుకుందామని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ కార్యకర్తల సమావేశంలో అన్నారు. జగిత్యాల పట్టణంలోని 47-48 వార్డుల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం తాటిపర్తి విజయలక్ష్మి తాటిపర్తి రామచంద్రారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ జ్యోతి మాట్లాడుతూ త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నిజామాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ప్రతి కార్యకర్త జీవన్ రెడ్డికి తమ్ముడిలాగా పని చేయాలని పిలుపునిచ్చారు. జీవన్ రెడ్డి గళాన్ని పార్లమెంటులో వినిపించే విధంగా నిజామాబాద్ పార్లమెంట్ ప్రజలకు సేవ చేసే విధంగా జీవన్ రెడ్డి గెలుపుకు మనమందరం కష్టపడి పనిచేయాలని జ్యోతి కోరారు. మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం విజయలక్ష్మి మాట్లాడుతూ ఓడినా గెలిచిన ప్రజల కష్టాల్లో పాలుపంచుకునే ప్రజ నాయకుడు జీవన్ రెడ్డి అని కొనియాడారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధిలో కీలకమైన పాత్ర పోషించారని అలాగే ఎంపీగా గెలిపిస్తే నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నేనే జీవన్ రెడ్డి అన్న మాదిరిగా పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేసి జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపించి ఢిల్లీకి పంపించాలని విజయలక్ష్మి, నాగభూషణం కోరారు. సిరాజ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ టీఆర్ నగర్ కు చేసింది ఏమి లేదని అభివృద్ధి పనులు చేస్తే ఎవరైనా చూపిస్తే వారికీ 70 అడుగుల కటౌట్ కట్టి పాలాభిషేకం చేస్తానని 47 వార్డ్ ప్రెసిడెంట్ సిరాజ్ సవాల్ విసిరాడు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ శీను, 47,48 వార్డుల ఇంచార్జ్ జిల్లా రవీందర్, శ్రీనివాస్, చంద్రమౌళి, కొండవేణు, విగ్నేష్, అనిల్, ఇమ్రాన్, బాబాగౌడ్, రమేష్, సారయ్య, సదానంద, జిలాని, యూత్ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా కొరకు అప్రమత్తంగా ఉండండి
– వరంగల్ సీజీఎం–హెచ్ఆర్ ప్రభాకర్



మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి) : వేసవిలో వినియోగం పెరిగిన దృష్ట్యా విద్యుత్ సరఫరాలో లోపాలు ఎప్పటికప్పుడు సరిదిద్ది నాణ్యమైన విద్యుత్తును వినియోగదారులకు అందించాలని వరంగల్ చీఫ్ జనరల్ మేనేజర్–హెచ్ఆర్ ప్రభాకర్ ఆదేశించారు. మంగళవారం మెట్ పల్లి డివిజన్ పరిధిలోని ఇంజనీర్లతో జరిపిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు పెరిగిన దృష్ట్యా విద్యుత్తు వినియోగంలో అనూహ్యంగా పెరుగుదల నమోదు అవుతున్నదని, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యవసరం అయితేనే తప్ప లైన్ క్లియర్లు తీసుకోకూడదని, సాధ్యమైనంత తక్కువ అంతరాయాలు ఉండేట్లు చూడాలని ఇంజనీర్లను ఆదేశించారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా కొరకు నిర్దేశించిన ఫీడర్లను ప్రత్యేక దృష్టితో చూడాలని, వాటికి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని సూచించారు. ఫీడర్లలో లోపాలనుఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలని, పంట కోతలు కాగానే వ్యవసాయ ఫీడర్లను పూర్తిస్థాయిలో సరిదిద్దాలని కోరారు. ఈ సందర్భంగా విద్యుత్ అంతరాయపు సమయం లెక్కించడానికి కొత్తగా రూపొందించిన సాఫ్ట్వేర్ సైదీ - సైఫీ గురించి వివరించారు. దీని ద్వారా అంతరాయాలను పూర్తి స్థాయిలో తగ్గించడానికి భవిష్యత్తులోచేపట్టబోయే కార్యాచరణ ప్రణాళిక గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఈ సత్యనారాయణ, డీఈలు తిరుపతి, గంగారం, రవీందర్, రాజారెడ్డి, ఏడీఈలు మనోహర్, నగేష్, శ్రీనివాసరావు, రఘుపతి, ఆంజనేయరావు డివిజన్ లో పనిచేస్తున్న 14మంది ఏఈలు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా కరాటే, కుంగ్‌ఫు పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ




సుల్తానాబాద్, ఏప్రిల్ 16 ( ప్రజాజ్యోతి) సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సౌత్ ఇండియా కరాటే,కుంగ్ ఫు పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. ఈ నెల 14వ తేదీ ఆదివారం హైదరాబాదులో జరిగిన సౌత్ ఇండియా కరాటే, కుంగ్ ఫు చాంపియన్ షిప్ పోటీల్లో జి హర్షవర్ధన్ కట,స్పారింగ్ విభాగంలో బంగారు పథకం సాధించగా జి రిషి వర్ధన్, ఎం శ్రీహాన్, పి అభిరామ్ కట,స్పారింగ్ విభాగంలో బంగారు పతకాలు సాధించారు. ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు కరాటే ఇంతగానో దోవతో పడుతుందని, అదేవిధంగా త్వరలో కరాటే సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆసక్తిగల విద్యార్థులు ఇండియన్ పబ్లిక్ పాఠశాల లో సంప్రదించాలని అన్నారు.

## కొండగట్టు చిన్న హనుమాన్
# జయంతి ఏర్పాట్ల రివ్యూ మీటింగ్
– జిల్లా అడిషనల్ కలెక్టర్ దివాకర్





మల్యాల, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) : తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు పుణ్యక్షేత్రంలో ఏప్రిల్ 23 వ తేదీ చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా 22 నుండి 24 వ తేదీ వరకు జయంతి ఉత్సవాల నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లపై కొండగట్టు కార్యాలయంలో అన్ని శాఖలతో మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర రివ్యూ మీటింగ్ నిర్వహించారు.

**అదనపు కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ**

చిన్న హనుమాన్ జయంతికి వచ్చే దీక్ష స్వాములు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శనం చేసుకునే విధంగా చూడాలని ముఖ్యంగా త్రాగునీరు,వాహనాల రాకపోకలు,ఆంజనేయ స్వామి దర్శనం ప్రసాదాల సూచిక,శానిటైజేషన్,వైద్యం ముఖ్యమైన విషయాలపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు.

**చలివేంద్రాల ఏర్పాటు**

ముఖ్యంగా వేసవి కాలం దృష్ట్యా త్రాగునీటి సరఫరాలో అధిక ప్రాధాన్యత కల్పించాలని,అందుకు ఎక్కువ మొత్తంలో చలివేంద్రాలను భక్తులు వెళ్ళే దారుల వెంబడి ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

**వాహనాల పార్కింగ్ రాకపోకలు**

ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యంకు 7 వాహన పార్కింగ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు,వాహనాల రాకపోలు కాలవల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా పోలీస్ శాఖ వారు పర్యవేక్షించాలని ఆయా ప్రాంతాలలో నీడ ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తూ త్రాగునీటి వసతి కల్పించాలని,మరుగుదొడ్ల శానిటైజేషన్ నిర్వహించాలని,రాత్రి వేళ్ళలో లైటింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు.


**భక్తులకు స్వాములకు దర్శనానికి దారి**

దీక్ష స్వాములకు భక్తులకు మాల ధారణ మంటపం,కేశ ఖండన ప్రాంతాలు,కోనేరు,స్వామి వారి దర్శనానికి,ప్రసాదాలకు వెళ్లే మార్గాలను అర్థమయ్యే విధంగా సూచికలను ఏర్పాటు చేయాలని భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఎప్పటికప్పుడు శానిటైజేషన్ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. 3 కేశ ఖండన ప్రాంతాలు,125 షవర్లు ఏర్పాటు చేస్తున్నామని నాసర్ కడుక్కోరా తెలిపారు. 50 సిసి టివీలతో పాటు మరో 50 అదనంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**వైద్య సేవలు**

భక్తులకు ఓఆర్ఎస్,ప్రథమ చికిత్స కు సంబంధించిన మందుల ఏర్పాటు చేయనున్నట్లు వైద్యశాఖ అధికారులు తెలిపారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 6 మెడికల్ క్యాంపులను,2 అంబులెన్సులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పారిశుధ్య పనులకు సంబంధించి జిల్లా పంచాయతీ అధికారి నేతృత్వంలో విధులు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమాల నిర్వహణ బాధ్యత జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి,డిప్యూటి సి.ఈ.ఓ.ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, భక్తులు ప్రసాదం కొనుగోలుకు ఎక్కువ మొత్తంలో కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. నిరంతర పారిశుద్ధ్యం నిర్వహించడానికి 380 మంది పారిశుధ్య పనివారిని నియమిస్తున్నామని తెలిపారు. కోనేరులోని నీటినీ శుభ్రపరచాలని తెలిపారు. పోలీస్ కంట్రోల్ రూం,మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి రాత్రి వేళల్లో కాలి నడకన వచ్చే భక్తులకు ముందస్తు జాగ్రత్తలో భాగంగా రేడియం స్టిక్కర్లను అందించడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర సమయాల్లో వినియోగించుకోవడానికి 2 అగ్నిమాపక వాహనాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్వామి వారి ప్రసాద కౌంటర్లు 12 ఏర్పాటు చేయగా రద్దీ వల్ల కొంత భక్తులు ఇబ్బంది పడగా ప్రస్తుతం మరో మూడు కౌంటర్లు పెంచి 15 కౌంటర్లు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు. డిఎస్పి రఘునందన్ మాట్లాడుతూ భద్రతా కారణాల దృశ్య గత హనుమాన్ చిన్న జయంతి కి 40 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రద్దీ పెరిగి అవకాశం ఉండడంతో మరో 50 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. మెట్ల దారి గుండా వస్తున్న భక్తులకు భద్రత దృశ్య మెట్ల దారిలో సిసి కెమెరాలను ఏర్పాటు గురించి ఆయన ప్రస్తావించారు. సమావేశంలో ఆర్డిఒ పి.మధుసూధన్, డిఎస్పీ రఘు చందర్, ఆలయ ఈవో ఏ.చంద్ర శేఖర్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి. శ్రీధర్, జిల్లా అటవీ అధికారి వెంకటేశ్వర్లు,ఆయా మండల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, జిల్లా, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో బీఆర్ఎస్ పార్టీ
# పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశం
– పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్





మంథని,ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) మంథనిలో బి ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం ఎస్ఎల్బి ఫంక్షన్ హాల్ లో జరిగింది. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్, మంథని బిఆర్ఎస్ ఇన్చార్జి పుట్ట మధుకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తో పాటు మంథని నియోజకవర్గం లోని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి పొట్ట మధుకర్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ పథకాలు వాడుకొని పదవులు వాడుకొని కొందరు నాయకులు కన్నతల్లి లాంటి పార్టీ రొమ్ము గుద్ది డబ్బు సంచులకు ఆశపడి పరాయి పార్టీలో నిస్సిగ్గుగా చేరుతున్నారని విమర్శించారు. అలాగే ఈ ప్రాంత ప్రజలు వి ఆర్ ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గత పది సంవత్సరాలుగా వాడుకుని చివరికి 1000 రూపాయలకు అమ్ముడుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గడ్డం వెంకటస్వామి (కాక) మనవడు వంశీకృష్ణ ఎంపీగా నిలబెట్టిందని (కాకా) కుటుంబం ఈ ప్రాంతానికి ఏమి చేసిందో చెప్పాలని నిలదీశారు. వెంకటస్వామి కుటుంబం రిజర్వేషన్లను వాడుకుని పదవులు పొంది ధనవంతులు అయ్యారు తప్ప ఈ ప్రాంత ప్రజలకు ఈ ప్రాంతానికి చేసింది ఏమీ లేదని ఆరోపించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు ధనవంతునికి సామాన్యుడికి మధ్య జరుగుతున్నాయని ఇది గమనించి ప్రజలు ఆలోచించాలని సూచించారు. రిజర్వేషన్ల వల్ల వచ్చిన పదవులు వెంకటస్వామి కుటుంబానికి ఇతర రాష్ట్రాల్లో పరిశ్రమలు స్థాపించుకోవడానికి డబ్బు సంపాదించుకోవడానికి ఉపయోగపడుతున్నాయన్నారు. ఒకవైపు సాగునీరు అందక వేసంగి పంటలు ఎండిపోయి రైతులు అన్నమో రామచంద్ర అంటుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. కాంగ్రెస్ వాళ్లది బలుపు కాదు వా పని వాళ్ళ అధికార మత్తు దించాలంటే రేపటి ఎన్నికల్లో ప్రజలు తమ దమ్ము చూపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు పుట్ట మధును విమర్శిస్తుంటే టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు ఖండించకపోవడం విచారకరమన్నారు. కాంగ్రెస్ ఉందని ఓట్లు వేస్తే జిల్లాల కుదింపు కుట్ర వార్తలను నిజం చేస్తారని అన్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ భూపాలపల్లి,మంథని జెడ్పి చైర్మన్ పదవులను తామే కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మంథని నియోజక వర్గంలో టిఆర్ఎస్ ఓటు బ్యాంక్ శాతం పెరిగిందని అన్నారు. ఈనెల 19న పెద్దపల్లిలో కొప్పుల ఈశ్వర్ ఎంపీగా నామినేషన్ దాఖలు చేరన్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేటీఆర్ హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

**ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొంద పెట్టాలి: కొప్పుల**

రేపటి ఎంపీ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని మాజీ మంత్రి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. ప్రజలను డబ్బు సంచులతో,మాయ మాటలతో ప్రలోభపెట్టి ఎమ్మెల్యే పదవి దక్కించుకున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో మనం గెలవకుంటే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎంపీపీ పదవులు కోల్పోవలసి వస్తుందని కార్యకర్తలకు హితోపదేశం చేశారు. టిఆర్ఎస్ ప్రజల గుండెల్లో నిలిచిన పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ నమ్మించి గొంతు కోసి అధికార అధికారంలోకి వచ్చారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ పిల్లి మొగ్గలు వేస్తుందని విమర్శించారు. ఉచిత బస్సు ప్రయాణం పేరుతో ఆర్టీసీని భ్రష్టు పట్టించారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదని అన్నారు. తులం బంగారం అని మహిళలను మోసం చేశారని ధ్వజమెత్తారు. సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలయ్యారని అన్నారు.మంథని లో కాంగ్రెస్ వాళ్లు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని , కాంగ్రెస్ వాళ్ళది బలుపు కాదు వాపు అని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రశ్నించాలని అన్నారు. స్థానికుడినైనా తనను గెలిపిస్తే ప్రజలకు పట్టు ఉంటుందని అన్నారు. మాదిగలను గుర్తించింది టిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కుబేరుల్లో తొమ్మిదవ స్థానంలో ఉన్న కాకా కుటుంబం జనరల్ సీట్లలో ఎందుకు పోటీ చేయడం లేదని నిలదీశారు. సామాజిక న్యాయం టిఆర్ఎస్ లోనే ఉన్నదని అన్నారు. సమావేశంలో విశ్రాంత అటవీశాఖ అధికారి బూడిది రాజయ్య ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరడానికి గాంధీభవన్‌కు
# బయలుదేరిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు





మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి) : మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరడానికి గాంధీభవన్ కు బి ఆర్ఎస్,బిజెపి పార్టీల నాయకులు కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు ఆధ్వర్యంలో హైదరాబాదుకు బయలుదేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ బిజెపి నాయకులు జేఎన్ వెంకట్, ఆకుల లింగారెడ్డి, మెట్ పల్లి పట్టణ,ఇబ్రహీంపట్నం మల్లాపూర్, మండలాల బిజెపి, బిఆర్ ఎస్ పార్టీల ముఖ్య నాయకులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర నాయకులు గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ఆయన పేర్కొన్నారు. వారి రాక తో కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరిగిందని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో కాంగ్రెస్ గర్ వాపస్ అనే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాత కార్యకర్తలు తిరిగి పార్టీలకు వస్తున్నారని వారి రాకను స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్రెడ్డి, జెట్టిలక్ష్మణ్, నర్సాగౌడ్ మెట్‌పల్లి పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయదారుల అరెస్ట్

ఇల్లంతకుంట ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి) కరీంనగర్ నుండి ఇల్లంతకుంట కు గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మహారాజుల కాలనీ వద్ద పట్టుపడ్డారని ఎస్ ఐ ఎల్ రాజు తెలిపారు. ఆయన మంగళవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ కరీంనగర్ నుండి ఇల్లంతకుంటకు గంజాయి తీసుకొని వస్తున్నారని సమాచారం రాగా పోలీస్ సిబ్బందితో కలిసి మహారాజుల కాలనీ వద్ద నిందితులు కృష్ణంరాజు భరత్ వినాయక్ , భూపేంద్ర కుమార్ లను పట్టుకొని వారి వద్ద నుండి గంజాయి 130 గ్రాములు , మోటార్ సైకిల్, సెల్ ఫోన్ సీజ్ చేసి రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సిరిసిల్ల రూలర్ సీఐ సదన్ కుమార్ ఎస్ఐ రాజు ను , పోలీస్ సిబ్బందిని అభినందించారు. ప్రజలు గంజాయి కి సంబంధించిన సమాచారం ఏదైనా తెలిస్తే పోలీస్ కు సమాచారం అందించాలని. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్ ఐ తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు మౌలిక వసతుల కల్పనను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

ఖమ్మం అర్బన్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి.

పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాల కల్పన చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్, రఘునాథపాలెం మండలంలోని వేపకుంట్ల, గణేశ్వరం గ్రామాల్లో పర్యటించి, ఉపాధి హామీ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో సౌకర్యాల కల్పన గురించి



అడిగి తెలుసుకున్నారు. చెరువు పూడికతీత లో తీసిన మట్టిని రైతులు పొలాలకు తీసుకువెళ్తున్నది అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పని ప్రదేశాల్లో నీడకు, త్రాగునీటి సదుపాయం కల్పించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిఆర్డీఓ సన్యాసయ్య, అధికారులు తదితరులు ఉన్నారు.

## నామినేషన్ల ప్రక్రియకు పటిష్టమైన బందోబస్తు జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి

నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో



కలిసి నూతన కలెక్టరేట్ కార్యాలయ ఎంట్రెన్స్ గేట్ నుంచి రిటర్నింగ్ అధికారి చాంబర్ వరకు చేయవలసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోకసభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, రిటర్నింగ్ అధికారి చాంబర్ ను నూతన కలెక్టరేట్ లో ఏర్పాటు చేయడం జరుగు తుందని అన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ఆయన తెలిపారు. నామినేషన్ సమయంలో నూతన కలెక్టరేట్ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకోవాలని, కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి చాంబర్ నుండి 100 మీటర్ల పరిధిలో ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం బందోబస్తు చర్యలు ఉండాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ప్రక్రియ అంతా పూర్తి నిఘాతో ఉండేందుకు ఏర్పాటుచేసిన సిసి కెమెరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, అదనపు డిసిపి ప్రసాద రావు, టౌన్ ఏసీపీ రమణ మూర్తి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు.. వ్యవసాయ బావులను సందర్శించిన తహసిల్దార్

### గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా మందస్తు ప్రణాళికలు వ్యవసాయబావులు పరిశీలన: తహసిల్దార్ పీవీ రామకృష్ణ

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి :

తిరుమలాయపాలెం మండలం లోని గ్రామాల్లో వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించడం తో తిరుమలాయపాలెం మండల తహసిల్దార్ పి వి రామకృష్ణ,



పంచాయతీ కార్యదర్శులతో కలిసి మండలంలోని ఏలువారిగూడెం, బీరోలు, బంధంపల్లి, గ్రామాలలో పర్యటించి మంచినీటి బావులను సందర్శించారు. రెండు నెలల పాటు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా మందస్తు ప్రణాళికలు చేసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. బీరోలు, బంధంపల్లి, ఏలు వారి గూడెం సమీపంలో ఉన్న వ్యవసాయ బోర్లను ఆయన సందర్శించారు. మంచినీటికి ఉపయోగపడే బావులను గుర్తించి వాటి ద్వార తాగునీరు అందించే ప్రయత్నం చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు. వారం రోజులైతే వరి పొలాలకు నీరు కూడా అవసరం ఉండదని, ఈ బోర్లను అందుబాటులోకి తీసుకుంటామన్నారు. గ్రామాల వారికి తాగునీటి సరఫరా, ప్రస్తుత పరిస్థితులు, రాబోవు రోజుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పూర్తిస్థాయిలో చేపడతామన్నారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ పి వి రామకృష్ణ దమ్మాయిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి కే రాములు, ఏలు వారి గూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి దీప్తి, బీరోలు గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్ వెంకట్రావమ్మ, పి అనిల్ గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18 నుండి 25 వరకు ప్రజలకు సాధారణ పని సమయములలో మార్పులు ఉంటాయి జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి.

సాధారణ లోకసభ ఎన్నికలను పురస్కరించుకుని ఈ నెల 18న నోటిఫికేషన్ రానున్నందున ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నామినేషన్లు స్వీకరిస్తారు.



నామినేషన్ల స్వీకరణ ఈ నెల 18 నుండి 25 వరకు ఉదయం 11.00 గంటల నుండి మ. 3.00 గంటల వరకు చేపడతారు. కలెక్టరేట్ కు దరఖాస్తుల సమర్పణకు వచ్చే ప్రజలు దీనిని గమనించాలని, పై తేదీలలో సాయంత్రం 4.00 గంటల నుండి 6.00 గంటల వరకు మాత్రమే కలెక్టరేట్ కు దరఖాస్తుదారులు రావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని, మిగతా సమయాల్లో కలెక్టరేట్ కు వచ్చి ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మినరల్ వాటర్ సురక్షితమేనా..?

- -ఇష్టారాజ్యంగా వెలుస్తున్న వాటర్ ప్లాంట్లు...!
- -నాణ్యత ప్రమాణాలు గాలికి...?
- -క్యాన్ లను శుభ్రం చేయని నిర్వాహకులు....?
- -వేసవి తాకిడికి పెరిగిన వినియోగం...!
- -తయారీపై పర్యవేక్షణ కరువు...!
- - అసలు వాటర్ ప్లాంట్లకు అనుమతులు ఉన్నాయా..?
- -తనిఖీలు నిర్వహించని అధికారులు..?

ఇల్లందు, ఏప్రిల్ 16,ప్రజా జ్యోతి:

ఇల్లందుతోపాటు పరిసర ప్రాంతాల్లో తయారవుతున్న మినరల్ వాటర్ సురక్షితమేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నేటి ఆధునిక యుగంలో సుమారుగా 80 శాతానికి పైగా మినరల్ వాటర్ కు అలవాటు పడ్డారు. ఎక్కడికి వెళ్లినా కానీ ఎవరైనా మంచిని ఇస్తే మినరల్ వాటరా లేవా.. అని అడిగే పరిస్థితి నెలకొంది. ఇలా ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని ఈ మధ్య కాలంలో ఇష్టానుసారంగా మినరల్ వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నాయి. ముఖ్యంగా ఈ వాటర్ ప్లాంట్లకు అనుమతులు ఉన్నాయో లేవో తెలియని పరిస్థితి. ప్రధానంగా నీటిని క్రమ పద్ధతిలో శుద్ధి చేస్తున్నారా..? నీటి నమూనాలు సేకరిస్తున్నారా..? తదితర అనేక అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి.

వేసవి తాకిడికి తాగునీటి వినియోగం ఎక్కువ కావడం వల్ల మెజార్టీ ప్రజలు మినరల్ వాటర్ వైపు ఆసక్తి చూపుతున్నారు. వాటర్ ప్లాంట్లలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రజా ఆరోగ్యానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అధికారులు దృష్టి పెట్టకపోవడం పట్ల సర్వత్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇల్లందు, పరిసర ప్రాంతాలలో పదుల సంఖ్యలో మినరల్ వాటర్ ప్లాంట్ లు ఉన్నాయి. ఇవి కాకుండా ఐఎస్ఐ మార్కు కలిగిన



బ్రాండెడ్ మినరల్ వాటర్ కంపెనీలు బాటిల్స్, క్యాన్లలో నీటిని సరఫరా చేస్తుంటారు. అయితే ఈ నీరు ఎంత సురక్షితం అనే అనుమానాలు లేకపోలేదు. వేసవిలో రూ.కోట్ల వ్యాపారాన్ని నిర్వహించే మినరల్ వాటర్ ప్లాంట్లపై పర్యవేక్షణ ఎవరూ చూస్తున్నారనే దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు లేవని చెప్పొచ్చు. ఈ వాటర్ ప్లాంట్లలో నీటి నమూనాలను సేకరించి నిర్ధరిస్తున్నారా..? నీళ్లను క్రమ పద్ధతిలో శుద్ధి చేస్తున్నారా..? ఇవి తాగడానికి సురక్షితమేనా..? అని పర్యవేక్షించే వారెవ్వరూ లేకపోవడంతో వాటర్ ప్లాంట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. వాటర్ ప్లాంట్ల నుంచి సరఫరా చేసే వాటర్ క్యాన్లు 90 సార్ల కంటే ఎక్కువగా వినియోగించే ఉపయోగించకూడదు. వాటర్ ప్లాంట్లలో ఏళ్ల తరబడి క్యాన్లను మార్చిన దాఖలాలు లేవని తెలుస్తుంది. కొన్ని వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు మాత్రం కొంతమేర నిబంధనలు పాటిస్తున్నట్టు సమాచారం.

### క్రమ పద్ధతిలో కానరాని శుద్ధి

మినరల్ వాటర్ ప్లాంట్లలో నీటిని క్రమ పద్ధతిలో శుద్ధి చేయడం లేదనే విమర్శలున్నాయి. బోరు నుండి వచ్చే నీటిలో మోతాదుకు మించి మినరల్స్ ఉంటాయి. మెగ్నీషియం, సల్ఫేట్, బోరాన్, మాంగనీస్ తదితర మినరల్ అతిగా ఉంటే అవి మనిషి శరీరానికి హాని కలిగిస్తాయి. ఈ జలాలను ఆర్ఓ ప్లాంట్ల ద్వారా శుద్ధి చేసి సాధారణ జలాలుగా మార్చుతారు. భార జలాలను ఆర్ఓ ప్లాంట్ల ద్వారా 3 దశల్లో ఫిల్టర్ చేస్తారు. మొదటి దశలో ఫ్రీ ఫైల్టరైజేషన్ సాలిడ్ వాటర్,రెండవ దశలో ఉప్పు శాతాన్ని తగ్గించడం,మూడోదశలో బ్యాక్టీరియాను తగ్గిస్తారు. మూడు దశల్లో ఏమాత్రం హెచ్చుతగ్గులు ఉన్న నీరు ఆరోగ్యానికి హానికరమని నిపుణులు అంటున్నారు. 100 లీటర్లను ఆర్ఓ ప్లాంట్ ద్వారా ఫిల్టర్ చేస్తే కేవలం 10 నుండి 15 లీటర్ల తాగునీరు మాత్రమే వస్తుంది. మిగిలిన నీరు తాగడానికి పనికిరాదు. అంతేకాకుండా గుర్తింపు పొందిన ఆర్ఓ ప్లాంట్లలో సైతం కనీస నిబంధనలు పాటించడం లేదనే విమర్శలున్నాయి. ప్రధానంగా ఒక బోరు వేసి భారీ ప్లాస్టిక్ వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేసుకొని మినరల్ వాటర్ దందా కొనసాగిస్తున్నట్లు విమర్శలు వెలివెత్తుతున్నాయి. ఏ అధికారి పర్యవేక్షణ ఉండదనే ధీమాలో వాటర్ ప్లాంట్లను నెలకొల్పి ప్రజల ప్రాణాలతో చెరగాటం ఆడుతున్న ఏ ఒక్క అధికారి అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవనేది తెలుస్తుంది.

### ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం

మినరల్ వాటర్ నాణ్యతపై అనేక అనుమానాలు ఉన్నాయి. క్రమ పద్ధతిలో కాకుండా ఇష్టారాజ్యంగా తయారు చేస్తుండడం వల్ల ఇవి నిత్యం తాగితే దీర్ఘ కాలంలో అనేక వ్యాధులు సక్రమించే అవకాశాలు ఉన్నాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా కీళ్ల నొప్పులకు ఆస్కారం ఉందనే ప్రచారం బాగా ఉంది. వీటివల్ల డయేరియా,టైఫాయిడ్,కలరా వంటి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు లేకపోలేదు. టోటల్ డిస్పెన్సస్ సాలిడ్ (టీడీఎస్) 100 నుండి 300



శాతం లోపు ఉండాలి. ఇవి తక్కువైనా, ఎక్కువైనా హానికరమే.ఫుడ్ ఇన్స్ స్పెక్టర్లు మాత్రం తాము ప్యాకేజీ వాటర్ బాటిల్స్,పౌచులను మాత్రమే పర్యవేక్షించే అధికారం ఉందని అంటున్నట్లు సమాచారం. 20 లీటర్ల క్యాన్లతో పాటు పెద్ద పెద్ద డ్రమ్ములలో మినరల్ వాటర్ నింపి ట్రాలీ,ఆటోలలో అమ్మే వాటర్ ను స్థానిక సంస్థలు పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలు పాటించకుండా ఇస్తానురాజ్యంగా నెలకొల్పిన వాటర్ ప్లాంట్లను తనిఖీలు చేపట్టి నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని,ప్రజల ప్రాణాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలే ఎన్నికల ప్రచారస్త్రాలు

- -ప్రభుత్వ వైద్యశాలను నిర్వీర్యం చేసిన కాంగ్రెస్
- -రైతులకు రైతుబంధు ఇచ్చే పరిస్థితి లేదు
- -ఎన్నికల సమయంలో కనిపించే కాంగ్రెస్ అభ్యర్థి
- -రాజకీయాల్లో సాధించాలని పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యం
- -కార్యకర్తలను పట్టించుకోకపోవడం వల్లనే పార్టీ ఓటమి
- -కవిత గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

ఇల్లందు, ఏప్రిల్ 16, ప్రజాజ్యోతి:

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెరవేర్చని వైఫల్యాలే తమ ఎన్నికల ప్రచారస్త్రాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ లు అన్నారు. మంగళవారం పట్టణంలోని అయితే ఫంక్షన్ హాల్ లో జరిగిన ఇల్లందు పట్టణ, ఇల్లందు, కామేపల్లి, టేకులపల్లి మండలాల పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులకు రైతుబంధు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం ఎన్నికల సమయంలో కనిపించే కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ అని విమర్శించారు. రాజకీయాల్లో సాధించాలని పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలను పట్టించుకోకపోవడం వల్లనే బిఆర్ఎస్ పార్టీ ఓటమి చెందిందని గుర్తు చేశారు.



మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థిగా మాలోత్ కవిత గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఇల్లందు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఎన్నికల సమయంలో నాయకులు పార్టీలు మారడం సహజమేనని, వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ప్రజల మధ్యలో ఉన్న వారి కంటే ప్రజల మద్దతు లేని నాయకులను దగ్గర చేసుకోవడంతోనే ఓటమి చవిచూడడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో ఒక్క ఉచిత బస్సు మినహాయించి ఏ ఒక్క పథకము పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ ఏమైందని, రైతుల పంటకు సాగునీరు లేదని, ఉచిత కరెంటు నామా మాత్రంగానే ఉందని, వీటన్నిటినీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలే గెలిపించుకుంటారన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి పార్టీలో పూర్తిగా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకులు అంతా బిఆర్ఎస్ నుంచి పోయిన వారేనని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు మాటలకు ప్రజలు మోసపోయారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రూ. 200 పింఛన్ ఇచ్చే వారిని, బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రూ. 2000 ఇచ్చిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ రూ. 4000 పెన్షన్ ఇస్తామని చెప్పారని, ఇప్పటివరకు ఎక్కడ ఇచ్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పట్ల ప్రేమ ఉండేదని, కాంగ్రెస్ పార్టీకి రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఓడినప్పటికీ కార్యకర్తలు పార్టీని నమ్ముకుని ఉన్నారన్నారు. బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్ కు గతంలో బీజేపీ పనికి రాలేదని, ప్రస్తుతం ఆ పార్టీకి సీతారాం నాయక్ అవసరమా అని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ కొరకు ఎంపీగా మాలోత్ కవిత పార్లమెంట్ లో పోరాడినట్లు తెలిపారు. పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్న పోడు వ్యవసాయదారులకు పట్టాలు ఇచ్చింది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాయన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తల కష్టసుఖాల్లో మేమందరము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మహబూబాబాద్ ఎంపీగా మాలోత్ కవిత నామినేషన్ కు మాజీ మంత్రి కేటీఆర్ రోడ్ షో ఉంటుందని, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో 45 మండలాలు, 7 మున్సిపాలిటీలు ఉన్నాయన్నారు. కెసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి ఓట్లు అడగాలని సూచించారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన, ఎవరిని ప్రలోభాలకు గురి చేసినప్పటికీ మహబూబాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ గెలుపును ఆపలేరన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ల విధివిధానాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి వివరించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతం.

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి.

రేపటి నుండి నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల




అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి నామినేషన్ ప్రక్రియపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉన్నట్లు, ఈ నెల 21 న ఆదివారం మినహాయించి, మిగతా 7 రోజులు ఉదయం 11.00 గంటల నుండి మ. 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ వేయడానికి వచ్చు అభ్యర్థికి సంబంధించి 3 వాహనాలు మాత్రమే అనుమతించబడునని, మిగతా వాహనాలు 100 మీటర్ల దూరంలో ఉండాలని ఆయన అన్నారు. నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నామినేషన్లు స్వీకరించనున్నట్లు, రిటర్నింగ్ అధికారి చాంబర్ లో ఒకేసారి ఐదుగురికి మాత్రమే అనుమతి ఉందని ఆయన తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఒక ప్రపోజర్, గుర్తింపు పొందని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ప్రపోజర్లు ఉండాలన్నారు. పోటీచేయు అభ్యర్థులు దేశంలో ఎక్కడైనా ఓటు హక్కు కలిగి ఉండవచ్చని, ప్రపోజర్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటుహక్కు కలిగి ఉండాలని ఆయన అన్నారు. బ్యాలెట్ పేపర్ లో ముద్రణకు చిహ్నాలు ఎన్నికల సంఘం నుండి వస్తాయని, ఫోటోల విషయంలో అభ్యర్థులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 26న అదే ఛాంబర్ లో స్క్రూటిని ప్రక్రియ చేపట్టబడుతుందని ఆయన తెలిపారు. ఈ నెల 29, మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఉపసంహరణ కు గడువు వున్నట్లు ఆయన అన్నారు. ఉపసంహరణ కు అభ్యర్థులకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి, లేటెస్ట్ నామినేషన్ పత్రం ప్రింట్, అఫిడవిట్ పత్రాలను అందుబాటులో ఉంచినట్లు, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. నామినేషన్ ఫారం-2ఏ లో, అఫిడవిట్ ఫారం-26లో సమర్పించాలన్నారు. అఫిడవిట్ లో అన్ని కాలమ్ లు పూర్తి చేయాలన్నారు. అభ్యర్థులు ఎన్నికల ఖర్చు విషయమై తాజా బ్యాంక్ ఖాతాలు తెరవాలని, ఎన్నికల సంబంధ లావాదేవీలన్ని ఈ ఖాతా ద్వారానే జరపాలని ఆయన అన్నారు. ఎస్సి, ఎస్టీ అభ్యర్థులు అయితే, రూ. 12 వేల 5 వందలు, మిగతా అభ్యర్థులకు రూ. 25 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. నామినేషన్ స్వీకరణ చెక్ లిస్ట్ అందజేసి, దాని ప్రకారం సిద్ధం చేసుకోవాలని ఆయన తెలిపారు. నామినేషన్ ప్రక్రియ అంతా సిసి టివి కెమెరాల నిఘా ఉంటుందని, ఎన్నికల సంఘానికి లైవ్ టెలికాస్ట్ అవుతుందని, ప్రతిదీ రికార్డ్ అవుతుందని ఆయన అన్నారు. ఈ నెల 17 న వ్యయ పరిశీలకులు, 23న సాధారణ, పోలీస్ పరిశీలకులు జిల్లాకు రానున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు, ఎస్ఎస్టీ టీములు ఈ నెల 18 నుండి పనిచేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 102 కేసులు నమోదు అయినట్లు, 96 మద్యం కేసులు ఉన్నట్లు, రూ. 1.50 కోటి నగదు సీజ్ చేసినట్లు ఆయన అన్నారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాగానే నిఘాను పటిష్టం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఎన్నికల్లో ఎవరైనా ధన, మద్యం, ప్రలోభాలు, బెదిరింపులకు గురిచేస్తే సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, మదన్ గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొట్టమొదటిసారి ముగ్గురు మంత్రుల పేర్లతో నిర్వహించిన టీపీబీఎల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ టీ షర్ట్స్ ఆవిష్కరణ

ఖమ్మం రూరల్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి.

ఖమ్మంరూరల్ మండల పరిధిలోని కరుణగిరి వద్ద అల్లె సాయికిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీపీబీఎల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి



క్రికెట్ పోటీలకు సంబంధించిన టీషర్ట్ ను తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కమర్తపు మురళి మరియు కాంగ్రెస్ పార్టీ డిస్టిక్ మైనార్టీ చైర్మన్ ఎండి హుస్సేన్ ఆవిష్కరించి మాట్లాడారు . మొట్టమొదటిసారి ముగ్గురు మంత్రుల పేర్లతో నిర్వహించిన టీపీబీఎల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి మమ్మల్ని ఆహ్వానించడం చాలా సంతోషకరంగా ఉందని . ముందు ముందు మరెన్నో కార్యక్రమాలు నిర్వహించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు . ఇంత మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు . ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ అధ్యక్షుడు బోజెడ్ల సత్యనారాయణ , మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య , జహీర్ , ఆరీఫ్ , ఉపేందర్ , నవీన్ , బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

# తొలిదశ పోలింగ్‌కు ఈసీ కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యంగా పెద్ద రాష్ట్రాలు...ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరాఖండ్, అసోంల్లో పోలింగ్ జరగనుంది. అలాగే కేంద్రపాలిత ప్రాంతాలు పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్‌ల్లో సైతం ఈ దశలోనే పోలింగ్ జరగనుంది. ఇక తమిళనాడులోని మొత్తం 39 లోక్‌సభ స్థానాలకు ఈ దశలోనే ఎన్నికలు జరుగబోతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉంటే.. వాటిలో 8 స్థానాలు.. షహరాన్‌పూర్, కైరానా, ముజఫర్‌నగర్, బిజనూర్, నగినా, మొరాదాబాద్, రామ్‌పూర్, పిలీభిత్ స్థానాలకు ఈ దశలోనే పోలింగ్ జరగనుంది. అలాగే పశ్చిమబెంగాల్‌లో మొత్తం 42 స్థానాలు ఉన్నాయి. వాటిలో ఈ దశలో 3.. కుచ్ బిహార్, జల్పాయిగురి, అలీపుర్‌దౌర్స్ లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగు తుండగా.. మహారాష్ట్రలో మొత్తం 48 స్థానాల్లోని 5 స్థానాలు.. రామ్‌టెక్, నాగ్‌పూర్, బందారా గోండియా, గడ్చిరౌలి, చిమూర్, చంద్రాపూర్ లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇక ఈశాన్య రాష్ట్రాలు అరుణాచల్‌ప్రదేశ్‌లో 2, మణిపూర్‌లో 2, మేఘాలయాలో 2, మిజోరాంలో 1, నాగాలాండ్‌లో 1, సిక్కిం, త్రిపురలలో ఒక్కో లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనుంది. ఉత్తరాఖండ్‌లో 5 లోక్‌సభ స్థానాలకు ఈ దశలోనే పోలింగ్ జరుగుతోంది. ఛత్తీస్‌గఢ్, జమ్ము, కశ్మీర్‌లో ఒక్కో లోక్‌సభ స్థానానికి ఈ దశలో ఎన్నికలు జరగనున్నాయి. దేశంలో మొత్తం 534 లోక్‌సభ స్థానాలు ఉంటే.. వాటికి ఏడు దశల్లో పోలింగ్ జరుగుతోంది. తొలి దశ పోలింగ్ ఏప్రిల్ 19 తేదీతో మొదలై.. ఏడో దశ లేదా చివరిదశ పోలింగ్ జూన్ 1వ తేదీతో ముగియనుంది. దీంతో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ పూర్తవుతోంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. దీంతో కేంద్రంలో ఏ పార్టీకి ఓటరు పట్టం కడతాడనేది ఆ రోజు సుస్పష్టం కానుంది.

# లోక్‌సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

మొదటిపేజీ తరువాయి..

పని చేయాలన్నారు. ఎన్నికలలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలన్నారు. సైబరాబాద్ పరిధిలో అవసరమైన అన్ని చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బు, మద్యం ముఖ్యంగా ఉచితాలను పట్టుకోవడానికి అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కిందిస్థాయి సిబ్బందికి అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద అవగాహనను కల్పించడానికి సిబ్బందితో సమావేశాలను కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని, ఎన్నికల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తుల మీద నిఘా వేసి ఉంచాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని మరియు అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో ఎదురైన సమస్యల పై పూర్తి నిఘా ఉంచాలని, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలన్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండేలా చూడాలని, సమస్యాత్మక ప్రాంతాలను విధిగా పర్యటిస్తూ అట్టి ప్రాంతాలపై దృష్టిసారించాలని తెలిపారు. ఈ సమావేశంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డి. జోయల్ డేవీస్,మాదాపూర్ డీసీపీ డా. జి. వినీత్, మేడ్చల్ డీసీపీ నితికా పంత్, శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి, బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, డీసీపీ ప్రసాద్, ఉమెన్ / చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ నర్సింహా కొత్తపల్లి, ఎస్‌బి డీసీపీ సాయిశ్రీ, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ డివి శ్రీనివాసరావు, మేడ్చల్ ఎస్‌ఓటీ డీసీపీ డి. శ్రీనివాస్, ఏడీసీపీలు, ఏసీపీలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పర్ణశాల రాముడి వనవాస క్షేత్రం


భద్రాచలం,ఏప్రిల్16( : వనవాసకాలంలో రాములవారు సీతా, లక్ష్మణులతో కలిసి భద్రాద్రిలో నివాసమున్న పవిత్రనేల అని భక్తుల నమ్మిక. పర్ణశాల నుంచే అమ్మవారిని రావణాసురుడు అపహరించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. దీనికి సంబంధించిన ఆనవాళ్లూ ఉన్నాయి. రాముడు సీతసమేతుడై పర్ణశాలలో నివాసమున్న విషయం తెలుసుకొని రావణుడు ఇక్కడి నుంచే అమ్మవారు సీతను అపహరించారని రామాయణం చెబుతోంది. అనంతరం రాముల వారు సీత అన్వేషణకు బయలుదేరుతారు. రావణవధ అనంతరం అక్కడకు విచ్చేస్తానని భద్రునికి వరమిస్తాడు. కొంత కాలానికి రావణ వధ జరగడం, శ్రీరామ పట్టాభిషేకం వెంట వెంటనే జరిగిపోతాయి. భద్ర మహర్షి శ్రీరామ దర్శనం కోసం తపస్సు చేస్తాడు. భక్తుని తపస్సును గమనించిన వైకంతరాముడు యావత్ వైకుంఠమే కదిలివచ్చిన రీతిలో భద్రుడికి ప్రత్యక్షయ్యాడు. తాను కొండగా వుంటానని తనపై స్వామివారు అధిష్టించాలని భద్రుడు కోరుకుంటాడు. భక్తుని కోరిక ప్రకారమే భద్రగిరిపై సీతాసమేతంగా స్వామి వెలిశారు. ఆ తరవాత భద్రాద్రిగా, భద్రాచలంగా ఈ క్షేత్రం ప్రసిద్ధి చెందింది. గోల్కొండ రాజ్యంలో పాల్వంచ పరగణాకు కంచెర్ల గోపన్న తహశీల్దారుగా పనిచేస్తున్న సమయంలో పరమ రామభక్తుడైన గోపన్న భద్రగిరిపై వున్న శ్రీరామచంద్రప్రభువుకు ఆలయ నిర్మాణం చేయాలని తలుస్తాడు. ఈ క్రమంలో ప్రభుత్వ ఖజానాకు సంబంధించిన ధనాన్ని ఆలయనిర్మాణానికి వినియోగిస్తాడు. సమాచారం అందుకున్న గోల్కొండ పాలకుడు తానీషా అతన్ని బందీఖానాలో బందిస్తాడు. తానీషాకు రామ, లక్ష్మణులే మారువేషాల్లో వచ్చి స్వయంగా గోపన్న చెల్లించాల్సిన ధనం చెల్లించి అతన్ని విడిపించినట్టు పురాణ కథనాలు వెల్లడిస్తున్నాయి. చెరసాలనుంచి విడుదలైన గోపన్న తన జీవితాన్ని శ్రీరాముని సన్నిధిలోనే గడిపి భక్త రామదాసుగా చరిత్రలో నిలిచిపోయారు. శ్రీరాముడిపై ఆయన అనేక కీర్తనలను రాశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి సారించాలి

## – సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి): రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి సారించాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎస్పీ గత మూడు సంవత్సరాలుగా సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న 16 బ్లాక్ స్పాట్స్ ను ఆర్ అండ్ బి, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి ప్రమాదాలు జరగడానికి కారణాలను తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. రహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర చికిత్సలు అందించేందుకు వీలుగా అంబులెన్స్ సౌకర్యం, పరిసర ప్రాంతాల్లోని దవఖానాల్లో సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన వారిపై నిఘాను పెంచాలని, అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు అయినట్లయితే కేసులు నమోదు చేసి వారి లైసెన్స్ ను తప్పనిసరిగా రద్దు చేసేలా ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా రోడ్ల పక్కన ఉన్న బెల్ట్ షాపులను గుర్తించి వాటిని వెంటనే తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ , రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వివిధ వాహనాల తో పాటు పాఠశాలల్లో అద్దెకు తీసుకొని నడిపిస్తున్న బస్సుల ఫిట్నెస్, డ్రైవర్ లైసెన్సులను తనిఖీ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పట్టణ, మున్సిపల్ కేంద్రాల్లో పార్కింగ్ స్థలం లేకపోవడంతో ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపడం కారణంగా ప్రజలు అసౌకర్యానికి గురి అవుతున్నారని, పరిసర ప్రాంతాల్లో పార్కింగ్ నిమిత్తం స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు సమర్పించినట్లయితే పాలపరమైన మంజూరు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ కూడళ్లల్లో సీసీ కెమెరాలు, సూచిక బోర్డుల ఏర్పాటుకు కావలసిన నిధులకై ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. రహదారుల్లో బ్రిడ్జిలను గుర్తించే విధంగా రేడియంతో కూడిన సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, బ్లింకర్స్ వంటివి ఎప్పటికప్పుడు సరి చూసుకున్నట్లయితే కొద్ది మేరకైనా ప్రమాదాలు నివారించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు.

రోడ్ల పైన రైతులు తాము పండించిన పంటలను నూర్పిల్లు (కల్లాలు) చేయడం వల్ల ప్రమాదాలు



జరుగుతున్నాయని, ఇట్టి ప్రమాదాలపై కూడా రైతుల్లో అవగాహన కల్పించి కల్లాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న పొదలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని రోడ్ల మరమ్మతులను చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ బి ఇఇ లాల్ సింగ్, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, డి ఎం హెచ్ ఓ పల్వాన్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, ఇంజనీర్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కరోనా వంటి కష్టకాలంలో ప్రజలను పట్టించుకోని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఏం అభివృద్ధినందిస్తారు : బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి ) మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా ఈరోజు 125 – గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు గాజులరామారం డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర సమయంలో ప్రజలను పట్టించుకోని సీఎం రేవంత్ రెడ్డి దమ్మీ అభ్యర్థిగా సునీతమ్మను ఎంపీ అభ్యర్థిగా నిలిపి బిజెపి గెలుపుకు తోడ్పాటునం దిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ప్రజలకు కష్టాలు మొదలయ్యాయన్నారు . గత 10 ఏళ్లలో ఎన్నడూ కనబడని వాటర్ ట్యాంకర్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి జోరుగా తిరుగుతూ ప్రజలకు నీటి కష్టాలను గుర్తు చేస్తున్నాయన్నారు. కెసిఆర్ ప్రభుత్వం లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి ఎదిగిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఐటీ రంగంలో పెట్టుబడులు తేవడం, ఫ్లై ఓవర్లు నిర్మించడంలో అభివృద్ధి పథంలోకి నడిపిన ఘనత కెసిఆర్ గారిదేనన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బిజెపి పార్టీకి ఓటు వేసినట్లే. మిత్రులారా ఆలోచించండి.. ఆగం కాకండి బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయండి. మల్కాజిగిరి కి సంబంధంలేని కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు ఇక్కడికి వచ్చి పోటీ చేస్తున్నారు వారికి మల్కాజిగిరి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాలి. అనంతరం ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ ప్రచారంలో ప్రతి నాయకుడు, నాయకుడు ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ గెలుపు అవసరాన్ని ప్రజలకు



వివరించాలన్నారు. గత 20 ఏళ్లుగా పదవులు వచ్చినా, రాకున్నా ప్రజా క్షేత్రంలో ఉంటూ ఎన్నో వైద్య శిబిరాలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉపాధి కల్పనతో ప్రజల్లో మమేకమైన నాయకుడు మన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అని, ఇటువంటి నేతను ఎంపీగా గెలిపించుకుంటే అభివృద్ధి రెట్టింపు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో నేడు సీతారామ కళ్యాణం

మొదటిపేజీ తరువాయి..

రావణాసురుడు విగ్రహాలకు రంగులు వేశారు. గురువారం శ్రీ రామ పట్టాభిషేకం జరగనుంది. భద్రాచలం ప్రాంతానికి చెందిన రామాయణ గాథ ఎంతో విశిష్టమైంది. భద్రాచల రాముడిని భోగా రాముడని, దుమ్ముగూడెం రాముడిని ఆత్మ రాముడని, పర్ణశాల రాముడిని శ్లోక రాముడిగా రామాయణంలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. అయితే పర్ణశాల పుణ్యక్షేత్రంలో సీతారాముల వారు 14 ఏళ్లు అజ్ఞాతవాసం చేశారనే ఉద్దేశంతో భక్తులు ఈ ప్రాంతాన్ని చూసేందుకు ఆసక్తి చూపుతారు. గోదావరి నదీ తీరాన పర్ణశాల వద్ద పంచవటి, నారచీరల ప్రాంతం పర్ణశాల చరిత్రకు సజీవ సాక్షులుగా మిగిలాయి. ఇంతటి గొప్ప చరిత్ర ఉన్న పర్ణశాల పుణ్యక్షేత్రం సీతారాముల కల్యాణానికి ఎంతో సుందరంగా ముస్తాబైంది. భద్రాచలం రామయ్యను దర్శించుకున్న ప్రతి భక్తుడు పర్ణశాల రామయ్యను దర్శించుకొని పరవశించిపోతుంటారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న పర్ణశాల పుణ్యక్షేత్రానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రసాద పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేసింది.శ్రీరామ నవమి రోజు సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లతోపాటు చలువ పందిళ్లు వేశారు. స్వామివారి కల్యాణ వేడుకలు వీక్షించేందుకు మొత్తం 24 సెక్టార్లు ఏర్పాటు చేశారు. ప్రతి సెక్టార్‌లో ఎల్‌ఈడీ టీవీలు ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి సందర్భంగా బుధవార హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి సీతారాంబాగ్ ఆలయం నుంచి శ్రీరామ శోభయాత్ర ప్రారంభమై.. కోఠిలోని హనుమాన్ వ్యాయామ శాల మైదానంలో రాత్రి 11.30 గంటలకు ముగుస్తుంది. ఈ సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సీపీ తెలిపారు. ప్రధాన ఊరేగింపు సీతారాంబాగ్ ఆలయం నుంచి రామకోటిలోని హనుమాన్ వ్యాయామ శాల స్కూల్ వరకు జరుగుతుంది. బోయిగూడ కమాన్, జాలి హనుమాన్, మంగళహాట్ పీఎస్ రోడ్, పురానాపూల్, గాంధీ విగ్రహం, ధూల్పేట్, చుడిబజార్, బేగంబజార్, జుమ్మేరాత్ బజార్, బేగం బజార్ ఛత్రి, బర్తన్ బజార్, శంకర్ షేర్ హోటల్, గురుద్వారా, సిద్ధి అంబర్ బజార్, గౌలిగూడ చమన్, పుత్లిబౌలి ఎక్స్ రోడ్స్, సుల్తాన్ బజార్, కోఠీల మీదుగా శ్రీరామ శోభయాత్ర సాగుతుంది. ఈ ప్రయాణంలో చిన్న చిన్న ఊరేగింపులు వివిధ పాయింట్ల వద్ద ప్రధాన ఊరేగింపులో కలవనున్నాయి. శ్రీరామ శోభయాత్ర ఈ ప్రాంతాల నుంచి వెళుతున్న సమయంలో ఆయా ప్రదేశాలలో అవాంఛనీయ సంఘటనలు, అంతరాయాలు కలగకుండా ట్రాఫిక్ ను మళ్లించనున్నారు. ఇది దృష్టిలో పెట్టుకుని ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణించడానికి సిద్ధంగా కావాలని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. శ్రీ సీతారాముల కళ్యాణం.. కమనీయం. ప్రతీఏటా భద్రాచలంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఆ రామయ్య కళ్యాణాన్ని తిలకించేందుకు లక్షలాది మంది భక్తులు భద్రాద్రికి తరలివస్తుంటారు. ప్రత్యక్షంగా కళ్యాణాన్ని చూసేందుకు వీలుకాని భక్తులు.. లైవ్ టెలికాస్ట్ ద్వారా టీవీల్లో వీక్షించి తరిస్తుంటారు. కోట్లాది మంది భక్తులు టీవీల్లో శ్రీసీతారాముల కళ్యాణాన్ని చూస్తూ పరవశించిపోతుంటారు. అయితే ఈసారి మాత్రం భద్రాద్రి రాముడి కళ్యాణాన్ని టీవీలో చూసే అదృష్టం లేనట్టే కనిపిస్తోంది. అందుకు త్వరలో జరుగనున్న ఎన్నికలే కారణంగా తెలుస్తోంది. తెలంగాణలో మే 13న పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని ప్రత్యక్ష ప్రసారంపై ఆంక్షలు విధించడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భద్రాద్రి రాముడి కళ్యాణానికి ఎన్నికల కోడ్ ఎఫెక్ట్ పడింది. రామయ్య కళ్యాణం లైవ్ టెలికాస్ట్‌పై ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. రాములోరి కళ్యాణ కార్యక్రమానికి లైవ్ టెలికాస్ట్‌కు అనుమతి ఇవ్వాలని ఈసీని దేవాదాయ శాఖ కోరింది. ఈ మేరకు ఎలక్షన్ కమిషన్‌కు దేవదాయ మంత్రి కొండా సురేఖ లేఖ రాశారు. అయితే ఎన్నికల కోడ్ అమలు ఉన్నందున లైవ్ టెలికాస్ట్‌కు అనుమతి ఇవ్వలేమని ఈసీ తేల్చిచెప్పేసింది. గత 40 ఏళ్లుగా ప్రతీ ఏటా లైవ్ టెలికాస్టు అవుతుందని ఈసీకి ప్రభుత్వం రిక్వెస్ట్ పెట్టింది. లైవ్ టెలికాస్ట్‌ను కోట్లాది మంది ప్రజలు చూస్తారని ఎన్నికల సంఘానికి దేవాదాయ శాఖ లేఖ రాసింది. ప్రతి ఏటా సీఎం చేతుల మీదుగా పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే మొదటి సారి ఎన్నికల ఎఫెక్ట్‌తో సీఎం వెళ్తారా?.. లేదా? అన్నదానిపై కూడా స్పష్టత రావాల్సి ఉంది. ఈసారి సీఎస్ చేతుల మీదుగా పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం ఉన్నట్లు సమాచారం. మరోవైపు భద్రాచలం రాముడి కళ్యాణానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ క్రమంలో రామయ్య కళ్యాణాన్ని లైవ్ టెలికాస్ట్‌లో చూసేందుకు ఎన్నికల కోడ్ నుంచి మినహాయింపు ఇవ్వాలని మరోసారి ఈసీకి దేవాదాయ శాఖ లేఖ రాసింది.

## 18న లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్

మొదటిపేజీ తరువాయి..

అభ్యర్థులు తమపై ఉన్న క్రిమినల్ కేసులు బహిరంగంగానే ప్రకటన చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. పోటీ చేసే అభ్యర్థి ఖచ్చితంగా 25 ఏళ్లు నిండిన వారై ఉండాలన్నారు. అయితే నామినేషన్లు దాఖలుకు సమయం ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు మాత్రమే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇక రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయానికి నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితోపాటు అయిదుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. వంద మీటర్ల దూరంలోనే వాహనాలు నిలపాలన్నారు. ఇక గత లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్, సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో కేవలం 45 శాతం మేరే ఓటింగ్ జరిగిందని గుర్తు చేశారు. సారి ఆ ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల విధులకు హాజరుకాకుంటే ఎఫ్ఐఆర్ బుక్ చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులను ఆయన హెచ్చరించారు. ఎన్నికల శిక్షణ కోసం 23 వేల మందిని పిలిస్తే. వారిలో 3, 700 మంది శిక్షణకు హాజరుకాలేదన్నారు. మరోవైపు బోగస్ ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ఆ క్రమంలో భారత ఎన్నికల సంఘానికి నివేదిక సైతం ఇప్పటికే పంపామన్నారు. మరణించిన వారి పేర ఉన్న 30 వేల ఓట్లు, లక్ష షిఫ్టెడ్ ఓట్లతోపాటు 2 లక్షలకు పైగా ఉన్న నకిలీ ఓట్లను తొలగించినట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ వివరించారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో మొత్తం 45లక్షల 70 వేల ఓటర్లు ఉన్నారన్నారు. అలాగే జిల్లా పరిధిలో 1,675 ప్రాంతాల్లో 3,986 పోలింగ్ కేంద్రాలున్నాయని చెప్పారు. జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని అన్ని లిక్కర్ ఔట్ లెట్స్‌లో సీసీ టీవీ కెమెరాలున్నట్లు వివరించారు. ఎన్నికల వేళ ఏమైనా ఫిర్యాదులు చేయాలంటే.. 1950 నెంబరికి కానీ లేకుంటే 1800 599 2999 నంబర్లకు కాల్ చేయవచ్చునని జిల్లా ప్రజలకు ఆయన సూచించారు. అలా కాకుంటే సి విజిల్ యాప్ ద్వారా కూడా ఫిర్యాధు చేయవచ్చునన్నారు.అయితే ఎన్నికల నగరా మోగిన నాటి నుంచి నేటి వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జరిగిన తనిఖీల్లో రూ. 16 కోట్లు సీజ్ చేయగా.. అందులో రూ.14 కోట్లు నగదు ఉందని చెప్పారు. అలాగే ఇప్పటి వరకు ఎంసీసీ కేసులు 3 నమోదు కాగా... 265 మందిని కోడ్ ఉల్లంఘన కింద అరెస్ట్ చేసినట్లు ఆయన వివరించారు.

## స్వయం సహాయ బృందాల కార్యక్రమాలపై ఆంక్షలు


అమరావతి,ఏప్రిల్16 : జగన్ సర్కారుకు ఎన్నికల కమిషన్ మరో షాక్ ఇచ్చింది. స్వయం సహాయక బృందాలను ప్రభావితం చేసే కార్యక్రమాలు నిర్వహించకూడదని సంబంధిత అధికారులకు ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా ఆదేశించారు. సిద్ధం సభలకు స్వయం సహాయక గ్రూపు సభ్యుల ద్వారా జనసమీకరణ చేస్తున్నారని విపక్షాలు ఆరోపించాయి. ఎన్నికల కోడ్ రాకముందు వరకూ జగన్ సభలకు జనసమీకరణను అధికారుల వత్తడితో డ్వాక్రాసంఘాలు, వలంటీర్లు తీసుకొచ్చాయి. దీంతో పీఆర్/ఆర్డీ, ఎమ్ఏ/యుడీ శాఖల అధికారులను సీఈఓ మీనా ఆదేశించారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుంచి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని సూచించారు. ఇక మీదట అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్వయం సహాయక బృందాల సభ్యులను ప్రభావితం చేసే విధంగా వ్యవహరించకూడదని ఆదేశించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ / గ్రామీణాభివృద్ధి, రాష్ట్ర పురపాలక / పట్టణాభివృద్ధి శాఖల ఆధ్వ ర్యంలో పనిచేసే అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నంత వరకూ స్వయం సహాయక బృందాల సభ్యులను వ్యక్తిగతంగా, సమష్టిగా, రాజకీయ కోణంలో ప్రభావితం చేయొద్దని మందలించారు. సమీకరణ, అవగాహన, సర్వే , ఇతర కార్యకలాపాలు నిర్వహించకూడదని ఆదేశించారు. ఈ నిబంధనల అమలు విషయంలో సెర్ప్ సీఈఓ, మెప్మా మిషన్ డైరెక్టర్ తక్షణ చర్యలు తీసుకోవాలని సీఈఓ మీనా ఆదేశించారు.

# తెలంగాణలో అనూహ్య ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

విశ్లేషించింది. హైదరాబాద్ ఎంపీ స్థానంలో ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ గెలిచే అవకాశం ఉందని పేర్కొంది. ఈ స్థానంలో బీజేపీ అభ్యర్థిగా ఖరారైన మాధవిలత చేతిలో ఒవైసీ ఓడిపోయే అవకాశాలు లేకపోలేదని ఇండియా టీవీ – సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ విశ్లేషించింది. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకే దశలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఫలితాలు జూన్ 4న వెలువడ నున్నాయి. ఇక మొత్తం ఏడు దశల్లో జరగనున్న లోక్‌సభ పోల్స్–2024 ఏప్రిల్ 19న తొలి దశతో షురూ కానున్నాయి. మొత్తం 44 రోజుల పాటు కొనసాగనున్న ఎన్నికల ప్రక్రియలో 10.5 లక్షల పోలింగ్ బూత్‌లలో 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారు. ఇందులో 49.7 కోట్ల మంది పురుషులు, 47.1 కోట్ల మంది స్త్రీలు ఉన్నారని ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించిన విషయం తెలిసిందే. కాగా ఏప్రిల్ 19న మొదటి దశ, ఏప్రిల్ 26, మే 7, మే 13, మే 20, మే 25, జూన్ 1న తదుపరి దశలు వరుసగా జరగనున్నాయి.









Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967